ఓం

# శ్రీ ఆత్మనిర్వహణ గీత

పరానుబంధము

## శ్రీ పరమాత్మ నిర్వహణ గీత



నారాయణ

ప్రకాశకులు :

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని - 505 184, కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.), ఫోన్: 08729-258439



# శ్రీ ఆత్మ నిర్వహణ గీత

పరానుబంధము

# శ్రీ పరమాత్మ నిర్వహణ గీత

నారాయణ

ప్రకాశకులు :

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని - 505 184, కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.)

ఫోన్: 08729-258439

# శ్రీ ఆత్మనిర్వహణ గీత

## నారాయణ

ప్రథమ ముద్రణ : నవంబర్, 2009

ప్రతులు : 1000

ద్వితీయ ముద్రణ : జూన్, 2010

ప్రతులు : 500

**1)** ముందు కవరుపైన : గుజరాత్, ధాకూర్‌లో వెలసిన రణచోఢ్‌జీ శ్రీకృష్ణుడు

**2)** ముందు కవరులోన : సత్య కృష్ణులు, గరుడవాహనముపైన

**3)** వెనుక కవరులోన : సమగ్ర సర్వక్షేత్ర సర్వసమయ, సర్వదిశ, ఆత్మనిర్వహణ పటము

**4)** వెనుక కవరుపైన : ఐక్యానంద స్వరూపము - ఆనందహంస పరమహంస - ఆత్మపరమాత్మ

Printed by Courtesy from :
**Excel Cropcare Limited,** Mumbai
**Punjab Chemicals & Crop Protection Limited,** Mumbai

ప్రచురణ :
**శ్రీ సీతారామ సేవాసదన్**
మంథని - 505 184, కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.)
ఫోన్: 08729-258439

ముద్రణ :
**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్. (ఆం.ప్ర.)
ఫోన్: 0878-2243026

# విషయసూచిక

1. ప్రకాశకీయం ........ i
2. పవిత్ర గోదావరి ........ iii
3. ఆప్తోక్తి ........ v
4. అమృత ప్రవాహము ........ xiii
5. నారాయణీయం ........ xvii
6. అంకితము ........ xviii
7. నమస్సులు ........ xx
8. వందనములు ........ xxii
9. శ్రీ గణేశవందనము ........ xxiii
10. శ్రీ సరస్వతీ వందనము ........ xxiv
11. గురువందనము ........ xxv
12. సర్వజన చైతన్యార్థాయ ........ xxvi
13. నవచైతన్యధార ........ xxviii
14. ప్రథమ తలము – భౌతిక క్షేతము ........ 1
15. ద్వితీయ తలము – మానసిక క్షేతము ........ 15
16. తృతీయ తలము – బౌద్ధిక క్షేతము ........ 35
17. తురీయ స్థితి – ఆత్మచైతన్యము ........ 57
18. క్ష – ఐక్యానందము ........ 77
19. పంచవింశతి ఆత్మనిర్వహణ మండల విధానయోగము ........ 105
20. అనుబంధము – పరానుబంధము – శ్రీ పరమాత్మ నిర్వహణ గీత ..... 147
21. ధన్యవాదములు ........ 157

# ప్రకాశకీయం

శ్రీ సీతారామ సేవాసదన్ అను స్వచ్ఛంద సంస్థను 2003లో ఉగాది రోజున స్థాపించి ఏడు సంవత్సరములు పూర్తియైనవి. బ్ర॥శ్రీ గట్టు నారాయణ గురూజీ మాతృభూమిపైన గల మమకారముతో తమ తల్లితండ్రుల పేరున ఈ సంస్థను మంథినిలో నెలకొల్పి దీని ద్వారా అనేక సేవా కార్యక్రమములు నిర్విరామముగా జరుగుటకు ప్రోత్సహించుచున్నారు. శ్రీ సీతారామ సేవాసదన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు జరుపు కార్యక్రమములు ఈ క్రింది విధము.

1. 60 సంవత్సరములు మరియు ఆపైనబడి ఏ ఆధారములేని వారికి భోజన వసతి, వైద్య సౌకర్యము కల్పించుట.
2. పర్యావరణ పరిరక్షణ యందు చెట్లు నాటుట, పండ్ల మొక్కలు విత్తనములు సరఫరా చేయు కార్యక్రమము.
3. మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకుగాను, కుట్టు పనులు, యెంబ్రాయిడరి మరియు ఇతర శిక్షణ తరగతుల నిర్వహణ.
4. యువజనుల కొరకు యువజన వికాస కేంద్ర నిర్వహణ.
5. బాల, బాలికల కొరకు బాల వికాస కేంద్రము మరియు ఆడుకొనుటకుగాను, ఉద్యానవనము నిర్వహించుట.
6. వైద్య, విద్య రంగములనందు పేదవారికి ఆర్థిక సహాయము అందించుట.
7. "మంత్రపురి దర్శన్" నందు మన పూర్వులు ఉపయోగించిన వస్తు సామాగ్రి ప్రదర్శన ద్వారా సాంస్కృతిక జాగృతిని ప్రోత్సహించుట.
8. సాహిత్య రంగమునందు గొప్ప గొప్ప మహానుభావుల రచనలను ముద్రించి ఉచితముగా తెలుగువారికి అందించుట, ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, డా॥ వి.వి.ఎల్. నరసింహారావు రచనలు, ప్రొఫెసర్ గజానన్ తామన్ గారి రచనలు మరియు గురూజీ గారి తెలుగు పుస్తకములు మరియు వారి ఆంగ్ల రచనలకు అనువాదములు ప్రచురించి తెలుగువారికి అందించుట.

శ్రీ సీతారామ సేవాసదన్ ఎంతో అదృష్టముగా భావించి అందించుచున్న ప్రస్తుత గ్రంథము శ్రీ ఆత్మనిర్వహణ గీత మనిషి యొక్క ఉన్నతికి మరియు స్వయం వ్యక్తిత్వ నిర్వహణకు ఎంతయో ఉపయోగపడగలదు.

ప్రతి మనిషి భౌతిక క్షేత్రము, మానసిక క్షేత్రము, బౌద్ధిక క్షేత్రము దాటి ఆత్మచైతన్యము పొంది ఆనందముతో ఐక్యానందము పొందవచ్చును. భౌతిక క్షేత్రము నందు కర్మలు, క్రియలు జరుగుచుండును. అనగా ప్రస్తుతము నీవు ఉన్న స్థితిని అని తెలుసుకొనవలెను.

జీవితములో పోతే రానివి మూడు సమయము, యవ్వనము, ప్రాణము. ఈ

మూడింటిలో నీ చేతిలో లేనివి యవ్వనము, ప్రాణము మిగిలినది సమయము ఒక్కటే. సమయపాలన, సమయమును వినియోగించుట, సమయము యొక్క విలువ తెలుసుకొని నడుచుట జీవితములోని అతి ముఖ్యమైన విషయము. ఈ క్షేత్రములో పురోగతి సాధించినట్లు అయితే మిగిలిన క్షేత్రములను దాటుట కష్టము కాదు. కావున సమయమే దైవముగా భావించవలెను. Time is God

మానసిక క్షేత్రములో ప్రేమ ద్వారా భావ సమన్వయము చెందవచ్చును. Love is God

బౌద్ధిక క్షేత్రము, భౌతిక మరియు మానసిక క్షేత్రములకన్న గొప్పది. తృతీయ భాగమునందు చెప్పినటుల ఇనుప ముక్క భౌతికము, అయస్కాంతము, మానసికము ఈ రెండిలోని ఆకర్షణశక్తి బౌద్ధికము. ఈ ఆకర్షణ అనునది సత్యము. కనులతో చూడలేని సత్యమును గ్రహించవలెను. సత్యము ఆత్మశక్తి, సకారాత్మ పురోగమనమును ఇచ్చును. సమయపాలన చేయుచు, ప్రేమను సమర్పించికొనుచు, సత్య స్వరూపుడవైనప్పుడు సర్వశక్తి సామర్థ్యములు లభించును. సత్యమే దైవము. Truth is God

పైన తెలిపిన మూడు క్షేత్రముల యొక్క గొప్ప తనమును పాటించి మనసునందు నింపుకొని ఆత్మచైతన్యములకు ప్రయత్నము చేయవలెను. ఆత్మచైతన్యము బాధ్యతగా ప్రకాశించును, బాధ్యతయే దైవము. Responsibility is God

చైతన్యము భౌతికమున జాగృతిగాను, మానసికమున చురుకుగాను, బౌద్ధికమున ఎరుకగాను మరియు ఆత్మికమున స్ఫూర్తిగాను వెలుగును. చైతన్యము పొందిన వ్యక్తి చిదానందస్వరూపుడై ఉండును. భౌతిక, మానస, బౌద్ధిక, తామస, రాజస మరియు సాత్వికములను దాటినప్పుడు చిదానందమందు ఉండగలవు.

చిదానందము దొరిసినప్పుడు ఐక్యానందములో చేరిపోవుటకు అహంకారము లేకుండ చేయవలెను. సత్, చిత్ కలిసినప్పుడు ఆనందము మరియు ఆనందము సచ్చిదానందము వెలిగినప్పుడు ఐక్యానందము పొందగలరు. ఈ పుస్తకమును గూర్చి నేను తెలియచేసినది చాల చాల తక్కువ మీరు అందరు స్వయముగా చదివి, ఆనందించి అనుభూతి పొందినచో మేము ధన్యులముకాగలము.

ఇట్టి మహా గ్రంథము ద్వారా ఆత్మ నిర్వహణ నేర్చుకొని ఐక్యానందము చెందుటకు సులభముగా తెలియ చేసిన మహర్షి గట్టు నారాయణ గురూజీ గారికి కృతజ్ఞతలు. ఈ గ్రంథమును మీ అందరికి అందచేయుట మా అదృష్టముగా భావిస్తూ మన అందరికి ఎంతో ప్రయోజనమును చేకూర్చునని నమ్మకముతో ప్రేమతో, సత్యముతో సమర్పించు కొనుచున్నాము.

సదా మీ సేవలో...

**సువర్ణ లక్ష్మన్‌రావు**

అధ్యక్షులు మరియు సభ్యులు

శ్రీ సీతారామ సేవాసదన్, మంథని.

ఓం శ్రీ గణేశాయనమహః   ఓం శ్రీ గజాననమహారాజ్

# పవిత్ర గోదావరి

శ్రీ గట్టు నారాయణ గురూజీ గారు రచించిన శ్రీ ఆత్మ నిర్వహణ గీతకు ముందుమాట రాయటం నాకు చాలా సౌభాగ్యమయిన విషయం. గత 25 సం॥లుగా నాకు శ్రీ నారాయణ గారితో పరిచయం ఉంది. ప్రథమ పరిచయం నుంచి ఇప్పటికి కూడా సర్వదా నేను ప్రేరణా పూర్వక స్ఫూర్తిని ఆయనను కలిసిన లేదా ఆయనతో మాట్లాడినా పొందుతున్నాను. 1986 లో శ్రీమదాంధ్ర భగవద్గీత ముందు శ్రీ నారాయణ గారు తెలుగులోకి పద్యరూపంలోకి ప్రణీతం చేసినప్పుడు అదృష్టవశాత్తూ నేను ఆయనతో పనిచేస్తూ ఉండడంవల్ల ప్రతి శ్లోకం విని ఆనందించగలిగాను. అదే విధంగా శ్రీ నారాయణ గారి నిర్వహణ గీత రాసినప్పుడు కూడా చాల వరకు విని ఆనందించడం నా అదృష్టమే. ఆయన నాకే కాక అనేక గొప్ప పారిశ్రామికవేత్తలకు, ఉద్యోగపతులకు, ఆచార్యులకు, అధ్యాపకులకు, ఆయనకంటే వయసులో పెద్దవారికి, చిన్నవారికి, ప్రతివారికి కూడా గురూజీగా ప్రసిద్ధులు.

అనేకములయిన పుస్తకాలు తెలుగులోను, ఆంగ్లంభాషలోను రాసిన ఆయన రచనా సరళి అతి కమ్మటిది. భగవద్గీత, ఉపనిషత్తులు, వేదవేదాంగాలు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, సాటివారిని ఉద్ధరించడం కోసం నిరంతరం, సమయా సమయాలకు, స్థలానికి ప్రాధాన్యత ఇవ్వక ఆయన చేస్తున్న ఈ సమాజసేవ దేనితోనూ పోల్చలేనిది. సముద్ర మంథన అయినప్పుడు ఏవిధంగా అయితే ప్రతిసారి అమూల్యమయిన వస్తువులు ఉద్భవించాయో అటువంటివే శ్రీ నారాయణ గారి ఈ రచనలు కూడా.

అతి సరళమైన భాషలో రచింపబడిన, ఈ శ్రీ ఆత్మ నిర్వహణగీత, చాలా మందికి తెలిసిన గీతాచైతన్యానికి సంబంధించినది అయినా, శ్రీ కృష్ణునికి, సత్యభామకి మధ్య సంభాషణగా అనూహ్యమయిన, సరసమయిన రీతిలో ప్రసాదించిన శ్రీ నారాయణ గారి గురూజీ ప్రతిభ అత్యంత శ్లాఘనీయం. ఈ శ్రీ ఆత్మనిర్వహణగీత తయారు అవుతున్నప్పుడు నేను ఆయనతో లేకపోయినా, పూర్తి అయిన తరువాత ముందుగా పూర్తిగా చదివి ఆనందించగలిగే అదృష్టం నాకు దక్కింది.

శ్రీ ఆత్మ నిర్వహణ గీత పవిత్ర గోదావరి అయితే, అందులోని పద్యాలు తరంగాలలాటివి, శ్రీ ఆత్మ నిర్వహణ గీత పవిత్ర కల్పవృక్షం అయితే, అందులోని పద్యాలు ఆ చెట్టు కొమ్మలు ఆకులు లాంటివి. శ్రీ నారాయణ గురూజీ గారు రచించిన పుస్తకాలన్నీ ఆణిముత్యాలయినా ఈ శ్రీ ఆత్మ నిర్వహణ గీత ప్రత్యేకత ఈ క్రింద పద్యరూపంలో చెప్పడానికి సాహసించాను.

పంచదార కన్న, పనసతొనలకన్న
ఇక్షురసముకన్న, ద్రాక్షకన్న
కమ్మతేనెకన్న, ఖర్జూరముకన్న
శ్రీ ఆత్మనిర్వహణ గీత తీపి తండ్రీ!

**పారనంది విమలారాం**

ఖటార్

28-11-2009

ఆచార్య సార్వభౌమ
ప్రొఫెసర్ **వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి**
ఎం.ఎ., పి.హెచ్.డి. (తెలుగు), ఎం.ఎ., పి.హెచ్.డి. (సంస్కృతం)
శారదాపీఠం
46-15-35, మండావారిపేట, దొండపర్తి,
విశాఖపట్నం-530 016
ఫోన్: 0891-2541003.

తేది 10-11-2009

# ఆప్తోక్తి

"శ్రీ ఆత్మనిర్వహణ గీత" అనే గ్రంథం ఒక విలక్షణమైన రచనం. ఒక విశిష్టమైన కృతి. ఇందులో ఉన్నది శుద్ధ వేదాంతమూ కాదు. పరమ లౌకిక విషయ నిరూపణమూ కాదు. అది ఒక మహాకర్మయోగి నిష్ఠతో కర్మానుష్ఠానం చేయగా కలిగిన అపూర్వఫలం. ఒక మహా తపస్వి పొందిన తపస్సిద్ధి. ఒక మహాజ్ఞాని హృదయదఘ్నంగా అనుభవించిన ఆత్మానందం. ఒక మహాద్రష్ట దర్శించిన పరమసత్యం.

శ్రీ గట్టు నారాయణ గురూజీ అసామాన్య ప్రతిభాశాలి. అనుపమ జ్ఞాన సంపన్నుడు. అద్వితీయ పరబ్రహ్మోపాసకుడు. అసదృశ తాత్త్వికచింతనా పరుడు. జీవిత సర్వస్వాన్నీ వివిధ సంస్థల సర్వతోముఖాభివృద్ధికి అంకితం చేసుకొన్న నిస్స్వార్థజీవి. నిర్వహణ (Management) రంగంలో తలస్పర్శమైన అనుభవాన్ని గడించిన వృద్ధమూర్తి.

"ప్రపేదిరే ప్రాక్తన జన్మవిద్యాః" అనే కాళిదాసోక్తి శ్రీ గట్టు నారాయణ గురూజీ విషయంలో సార్థకం. వారి జన్మాంతర తత్త్వజ్ఞానానుభవం ఈ జన్మలో ఫలించింది. వేదాంతగ్రంథాలని గురుముఖతః అధ్యయనం చేయనప్పటికీ నిత్యం తత్త్వాన్ని అనుభవిస్తున్న మహాత్ములు. వారి ప్రతి మాటలో ప్రతి రచనలో వారి అద్వైతానందానుభూతి, అట్లే నిర్వహణ రంగంలో వారు పొందిన అనుభవైకవేద్యమైన ఆనందరసానుభవం ప్రస్ఫుటమౌతూ ఉంటాయి.

ఇతఃపూర్వం వీరు విధి నిర్వహణలో నిర్వాహకుడు (Manager) విజయాన్ని సాధించడానికి వ్యవహరింపవలసిన పద్ధతిని వివిధ పరిశోధన పత్రాలలో గ్రంథాలలో నిరూపించేరు. వారు రచించిన "Appropriate Internal Management" అనే

గ్రంథం బహుజనాదరణ పాత్రమైనది. దాన్ని Newton Engineering Company అధిపతి శ్రీ॥ చి॥ నిడుదవోలు గోపీనాథ్ వెలుగులోకి తీసుకొని వచ్చేరు. ఆ గ్రంథం తెలుగులో అనువదింపబడితే ఎక్కువ మందికి ఉపయోగపడుతుందని సంకల్పించి శ్రీ గురూజీ ఆత్మీయురాళ్లు అయిన లలిత పద్మలకు ఆ బాధ్యతని అప్పగించేరు. కాని వారి అభ్యర్థనపై వీరే ఆ ఆంధ్రీకరణకు పూనుకొన్నారు. నిర్వహణరంగంలో విశేషానుభవం కల్గియుండడం, ఆంగ్ల గ్రంథ రచయిత తామే అయియుండడం ఆ అనువాదానికి సార్థకాన్ని చేకురుస్తున్నాయి.

వేదాంత గ్రంథాలలో భగవద్గీత ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొంటోంది. ప్రస్థానత్రయంలో ప్రాముఖ్యాన్ని వహిస్తోంది. అది ఉపనిషత్సారమైన పరతత్త్వాన్ని ప్రతిపాదిస్తూ శ్రీకృష్ణార్జున సంవాదరూపంలో రచింపబడింది. వేదాంతశాస్త్రం వస్తువు యొక్క యథార్థ స్థితిని నిరూపిస్తూ ప్రతివ్యక్తినీ కర్తవ్య నిష్ఠుణ్ణి చేస్తుంది. సాంఖ్య యోగం నుండి పదిహేడు అధ్యాయాలు విన్న అర్జునుడు కర్తవ్యోన్ముఖుడైనాడు. సన్యాసం స్వీకరింపలేదు. “మోహం తొలగింది. జ్ఞానం కల్గింది. సందేహాలు పోయేయి. నీ మాటని ఆచరిస్తాను” అని అర్జునుడు కృష్ణునితో అంటాడు. అతని ఆదేశాన్ని పురస్కరించుకొని యుద్ధం చేసి ధర్మరాజుకి విజయాన్ని లభింపజేస్తాడు.

శ్రీ నారాయణ గురూజీ తత్త్వశాస్త్ర సారాన్ని ఆపోశనం పట్టినవారు. కాబట్టి తమ ప్రధానకర్మ క్షేత్రమైన నిర్వహణకి సంబంధించిన విషయాలని తత్త్వబోధతో మేళవించి గ్రంథరూపంలో ఆవిష్కరిస్తూ ఉంటారు. ఇంతకు ముందు “శ్రీ నిర్వహణ గీత” అనే గ్రంథాన్ని రచించేరు. ఇప్పుడు “శ్రీ ఆత్మనిర్వహణ గీత” అనే అనువాద రచనని నిర్వహించి లోకానికి అందిస్తున్నారు. వీరి రచనా విధానం రాజనీతిని రాజపుత్రులకు ఉపదేశించడం కోసం పశుపక్షుల పాత్రలతో కథారూపంలో రచింపబడ్డ పంచతంత్ర రచనా మార్గాన్ని అనుసరిస్తోందనడం సముచితం. పంచతంత్ర రచయిత విష్ణుశర్మ. ఈ గ్రంథ రచయిత నారాయణ. ఆ గ్రంథం ఐదు విభాగాలతో కూర్పబడింది. ఈ గ్రంథం కూడా ఐదు ప్రకరణాలలోనే రచింపబడింది. కార్యనిర్వహణ సమర్థుణ్ణి చేయడమే రెండు గ్రంథాల పరమార్థం.

అర్జునుడు ద్రౌపదితో శ్రీకృష్ణ దర్శనార్థం ద్వారకకు వెళ్తాడు. అక్కడ ఆ పరమాత్మ రుక్మిణీ సత్యాసమేతుడై ఉంటాడు. అప్పుడు ఆ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుణ్ణి ఇలా ఆదేశిస్తాడు.

ఆ నిర్వహణ శాస్త్రమ్ము గూర్చి
ఆనాటి మన సంభాషణమ్ము గూర్చి
సర్వమ్ము వివరించి విశదీకరించి
ద్రౌపది రుక్మిణి సత్యలకు చెప్పుమిపుడు

అర్జునుడు ఆ నిర్వహణ శాస్త్రాన్ని శ్రీకృష్ణుని ఉపదేశాన్ని వివరిస్తాడు. ఈ వాక్యాలవల్ల శ్రీ గురూజీ అభిప్రాయంలో భగవద్గీత నిర్వహణ గీత అని స్పష్టమౌతోంది. ఈ గ్రంథం కూడా గీతా మార్గంలోనే రచింపబడిందని కవి గారి ఆంతర్యం.

ఆ రాత్రి సత్య శ్రీకృష్ణుణ్ణి "గుణాతీతుడు ఎలా ప్రవర్తిస్తాడు? తన్ను తాను ఎలా గమనిస్తాడు? స్వయం నిర్వాహకుడు ఎలా అవతాడు?" అని ప్రశ్నిస్తుంది.

గుణాతీతుడు తావర్తిల్లునెట్లు
తన్ను తానె యతడు గమనించుటెట్లు
స్వయం నిర్వాహకుడు అతడు అగునునెట్లు

దానికి పరమాత్మ ఈ గ్రంథాన్ని సమాధానంగా వివరిస్తాడు. గుణాతీతుని ప్రవృత్తి అద్వైతానుభూతి అనేవి తాత్త్వికాంశాలు. స్వయం నిర్వాహకుడు అవడం నిర్వహణ శాస్త్రానికి చెందిన అంశం. ఈ శ్రీ ఆత్మనిర్వహణ గీత ఆ రెండింటి సమ్మేళనం. సమన్వయం. ఈ విధంగా సత్యాకృష్ణుల సంవాదరూపంలో ఈ ఆత్మ నిర్వహణ గీత రచింపబడింది. ఈ గ్రంథతత్త్వాన్ని శ్రీ గురూజీ "నరుల సేవకు నారాయణుడు నిర్వహణ గీత తెలిపె" అని సూచించేరు. ఆత్మ నిర్వహణ గీత అనే గ్రంథనామం ఆత్మగీత, నిర్వహణ గీత అనే రెండింటి సమన్వయం అనే భావాన్ని స్ఫురింపజేస్తోంది.

ఈ గ్రంథంలో భౌతికక్షేత్రం మానసికక్షేత్రం బౌద్ధికక్షేత్రం ఆత్మచైతన్యం ఐక్యానందం అని అధ్యాయాలు ఉన్నాయి. ప్రకరణాలకి తలములని కూడా రచయిత వ్యపదేశం. ఆత్మానుభూతికిగాని నిర్వహణ విజయ ప్రాప్తికిగాని ఒక్కొక్క తలాన్నీ దాటుకొంటూ క్రమంగా పయనించాలని రచయిత ఉపదేశం. శ్రీ గురూజీ భౌతికాది క్షేత్రాల తత్త్వాన్ని ఇలా విశ్లేషించేరు.

భౌతికమ్మది తామసమ్ము
మానసమ్ము రాజసమ్ము
బౌద్ధికమ్మది సాత్వికమ్ము
తురీయమ్మది ఆత్మికమ్ము

భౌతిక క్షేత్ర స్వరూపాన్ని శ్రీ నారాయణ గురూజీ ఈ విధంగా పేర్కొన్నారు.

భౌతిక క్షేత్రముననె భూతలములు సంచరించుచుండు
కలుగుచుండు యుండుచుండు నడచుచుండు
కర్మలు క్రియలన్నియు భౌతికమున నగుచునుండు
శబ్దస్పర్శరూప రస గంధములునైదు
భౌతికాకాశ క్షేత్రమున కలుగుచుండు
పంచకర్మేంద్రియములు జ్ఞానేంద్రియములుయన్ని
భౌతికక్షేత్రమునందు చరించుచుండు
మనిషి జాగ్రదవస్థనందు యుండునపుడు
భౌతికాకాశమె ఆధారమగును
దేహము ఇంద్రియములు ఐదుకూడ
భౌతికమని ప్రియ! తెలియుమిపుడు

ఈ అధ్యాయంలోనే మంచి నిర్వాహకుని ధర్మాన్ని సూత్రప్రాయంగా శ్రీ గురూజీ ఇలా ఉపదేశించేరు.

పనుల ప్రమాణము ప్రకారము
సమయ ప్రమాణము యుంచుట
సమయశక్తి సరిగ నియోగించుట
సద్ నిర్వాహకుని ధర్మము

మానసిక క్షేత్ర ప్రకరణంలో మానసిక క్షేత్ర ప్రభావం భౌతిక క్షేత్రంపై ఉంటుందని చెప్తూ శ్రీ గురూజీ దాని ఒత్తిళ్లవల్లనే భౌతికంలో ఆచరణశక్తి పెరుగుతుందని చెప్పేరు.

మానసికమునందలి
కలుగు ఒత్తిడి వల్లనే
భౌతికమునందలి
చర్యల శక్తి పెరుగును

అహంకారానికి ఆధారమైనది మనస్సే అని మమకారానికి చెందిన మమతలన్నీ

మనస్సుని అంటియుంటాయి అని కూడా ఇలా పేర్కొన్నారు.

అహంకారమునకాలవాలము
మనసే మానిని! తెలిసికొనుము
మమకారము మమతలన్ని
మానసమున కంటి యుండు

మానసిక క్షేత్రాన్ని వివరిస్తూ శ్రీ గురూజీ దాని మూడు కొలతలని ఇలా విశదీకరించేరు.

ఆశనిరాశలు ముందు వెనకలు
ఇష్టానిష్టములు కుడియెడమలు
పొంగుకుంగులు మీదుకిందులు
మూటి మూటి ముడులుయిట్లు

ఈ మూడు కొలతలకన్న నాల్గవది ఒకటి ఉందని అది ప్రేమ అని మనస్సులోని భావాలు ఆ ప్రేమకు అధీనమైనవని ఈ ప్రకరణంలో చెప్పబడ్డాయి.

ప్రేమయే తురీయమ్ము
ప్రేమయే నాల్గవది చూడ
ప్రేమాధీనమై సంభవించు
మానసమున భావములన్ని కూడ

ఆ ప్రేమ ఉంటే కరుణ దాక్షిణ్యం దయ సేవ సద్భావం ఆర్ద్రత హృదయం నిండా ఉంటాయి అని ఆ ప్రేమవల్ల గాయాలు మానతాయి, వైరాలు మాయమవతాయి. అది ఔషధం అమృతం అని శ్రీ గురూజీ ప్రేమతత్వాన్ని ఆవిష్కరించేరు. నిర్వాహకుడికి ప్రేమ ఎంతో అవసరం అని భంగ్యంతరంగా శ్రీ గురూజీ సూచించేరు. ఇక్కడ శ్రీ నారాయణ గురూజీ ఆత్మీయత (Personality) ప్రస్ఫుటమవుతోంది.

బౌద్ధిక క్షేత్ర ప్రకరణంలో రచయిత భౌతిక మానసిక బౌద్ధిక క్షేత్రాల అనుబంధాన్ని ఇలా ఉగ్గడించేరు.

భౌతిక క్షేత్రమ్ము కన్న
మానసికము మిన్న
మానసిక క్షేత్రమ్ము కన్న
బౌద్ధికము చాల మిన్న

ఆ మూడు క్షేత్రాలలో ఒకదానికొకటి ఎలా ఆధారంగా ఉంటుందో కూడా ఉదాహరణ పూర్వకంగా ఈ ప్రకరణంలో నిరూపింపబడింది.

ఇనుపముక్క భౌతికమ్ము
అయస్కాంతము మానసము
ఆకర్షణక్షేత్రము బౌద్ధికము
ఆకర్షణతో అయస్కాంతము
ఇనుపముక్కను లాగివేయు
ఒకటికొకటి ఆధారమగును

ఈ బౌద్ధిక క్షేత్రానికి అంచనాలు, రాబడులు, నిర్ణయాలు మూడు కొలతలు అనీ నాల్గవది సత్యమనీ అది అన్నిటికంటె విశిష్టమైనదనీ అదే బౌద్ధిక క్షేత్రంలో శక్తిగా పరిగణింపబడుతుందని కవిగారి నిర్ణయం. సత్యం యొక్క ప్రాశస్త్యాన్ని శ్రీ గురూజీ ఇలా నిర్వచించేరు.

సత్యమందు సర్వవిచారములు  దయించుచుండు
సత్యమందు సర్వవిచారములు వర్ధిల్లుచుండు
సత్యమందు సర్వవిచారములు ఐక్యమగును
సత్యమే అట్లు దైవమ్ము బ్రహ్మమ్ముగూడ

నిర్వాహకుడు (Manager) సత్యవాక్కుగా ఉండాలని ఉద్బోధ.

ఆత్మచైతన్య ప్రకరణంలో శ్రీ గురూజీ మనయందు వెలిగే అంతః ప్రేరణం దహరాకాశం లక్షణంగా గలది అని పేర్కొన్నారు.

మనయందు వెలిగెడి
అంతఃకరణ ప్రేరణయది
ఆత్మికాకాశమ్ము యొక్క
లక్షణమ్ము చూడ

ఈ ప్రకరణం అంతటా లోపల ఉండే వెలుగ్ను బైటవెలుగుకూడా ఒక్కటే గాని వెలుగులు రెండులేవని ఉదాహరణ పూర్వకంగా శ్రీ గురూజీ నిరూపించేరు.

లోనయున్న బయటయున్న
వెలుగు వెలుగె వేరు వేరు కాదు
గోడలు కూల్చి వేసినప్పుడు
లోన బయట ఎగిరిపోవు
వెలుగు ఒకటె మెరియుచుండు
ఒకటే సత్యము తెలియుచుండు

"బాధ్యతయే చైతన్యము, బాధ్యతయే భగవంతుడు" అని నిర్వాహకుడు బాధ్యతా బద్ధుణ్ణిడు కావాలని కూడా ఈ ప్రకరణంలో శ్రీ గురూజీ ఉపదేశించేరు.

ఐక్యానందం అనేది చివరి ప్రకరణం. పరమాత్మైక్యానుభవాన్ని శ్రీ గురూజీ ఎంతో విపులంగా అభివర్ణించేరు.

ఈ క్షణమే ప్రస్తుతమ్ము
బాధ్యత నిర్వర్తించుచుండి
భూతకాలముగూర్చి నీవు
భౌతికమును గూర్చి కూడ

ఈ విపులమైన సందేశం నిర్వాహకునికి దిక్సూచి వంటిది. తప్పక అనుసరింపదగ్గది. స్వయం నిర్వాహకుని స్థితిని గూడ శ్రీ గట్టు నారాయణ గురూజీ తమ సుదీర్ఘ అనుభవాన్ని పురస్కరించుకొని ఇలా చిత్రించేరు.

భౌతికమను బురద దాటి
మానసమను నీటిపైన
తేలుచుండు పరమహంస
సమయ ప్రేమలను రెక్కలతో
బౌద్ధికమను ఆకాసంబున
సత్యమను సూర్యుని దర్శించుచుండి

బాధ్యత అనెడు ఎత్తుకెగిరి
చైతన్యానందమందు చుండి
వైశ్వికాత్మికమున విహరించునిట్లు

ఈ ప్రకరణం చివర ఐక్యానందప్రాప్తి ఎలా లభిస్తుందో కూడా శ్రీ గురూజీ ఇలా నిరూపించేరు.

సమయము ప్రేమ సత్యములన్ని గూడ
కేవలము నామమాత్రము అగుచునుండి
బాధ్యతా చైతన్యమె మిగిలియుండు
సర్వ విశ్వము తనలోన కరగిపోయి
కైవల్యానందము అగుచునుండు

ఆత్మ నిర్వహణ గీతా మాహాత్మ్యముతో గ్రంథం పరిసమాప్తమైనది. అనంతరం పంచవింశతి ఆత్మనిర్వహణ మండల విధానయోగాలు చిత్రపటాలతో పట్టికలతో వివరింపబడ్డాయి.

ఈ విధంగా విచిత్రమైన కల్పనతో ఈ గ్రంథాన్ని సంతరించిన శ్రీ గట్టు నారాయణ గురూజీని అభినందిస్తున్నాను.

**అద్భుత మీ జ్ఞానబోధ**
**అద్భుత మీ విజ్ఞానబోధ**

శుభం భూయాత్

ఇట్లు
**వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి**

# అమృత ప్రవాహము

పారిశ్రామిక, సాహిత్య, నిర్వహణ రంగములలో చిరపరిచితులైన మా గురూజీ శ్రీ గట్టు నారాయణ గారి కలము నుండి స్రవించిన మరియొక అద్భుతమైన గ్రంథము శ్రీ ఆత్మనిర్వహణ గీత. ప్రతి మనిషిని ప్రేమతో, ఉచిత సలహాలతో ఉత్సాహపరుస్తూ చైతన్యశక్తిగా మనమధ్యలో తిరుగుతూ గ్రంథరచనలు చేస్తూ లోకకల్యాణం కోసం పాటుపడుతున్న పితృసమానులు శ్రీ గురువు గార్కి, కృతజ్ఞతా పూర్వక వందనము సమర్పిస్తూ, ఈ మహనీయమైన ఆత్మ నిర్వహణ గీతకు ముందుమాట వ్రాసే ప్రయత్నము చేస్తున్నాము.

ఆయన పది సంవత్సరాల క్రితము మా కంపెనీకి, మాకు మార్గదర్శకత్వకము చేస్తున్న సమయములో జటిల సమస్యలకు సమాధానం చూపించారు. అప్పుడు ఆయన ఆంగ్లములో వ్రాసిన "Appropriate Internal Management" ఒక నిర్వహణా జ్యోతిగా ఉపయోగము అయినది. దానికి ముందుమాట వ్రాయటం మాకు ఒక గొప్ప అవకాశము. ఆ జ్యోతి నుండి ప్రసరించిన జ్ఞాన ప్రకాశమే తెలుగులోవున్న ఈ ఆత్మ నిర్వహణ గీత. దీనిలో వున్న కొన్ని వెలుగులను మేము చూచి ఆనందించినాము.

మనిషి యందు యుండును
వ్యక్తిత్వములు నాలుగు
బాలుడుండు, యువకుండు
ప్రౌఢుడుండు, వృద్ధుదుండు (I-8)

క్షేత్రములు గూడనాలుగు
భౌతికమ్ము మానసమ్ము
బౌద్ధికమ్ము ఆత్మికమ్ము
నాల్గురీతులు నిత్యముండు (I-9)

అంటూ మనలోవుండే నాల్గు క్షేత్రములను చాలా చక్కగా పరిచయం చేసారు గురూజీ గారు.

భౌతికమ్ము త్రిగుణమయము
ముందువెనుకలు తమోగుణము
కుడియెడమలు రజోగుణము
క్రిందుమీదులు సత్త్వగుణము (I-21)

అని చెబుతూ నాల్గవ కొలతమైన సమయము యొక్క మహత్త్వము గూర్చి 38 పద్యముల ద్వారా ఇచ్చిన వివరణ చదివి ఆనందించి ఎంతో సమయజ్ఞాన లాభమునందినాము.

సమయమే తురీయమ్ము
సమయమే నాల్గవది చూడ
సమయాధీనమై జరుగుచుండు
బౌతికమున కార్యములన్ని గూడ

నిజమే! మా ప్రాజెక్టులన్నింటి విలువ సమయాధీనమేకద. (Time is not only money. Time is value!) ఆశ నిరాశలు (ముందు వెనుకలు), ఇష్టానిష్టములు (కుడి యెడమలు) పొంగుకుంగులు (మీదు క్రిందులు) అనే మూడు కొలతలలో వున్న మానసిక క్షేత్రము యొక్క ప్రభువు ప్రేమయే అంటూ మన మహాకవి ఈ కమ్మని పద్యములు చెప్పినారు.

ప్రేమయే తురీయమ్ము
ప్రేమయే నాల్గవది చూడ
ప్రేమాధీనమై సంభవించు
మానసికమున భావములన్నిగూడ (II-54)

ప్రేమ తోడగాయములుమాను
ప్రేమ తోడ వైరములుమాయు
ప్రేమయే ఔషధమ్ము చూడ
ప్రేమయే అమృతమ్ము చూడ (II-55)

తల్లి తండ్రి గురువు తాతల ప్రేమ గూర్చి చెప్పి సౌందర్యలహరి తరంగంలాగ

భార్యాభర్తలు జగతిన
శివశక్తుల రూపమే
శివశక్తులు కలిసినంత
సృష్టి కలుగు అందముగ
జగమునడుచు ఆనందముగ (II-92)

అనుచు చేసిన భార్యాభర్తల ప్రేమ యొక్క విశిష్ట వివరణ ఒక ప్రత్యేకత.

తృతీయ తలము ఐన బౌద్ధిక క్షేత్రము గురించి చెబుతూ

ఇనుప ముక్క భౌతికము
అయస్కాంతము మానసము
ఆకర్షణ క్షేత్రము బౌద్ధికము (III-11)

అంటూ సరళమైన భాషలో సహజమైన ఉదాహరణలతో ఈ క్షేత్రము గూర్చి తెలిసి చాలా ఆనందము కల్గినది.

బౌద్ధకాకాశమునందు
విచారదృష్టిలన్నియు
సమన్వయముచేయు శక్తి
సత్యమేకాద సత్య (III)

సత్యము ప్రకాశించినంత
ప్రేమ ప్రభవిల్లును
ప్రేమ ప్రభవిల్లిన
సమయసాఫల్యమ్మనగును (III-98)

ఈ రీతిగా 42 పద్యముల ద్వారా సత్యము యొక్క వైశిష్ఠము తెలుసుకొని మనసు పులకరించినది. తురీయస్థితి – ఆత్మచైతన్యములో

అన్ని ఆకాశములకు
ఆత్మాకాశమ్ముచూడ

ప్రేరణ ఇచ్చుచుండు
అతీతాకాశమ్ముయగుచు (IV-11)

అనుచు ఆత్మికాశము గూర్చి చాలా అందముగా చెప్పినారు.

మణిమాలమందు దారమువలె ఆత్మికాకాశమున చైతన్యము అన్ని క్షేత్రములను కూర్చివేయుచుండును.

శక్తియుండిన వస్తువు జీవంతమగును
శక్తిలేని వస్తువు జడముయగును
బొంగము తిరిగిన జీవంతమగును
బొంగరమాగిన జడము యగును (IV-61)
అని చైతన్యము యొక్క విధమును చేతనాపూర్వకముగ తెలిపినారు.

బాధ్యత యొక్క సర్వ క్షేత్రస్వామిత్వమును నిర్ధారిస్తూ

సమయమ్మె బాధ్యత
ప్రేమయన్న బాధ్యత
సత్యమది బాధ్యత
చైతన్యమది బాధ్యత

ఈ క్షణమే, ప్రతి క్షణము బాధ్యతతో ఆత్మనిర్వహణ చేయుము, బాధ్యతా ఐక్యానందమందుము అంటు అందరి జీవనయానానికి అమూల్యమైన సందేశంమిచ్చిన ఈ గ్రంథము అమోఘమైన రత్నము.

శ్రీ ఆత్మనిర్వహణ గీత ఆధునిక గీత
శ్రీ ఆత్మనిర్వహణ గీత సమగ్రము, సంపూర్ణము, సంతోషము మరియు సాయుజ్యకారకమైన అమృత ప్రవాహ గీత.

బరోడా
9-11-2009 **విజయలక్ష్మి-గోపీనాథ్**

# నారాయణీయం !

అరయ సర్వసృష్టి యెల్ల
జీవహంసల దీవి;
పరమహంస యొకటే
పరానందదాయి;
మంత్రపుర వరపుత్రుడు
నారాయణ ధీవరుడు;
ఆత్మనిర్వహణ గీతాచార్యుడు;
ఇహ పర బోగ శ్రీ సవ్యసాచి;
గిరులు, తారకలుండు నందాక
వెలిగి, వెలిగించు, శ్రీ కళాకానాచి!!

18-11-09

**– మూర్తి V.S.R.**
**(వి.యస్.ఆర్. మూర్తి)**
సాంకేతికశాస్త్ర విదులు మరియు
ఆధ్యాత్మవిద్యా నిధులు

# అంకితము

మా తల్లిదండ్రులు గురువులు మార్గదర్శకులు

ఐన

**శ్రీ సీతారాములకు**

సమర్పణము

శ్రీ గట్టు రామన్న గారి శతజయంతి ఉత్సవ సందర్భములో

**2-12-2009**



మా తల్లిదండ్రులు గురువులు మార్గదర్శకులు **శ్రీ గట్టు రామన్న గారు, శ్రీమతి గట్టు సీతమ్మ గారు**

# నమస్సులు

1. శ్రీ సత్యాదేవికి బోధించబడిన గీత
స్వయము భగవంతుడు నారాయణుని చేత
నారాయణుని వలన సంగ్రథితమైన గీత
సంసార సాగరము దాటిన నవీనమునియైన వాని చేత
సుజనాదేవి విని ఆమోదించినట్టి గీత
లలితపద్మలు తోడుగ సిద్ధము చేసినట్టి గీత
ఆత్మచైతన్యము వర్షించు గీత
మోక్షస్వరూపిణి ఆనందధారయైన గీత
అంబస్వరూపమైన దివ్య గీత
నమస్కారము నీకు శ్రీ ఆత్మనిర్వహణ గీత

2. పరిజ్ఞాస బీజము నుండి ఉద్భవించినట్టి దాని
ప్రథమ తలము భౌతికక్షేత్రమైన దాని
ద్వితీయము మానసికమైన దాని
తృతీయము బౌద్ధిక క్షేత్రమైన దాని
తురీయస్థితి ఆత్మచైతన్యమైన దాని
ఐక్యానందము పరమగమ్యమైన దాని
మోక్షస్వరూపిణి శ్రీ ఆత్మనిర్వహణ గీతను కొలతు నేను

3. సకల వేదార్థవృత్త వ్యాసమైన యతడు
జ్ఞానప్రదీపధరుడు అమరవిజ్ఞానియైన యతడు
విశాలబుద్ధి వివేకరూపుడైన యతడు
శైలజాపతి సహస్రనామములు చేసి నతడు
సర్వజన సుప్రియుడైన వ్యాసముని మనల దీవించుగాక

4. శ్రీ కృష్ణునకు నతుల నిడుదు
జగన్మోహనుని తలతు నిపుడు
మంత్రపురి పెద్దలకు అభివందనమ్ము లిడుదు
పరబ్రహ్మమునకు నతుల నిడుదు

5. శ్రీ లక్ష్మీనారాయణకు మ్రొక్కు లిడుదు
శ్రీ ధర్మపురి నరహరికి వందనమ్ము లిడుదు
శ్రీ రంగనాథునకు నమస్సు లిడుదు
శ్రీ రఘునాథుని మదిలోన తలతు

# వందనములు

గురువులు గీతామకరందము ప్రసాదించినవారు

ఐన

**శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారికి**

మరియు

పూజ్యులు గురువులు మార్గదర్శకులు

ఐన

**శ్రీమతి అహల్యమ్మ గారికి**

**శ్రీ నరహరి శాస్త్రి గారికి**

వందనములు

శ్రీ

# గణేశ వందనము - విష్వక్సేన వందనము

శ్రీకార రూపమై ఎపుడు వెలుగు వాని
గణముల పతియై నిర్వహించు వాని
బుద్ధి సిద్ధులు సహితమై జయించు వాని
వినాయకుని నాయకునికి నతుల నిడుదు

శ్రీ విష్ణువుకు సన్నిహితుడైన వాని
వైష్ణవ సేనలకు నాయకుడైన వాని
వైకుంఠధామము నిర్వహించు వాని
విష్వక్సేనునకు నమస్సు లిడుదు

# శ్రీ
# సరస్వతీ వందనము



శ్రీ మంత్రపురిని దీవించు శారదమ్మ
గౌతమీ తటిని వెలిగిన బ్రహ్మరాణి
విజ్ఞాన వివేక సంపదల మా కొసగు తల్లి
విద్యాసరస్వతీ దేవికి నతుల నిడుదు.

# గురువందనము

✷ గురువు బ్రహ్మ గురువు విష్ణువుయు కూడ
గురువు దేవుడు మహేశ్వరుండు చూడ
గురువు సాక్షాత్ పరబ్రహ్మ యెపుడు
అట్టి శ్రీ గురువుకు వందనమ్ము లిడుదు

✷ గురు వేదవ్యాస గీతామృతమును పంచిన హరివి నీవు
గురువల్లభ శుద్ధాద్వైతమును ప్రసాదించినావు
గురు మధ్వ ద్వైత జ్యోతిని వెలిగించినావు
గురు రామానుజ విశిష్ఠాద్వైతమును చూపినావు
గురు శంకర అద్వైతమును బోధించినావు
గురు అద్యాయానంద శ్రీమంత్రమును తెలిపినావు
శ్రీ విద్యా ప్రకాశానంద! గీతార్థ విజ్ఞానగిరివి నీవు
గురువులందర తలచి నారాయణ అందించు ఆత్మనిర్వహణగీత నిపుడు

# సర్వజన చైతన్యార్థాయ

**ఓం** వ్యాసముని ప్రతిభా తేజం

**సత్** యోగం ఆత్మనిర్వహణం చిరం

**చిత్** రూపదర్శన ద్వార సమం

**ఆనందం** అఖండానుభూతి యుతం

**ఇతి** గీతా నరార్థ నారాయణం



పవునూరులో వెలసిన

**శ్రీ వేణుగోపాల స్వామి వారు**

ఓం
# నా చైతన్యధార

1. శ్రీ కరుడై చాల శోభిల్లు వాని
గౌతమీ తటమున గౌరవమందు వాని
పువునూరును పావనము చేసినట్టి వాని
మంత్రపురికి మాన్యమైన వాని
రాజన్న కవులు చిరము కొలచు వాని
ఆత్మనిర్వహణము ప్రసాదించు వాని
భక్తుల కోర్కెలు బాగుగ తీర్చు వాని
గౌతమేశ్వరుని ఆ దరిన యున్న వాని

జ్ఞాన విజ్ఞానములు మాకిచ్చు వాని
వేదోపనిషత్తులు నిలుపు వాని
ఐక్యానంద రూపమైన వాని
శ్రీ వేణుగోపాలుని కొలతు నేను

2. వేద వ్యాసులకు వ్రాతకాడైన వాని
భారత మంత తెలిసినట్టి వాని
విఘ్నము లన్నిటి తొలగించు వాని
శ్రీ గణపతికి నమస్సు లిడుదు

3. శ్రీ నిర్వహణ గీత వ్రాసియుంటి
పంథొమ్మిది వందల ఎనుబదియారు నందు
పారునంది రాంబాబు వెంటయుండ
యోగ్య సమగ్ర నిర్వహణ శాస్త్రమ్ము నదియ

4. యోగ్య సమగ్ర ఆత్మనిర్వహణమ్ము గూర్చి
Appropriate Internal Management అనుచు
ఆంగ్లమున గ్రంథము వ్రాసియుంటి
చాల ఉపయోగకారియై అది వెలిగియుండె

5. Newton Engineering Company యొక్క
అధిపతి యైన నిడదవోలు గోపీనాథ్ గారు
ఈ గ్రంథమును చాల శ్రేష్ఠమని స్వీకరించి
కంప్యూటర్ ప్రతిచిత్రములు చేయించినారు

6. గోపినాథ్ విజయలక్ష్మి గార్లు
ముంజులా కిషన్‌భాయి గార్లు
ఆ గ్రంధమును చదివి తెలిసి అమలుపరిచి
అది ఉపకారి ఉపయోగకారి అని ఆనందించినారు

7. Appropriate Internal Management నపుడు
Ahmedabad Management Association వారు
ముద్రించి ప్రజలకు అందించినారు
నవనిర్వహణ శాస్త్రమని అది పేరుపొందె

8. ఆ Appropriate Internal Management గ్రంధమును
ఆంధ్రీకరణము చేయుకొరకు
మాకు ప్రియమైన జంటకవుల
లలితపద్మలను నియోజించి యుంటి

9. ఒకనాడు సౌభాగ్యవతి పద్మ తాను
నమస్కరించి మృదుల భాషతోడ
Appropriate Internal Management గూడ
పద్య కావ్యము కావలెనని కోరి యుండి

**10. "గురూజీ! Please listen to me**
**'నీటిపై దేలెడి పరమహంస**
**మరి ఆకసంబున విహరించు నెట్లు'**
**'గుణాతీతుడు తన యందున**
**పరబ్రహ్మమును చెందు నెట్లు'**

**'క్షేత్రజ్ఞుడు తన యంతట**
**క్షేత్రము నిర్వహించు నెట్లు'**
**మీరే ఇది తెలుపవలయు**
**మీరే ఇది వ్రాయవలయు"**

11. పద్మ యట్లు శ్రద్ధతో కోరినంత
వల్లె యని వ్రాయబూని యుంటి
మంచి అడిగినట్లు చేయవలయు
అడిగినపుడు కాదనుట సవ్యంబు కాదు

12. వెంటనే ఒక పదిరోజు లందు
శ్రీ ఆత్మనిర్వహణ గీత సిద్ధమాయె
వ్రాసినది వ్రాసినట్లు అపుడు
సుజనాదేవికి వినిపించు చుంటి

13. లలిత పద్మలకు చదివి చెప్పి
కలసి తెలిసి అనందమంది
లలిత కంప్యూటరు ప్రతి చేయగానె
అద్భుత గ్రంథమ్ము సిద్ధమాయె

14. పద్మ అడిగిన ప్రశ్నలు సఫలమాయె
ఈ ఆత్మనిర్వహణ యోగమ్ము నందు
మనజుడు క్షేత్రజ్ఞుడై వెలుగువిధము
తన్ను తాను గమనించు రీతి

15. ఆత్మానంద మందు విధము
చైతన్యమున విహరించు రీతి
కైవల్యము నందు తీరు
చాల బాగుగ తెలిసిపోయె

16. సర్వ విశ్వజనుల హితము కొరకు
సర్వ జనుల ఆత్మసిద్ధి కొరకు
భక్తి శక్తి యుక్తి ముక్తు లందు కొరకు
శ్రీ ఆత్మ నిర్వహణ గీత మంచి బాట

17. ఉత్తమ సూక్తులు కలిగి యుండి
మృదు మధుర పదముల కూర్పుతోడి
అర్థ పూర్ణము ఆనందకరము నగుచు
ఈ నవనవ గీత ఆత్మ నిర్వహణ గీత

18. నాల్గు సత్యములు తెలుపు నిదియ
నాల్గు తలముల చూపు నిదియ
నాల్గు శక్తుల చేతికి తెచ్చు నిదియ
నాల్గు సిద్ధుల నిచ్చు నిదియ

19. నాల్గింటిని గూడ దాటించివేసి
అమృతానందము కల్గించు నిదియ
ఆనందార్థము తెలుపు నిదియ
ఐక్యానందము కల్గించు నిదియ

20. నరునికి నారాయణుడు, భగవద్గీత చెప్పె
నరుల సేవకు నారాయణుడు నిర్వహణ గీత తెలిపె
నర నారీమణుల సిద్ధికై ఆత్మ నిర్వహణ గీత దీని
నారాయణుడు మీ కొరకు అందించెనిపుడు

21. అందరును సుఖ ముండెదరు గాక!
అందరును ఆరోగ్యముండెదరు గాక!
అందరును మంచి చూసెదరు గాక!
అందరునుండెదరు గాక దుఃఖము లేక!
అందరును కైవల్యైక్యానందమందెదరు గాక!

**ఇది నవచైతన్యధార**

**క్ష - ఐక్యానందము**

**4. తురీయము - ఆత్మచైతన్యము**

**3. తృతీయ తలము - బౌద్ధికక్షేత్రము**

**2. ద్వితీయ తలము - మానసికక్షేత్రము**

**1. ప్రథమ తలము - భౌతికక్షేత్రము**

**అ. పరిజ్ఞాస**

అ

## పరిజ్ఞాస

1. ధర్మరాజు శాంతి ధర్మముల స్థాపింపచేసి
నిర్వహణశాస్త్ర ఆచరణమ్ము వలన
పరిపాలన విధులు చక్కగ యైన యంత
మహాత్ముడు పార్థుడు ఆనందమందె.

2. తన గురువు మరియు భగవంతుడైన
శ్రీకృష్ణ కేశవు మదిలోన దలచి
భక్తి గౌరవములతో చైతన్యమంది
ద్రౌపదితో గూడి ద్వారకకు చేరి

3. రుక్మిణీ సత్యలతోడ పరివేష్ఠించి యుండి
చిరునవ్వుతో వెలుగు మాధవుని చూచి
ప్రణామము లిడి ధన్యవాదములు చెప్ప
హరి వారల నిద్దర చెంత కూర్చుండచేసి

4. నిర్వహణ పరిపాలన గూర్చి పరిప్రశ్న చేసి
భుజములు తట్టుచు ప్రేమతో నిట్టు లనియె
ధనంజయ చాల ధన్యుడవు నీవు
నిర్వహణశాస్త్ర బోధ సఫలమయ్యె

5. ఆ నిర్వహణ శాస్త్రమ్ము గూర్చి
ఆనాటి మన సంభాషణమ్ము గూర్చి
సర్వమ్ము వివరించి విశదీకరించి
ద్రౌపది రుక్మిణి సత్యలకు చెప్పు మిపుడు

6. సవ్యసాచి సంతసించి సరిగ నపుడు
త్రిగుణములగూర్చి నీతులను గూర్చి
గుణనీతి సంధానవిధము గూర్చి
గుణాతీతుని గూర్చి సర్వమ్ము జెప్పె.

7. పద్మలోచనుడు పార్థుని మెచ్చుకొనియె
రుక్మిణీసత్యలు చాల సంతసించ
ద్రౌపది విజయుని ప్రతిభ నేర్పు చూచి
ఆనందమంది ఉప్పొంగిపోయె

8. ఆనాటి రాత్రి తన సౌధమ్ము నందు
తన స్వామి తనతోడ చేరియుండి
సరస సల్లాపములు ప్రేమతో చేయ
సమయస్ఫూర్తిమతి సత్య ఇట్టు లనియె.

**ఇది పరిజ్ఞాస**

I

# ప్రథమ తలము

# భౌతికక్షేత్రము

## శ్రీఆత్మనిర్వహణగీత

వ.	*లలితాంగి సత్య ప్రాణప్రియుడైన పద్మనయనునితో నిట్లనియె.*

**1.	దయామూర్తీ మాధవ! ప్రేమమూర్తీ గిరిధర!**
**గుణాతీతుడు తా వర్తిల్లు నెట్లు**
**తన్ను తానె యతడు గమనించు టెట్లు**
**స్వయం నిర్వహకుడు అతడు యగును నెట్లు.**

**2.	నీతి కద్దరి గుణము కావల**
**గుణాతీతుడు చరించు నెట్లు**
**నీటిపై తేలెడు పరమహంస**
**ఆకసంబున విహరించు నెట్లు.**

**3.	క్షేత్రజ్ఞుడెట్లు క్షేత్రంబు నెట్లు**
**క్షేత్రనిర్వహణ మరియగును నెట్లు**
**గుణాతీతుడు తన యందున**
**పరబ్రహ్మమును చెందు నెట్లు.**

4.	సంశయము లట్లు నాకు కలిగె
నీవె చూడ పరమ గురువు
కరుణాకరుడ వగుచు నీవు
సమాధానము చెప్పు మిపుడు.

వ.	***సమయస్ఫూర్తి సత్యకు సమయాతీతుడు స్వామి ఇట్లనియె.***

5.	మేలు మేలు పద్మనయనా!
యెంత మేలు నీ యోచనా
అతీతమైన ప్రశ్నలు
అడిగినావే సుందరీ!

6. రహస్యమైన ఈ మాటలు
దేవతలు గూడ తెలియరు
నీవె ప్రాణప్రియవు నాకు గావున
తెలిపెదను నీకిప్పుడు.

7. మేలు మార్గము యోగము
సరియైనదే తగు మార్గము
ఆత్మనిర్వహణ సరి మార్గము
ఉత్తమోత్తమమీ యోగము.

8. మనిషి యందున యుండును
వ్యక్తిత్వములు నాలుగు
బాలుడుండు, యువకుడుండు,
ప్రౌఢుడుండు మరి వృద్ధుడుండు.

9. క్షేత్రములు గూడ నాలుగు
భౌతికమ్ము, మానసమ్ము,
బౌద్ధికమ్ము, ఆత్మికమ్ము
నాల్గురీతులు నిత్యముండు.

10. భౌతికమ్మది తామసమ్ము,
మాసమ్ము రాజసమ్ము,
బౌద్ధికమ్మది సాత్వికమ్ము,
తురీయమ్మది ఆత్మికమ్ము.

11. ప్రవర్తనములు గూడ నాలుగు
చేయునది యది కార్యము
అనిపించునది భావము
యోచించునది చింతన
లోనుండునది చేతన.

12. మనిషి చరించు నప్పుడు
నాల్గింటిని చూడడు
ఒకటి రెండు మూడుయో
సమగ్రమ్ముగ నాల్గెప్పుడో?

13. కనిపించినట్లు తరచుగ
అనిపించినట్లు కొంతనే
యోచించినట్లు కొంచమే
వాస్తవముగ అరుదుగ
మనిషి స్పందించు చుండును.

14. వాస్తవము కప్పబడును
తరచుగ దృశ్యముల వలన
కొంతవరకు భావముల వలన
ఏ కొంచమో యోచనల వలన.

15. దృశ్యముల వెనుకన
భావముల కావల
యోచనల మీదన
వాస్తవము యుండును.

16. భౌతికముల వెనుకన
మానసమున కావల
బౌద్ధికము మీదన
అతీతము వెలుగును.

**వ. మహదానందము చెందుచున్న మానిని మహోమాన్యున కిట్లనియె.**

17. స్వామి! భౌతిక క్షేత్రమ్ము ఏమి?
మరి ఈ క్షేత్ర నిర్వహణమ్ము యెట్లు
అందు ఏమి యగుచునుండు, జరుగుచుండు
సరిగ ఈ క్షేత్రమును దాటు టెట్లు?

## భౌతికక్షేత్రము

**వ. మందహాసముతో మాధవుడు మానవతికి ఇట్లనియె.**

18. హృదయేశ్వరి! భౌతిక క్షేత్రము గూర్చి తెలియు
భౌతిక క్షేత్రముననె భూతములు చరించుచుండు,
కలుగుచుండు, యుండుచుండు, నడచుచుండు
కర్మలు క్రియ లన్నియు భౌతికమున నగుచుచుండు.

19. శబ్ద స్పర్శ రూప రస గంధములు నైదు
భౌతి కాకాశ క్షేత్రమున కలుగుచుండు
పంచకర్మేంద్రియములు జ్ఞానేంద్రియములు యన్ని
భౌతిక క్షేత్రమునందు చరించుచుండు.

20. మనిషి జాగృదవస్థనందు యుండు నపుడు
భౌతికాకాశమె ఆధారమగును
దేహము ఇంద్రియములు ఐదుకూడ
భౌతికమని ప్రియ! తెలియు మిపుడు.

21. భౌతికమ్ము త్రిగుణమయము
మూడువైపులు మూడుగుణములు
ముందు వెనుకలు తమోగుణము
కుడియెడమలు రజోగుణము
క్రిందుమీదులు సత్త్వగుణము.

22. ముందువెనుకలు స్వీకరించుము
కుడియెడమలు భరించుకొనుము
క్రిందుమీదులు ఒప్పుకొనుము
త్రిగుణముల ననుభవించుము.

23. ముందువెనుకలు నడచుచుండి
కుడియెడమల జరుగుచుండి
క్రిందుమీదు లెక్కి దిగుచునుండి
జీవి జీవితము జరుపుచుండు.

24. మూడు దిశలు మూడు దశలు
మూడు వైపులు మూడు కొలతలు
పుట్టి మెట్టి గిట్టి పోవుట
భౌతి కాకాశంపు మూడు గుణములు.

25. కదలిక, శక్తియు, ద్రవ్యభారము
వేగము మరి వేగవృద్ధి
చర్య మరి ప్రతిచర్యగూడ
భౌతిక క్షేత్ర లక్షణమ్ములు
పదార్థముల కగుచు నుండు.

26. కదలిక శక్తియు ద్రవ్యభారము
వేగము మరియు వేగవృద్ధి
చర్య మరి ప్రతిచర్య గూడ
పనుల యందు పథకమ్ము లందు,

27. ఉద్యమములందు క్రియల యందు
ఉద్యోగములు చేత లందు
నడకలందు గూడ యుండు
మానవ క్రియ లన్నింటియందు.

28. సత్యా! వినుము సత్యమ్ము నిపుడు
మానవ కార్యములన్నింటి యందు
మూడు ధర్మములు వర్తిల్లుచుండు
భౌతిక క్షేత్రమ్ము నందు తెలియు.

29. శక్తి నుపయోగించి నపుడు
కార్యము లవి జరుగుచుండు
వేగవృద్ధిని అందుకొనును
శక్తి ప్రయోగము లేని యపుడు
ఉన్నదున్న ట్లాగి యుండు.

30. శక్తి ప్రకారము కార్యముల యొక్క
వేగవృద్ధి యందుచుండు
ఎక్కువ శక్తి ఉపయోగించిన ప్పుడు
ఎక్కువ వేగముగ పను లగుచునుండు.

31. ప్రతి యొక్క చర్య కెపుడు
ప్రతిచర్య కలుగుచుండు
చర్య ప్రతిచర్య లెపుడు
వెంటవెంటనె సంభవించు.

**వ.** ***నవవిచారధార విని చైతన్యముతో వెలుగుచు నళినీనయన లలితభాషణములతో నయముగ నాథున కిట్లనియె.***

32. బాగు బాగు వాసుదేవ!
చాల బాగుగ చెప్పినావు
భౌతిక క్షేత్రమ్ము నందు
కార్య సాఫల్య మెట్టుల.

33. ముందువెనుకల కుడియెడమల
క్రిందుమీదుల కదలికలకు
సహకార మెట్టుల
సరి సార్థకమ్ము యెట్టుల.

**వ.** ***ప్రియతమ ప్రశ్నలకు ప్రభువు ప్రేమతో నిట్టు లనియె.***

34. సాధు! సాధు! స్నేహశీలీ!
శ్రద్ధతో వినుచుంటివి
బుద్ధితో కనుచుంటివి
సావధానముగ తెలియు మిపుడు.

35. మూడు కొలతల కన్న మించి
నాల్గవ కొలత కలదు యొకటి
భౌతికక్షేత్రమ్ము నందు
త్రిగుణాతీతమ్ము యగుచు

36. అదియె సర్వోత్తమమ్ము
అదియె చూడ పరమ పరము
అదియె ప్రభువు అదియె విభువు
భౌతికక్షేత్రమ్ము నందు.

37. సమయమే తురీయమ్ము
సమయమే నాల్గవది చూడ
సమయాధీనమై జరుగుచుండు
భౌతికమున కార్యములన్ని గూడ.

38. సంఘటనలు జరుగుచుండు
ఒక ప్రదేశ మందు దిశల యందు
మూడు కొలతలలోనె గాక
ఒక సమయ మందు గూడ చూడ.

39. మనిషి కార్యములు ముందు జరుపు
తన సమయమిచ్చి ధ్యానమిచ్చి
సమయమే అది శక్తి చూడ
వేగవృద్ధి కూడ యిచ్చు.

40. భౌతికక్షేత్రమ్ము నందు
ఉద్యమముల నిర్వహణ యందు
కార్యఫలములు చెందుకొరకు
సమయమే మరి కీలకమ్ము.

41. సమయ మిచ్చిన యప్పుడు
కార్యధ్యాన మగుచునుండు
సమయమే సాఫల్యమిచ్చు
సమయమే సార్థకమ్ము నిచ్చు.

42. సమయముననె భూతములు చరించుచుండు
కలుగుచుండు యుండుచుండు నడచుచుండు
కర్మలు క్రియలు అన్ని గూడ యగుచునుండు
సమయప్రకారము భౌతిక జగమునందు.

43. భౌతిక జగమొక వృత్తమైన
సమయమే వ్యాసము
భౌతిక జగమొక పద్మమైన
లాలిత్యమే సమయము.

44. సమయపాలన చేయుము
సరి నిర్వహణ చేయుము
సమయమును సరి తెలియుము
సర్వాంతర్యామి అది చూడుము.

***వ. సంభ్రమాశ్చర్యములతో లలితపద్మముఖి సత్య జగద్వ్యాస స్వరూపుడైన పరమ నారాయణునితో నిట్లనియె.***

45. ధన్యురాలను ప్రియసఖా!
ధన్యురాలను గురువరా!
సమయమే యది సర్వము
నీ స్వరూపమే అది చూడను.

46. పదార్థములు జరుగును
సమయ ప్రకారము
కలిగి యుండి ముగియుచుండు
భౌతిక జగమునందు.

47. మరి కార్యములు యెట్టుల
ఉద్యమములు యెట్టుల
సమయ ప్రభావ మెట్టుల
సమయ సాక్షాత్కార మెట్టుల.

48. కరుణించి తెలుపుమ
ప్రేమతోన చెప్పుమ
నీ చిరునవ్వే సమయము
విశ్వమంత వెలుగును.

**వ. *సుజన సుగుణ సౌమ్యయైన సత్యతో సర్వతోముఖు డిట్లనియె.***

49. సత్య! చాల సంతోషము
ఎంత వెలుగో నీ ముఖము
నా చిరునవ్వే సమయమైన
నీ వెలుగే విశ్వము.

50. భౌతిక క్షేత్రమ్ము సమయమ్ము వలన
సరిగ సాఫల్యము సార్థ మగుచునుండు
మూడు ధర్మములు సమయమ్ము తోడ
సమన్వయము సక్రమము యగుచునుండు.

51. కార్యములు యవి సరిగ జరుగుచుండు
వేగవృద్ధిని చక్కగ యందుకొనును
సమయోచితముగ శక్తి ప్రయోగించ
సమయమున పనులు ప్రారంభమ్ము చేసి.

52. సమయ ప్రకారము ముందుకు నడచుచుండ
సమయ ప్రకారము సమాప్తము చేసినంత
యోగ్య సమయమున కార్యములు పూర్తియగుచు
సర్వతోముఖ సమ్మతమై సాఫల్యమగును.

53. ఉద్యమములు పెద్దవిగ యున్న యపుడు
ఎక్కువ శక్తిని ప్రయోగించవలసి యుండు
ఎక్కువగ తగు సమయ మిచ్చి నపుడు
ఎక్కువ శక్తి ఉద్యమమునకు లభించుచుండు.

54. సరి సమయమందు సరిచోటులందు
సరిగ సమయశక్తి సంధానించినంత
ఎంత గొప్పపనియైన సులభమగును
సరిగ వేగము వేగవృద్ధి నందుకొనును.

55. ఏ మాత్రము సమయ నష్టము కాక యుండి
శక్తి నష్టము కూడ కాక యుండి
అధిక ఉత్కృష్టత కలుగు చుండి
శ్రీ విజయము భూతి యగుచు నుండు
ధృవానీతి స్థాపించబడును.

56. ప్రతి యొక్క చర్యకెపుడు
ప్రతిచర్య కలుగుచుండు
ప్రతిసారి సమయము సరిగ యుండ
ప్రతిచర్య చర్యతో సహకరించు.

57. సమయ సంపన్న మట్లైన యంత
చర్య ప్రతిచర్యలు రెండు గూడ
సంపూర్ణ సమన్వయ మందుచుండి
సమయ సమయమునకు జయ మందుచుండు.

58. అందువలన నిర్వాహక నాయకుండు
సరియైన సమయ మివ్వవలెను
సమయ ప్రకారము సత్కర్మలన్ని
ప్రారంభించి పరిసమాప్తి చేయవలెను.

59. పనుల ప్రమాణము ప్రకారము
సమయ ప్రమాణము యుంచుట
సమయ శక్తి సరిగ నియోగించుట
సద్ నిర్వాహకునికి ధర్మము.

60. సమయస్ఫూర్తి సమయ విలువ
సమయంపు విలువ అవశ్యము
సమయానుశాసనము వలన
సమగ్రముగ పనులగుచుండు.

61. సమయ ఫలమే సహకారము
సమయ పాలన యోగము
సమయ స్ఫూర్తి లాభము
సమయమే సరి సర్వము.

62. సమయ నష్టము చేయకున్న
సమయ క్షేపము జరుగకున్న
సమయము వ్యర్థము చేయకున్న
సమయమెంతో కలసి వచ్చును.

63. సమయము చేత నుంచవలయు
సమయ ముపయోగించవలయు
సమయమే మూలధనము
సమయమే కాపాడుచుండు.

64. ముందువెనుకలు కుడియెడమలు
క్రిందుమీదులు మూవేళ్ళ యైన
సమయమొక అంగుష్ఠము
సదస్యులకు నాయకుండు.

65. సమయము నాయకుండు
సమయము సదస్యుండు
నాలుగు దిశల కొలతలందు
సమయమే ప్రభువు విభువు.

66. కార్యములు యగుచు నుండు
శక్తి వలన లక్ష్యమ్ము వలన
శక్తి మరి దాని దిశయు కూడ
లక్ష్యము వైపు యున్న యంత
కార్య రూప మగుచు నుండు.

67. సమయమే అది శక్తి చూడ
విధానమే చైతన్యము గూడ
కార్య విధము మరియు సమయము
శివశక్తుల జోడు చూడ.

68. భౌతిక క్షేత్రమ్ము నందు
సమయ పాలన చేసినంత
యోగదానము లగుచునుండు
వికాసము వెలుగుచుండు.

69. ఆత్మనిర్వహణ యోగమందు
సరిగ సమయము పాటించుచుండి
సమయస్ఫూర్తితోడ నీవు
భౌతికక్షేత్ర స్వామిని కమ్ము.

70. ప్రతివ్యక్తికి సమయమ్ము వచ్చు
నీ సమయము వచ్చినపుడు
విలువయైన కార్యములు చేసి
సువర్ణ సమయముగ మార్చివేయుము.

71. సమయము లేదని అనకు మెపుడు
నీవు స్వయముగ యున్న యపుడు
సమయముండు నీ చేతియందు
సర్వమును నీ చేత యుండు.

72. సమయమును చేతబట్టి
భౌతికక్షేత్రజ్ఞత్వ మంది
సర్వమున సామ్రాజ్ఞి యగుచు
సత్య! నీవు వెలుగుచుండు.

73. వేళయందు అన్ని పుట్టు
సమయమందు అన్ని మెట్టు
కాలమందు అన్ని గిట్టు
వేళ సమయ కాలముల లోకటి గుట్టు.

74. భూతము వర్తమానము
భవిష్యత్తు గూడను
సమయమే తెలియుము
అట్లు సమయమే బ్రహ్మము
సరిగ సమయమే దైవము.

75. భౌతికమును దాటివేసి
తామసమును దాటివేయు
శక్తి నీవు శివుడు నీవు
శివశక్తియే నీవు సత్యా!

ఇట్లు ప్రథమ తలము
భౌతిక క్షేత్రము సంపన్నము.

II

# ద్వితీయ తలము

# మానసికక్షేత్రము

## శ్రీఆత్మనిర్వహణగీత

**వ. సమయజ్ఞాన శక్తి నందిన సతి పరమజ్ఞానియైన పతి కిట్లనియె.**

1. ధన్యురాలను కేశవా!
సమయశక్తి నందితి
మానసికము గూర్చి మాధవా!
వివరముగ చెప్పవా!?

**వ. అత్యంత భక్తితో వినుచున్న భామకు ప్రేమమూర్తియైన పంకజాక్షు డిట్లనియె.**

2. సత్యా! నీ భక్తికి మెచ్చితి
అనురాగము హెచ్చెను
మానసికము గూర్చి చెప్పెద
మనసు పెట్టి వినెదవా?

3. భౌతికక్షేత్రమ్ము కన్న
మానసికమ్ము మిన్న
భౌతికక్షేత్రమ్ము యొక్క
మానసికము ప్రభువు.

4. మానసక్షేత్ర ప్రభావము
భౌతికక్షేత్రము పైన యుండు
మానసక్షేత్ర ప్రకారము
భౌతికక్షేత్రము నడచుచుండు.

5. భౌతికక్షేత్రమ్మునందు
వేగము ప్రధానము
మానసక్షేత్రము నందు
ఉద్వేగము ప్రధానము.

6. భౌతి కాకాశమ్ము చూడ
మానసి కాకాశమ్ము యొక్క
బాహ్యరూపము అరసి తెలియ
భౌతికమ్ము లోన యుండు మానసమ్ము.

7. కదలిక శక్తియు మరియు వేగవృద్ధి
చర్య మరి ప్రతిచర్యకూడ
భౌతిక క్షేత్ర లక్షణమ్ములు
పదార్థముల కగుచునుండు.

8. స్పందన శక్తియు, ఒత్తిడి
ఉద్వేగము, ఉద్వేగవృద్ధి
స్పందన మరి ప్రతిస్పందన
మానసికక్షేత్ర లక్షణమ్ములు
భావముల కగుచు నుండు.

9. భావముల వల్లన
చర్యలు యగుచు నుండు
ప్రతిభావముల వల్లన
ప్రతిచర్యలు యగుచు నుండు

10. మానసికము నందలి
కలుగు ఒత్తిడి వల్లనే
భౌతికము నందలి
చర్యల శక్తి పెరుగును.

11. మానసికము నందలి
భావ భారము వల్లనే
భౌతికము నందలి
చర్య భారము పెరుగును.

12. భౌతికక్షేత్రమ్ము నందు
ఫలితములు ముఖ్యము
మానసక్షేత్రమ్ము నందు
సంబంధములు ముఖ్యము.

13. సంబంధముల యొక్క
మార్పు వృద్ధి వల్లనే
కార్యముల చేతల
వేగవృద్ధి మారును.

*వ. సంతోషించి సాత్రాజితి ఇట్లనియెను.*

14. అద్భుతమీ సంబంధము
భౌతిక మరియు మానస
క్షేత్రముల యొక్క
అనుబంధము అద్భుతము.

15. మరి మానసక్షేత్రమ్మునందు
మానవ సంబంధమ్ము లందు
ధర్మము లేవి చెప్పుమ
మర్మము లేవి తెలుపుమ.

*వ. సత్యకు సత్యాపతి ఇట్టులనియె.*

16. చాల బాగు చంద్రముఖీ!
మనసు పెట్టి విన్నావు
మంచి ప్రశ్న వేసినావు
ధర్మముల గూర్చి అడిగినావు.

17. మానసక్షేత్రమ్ము నందు
మూడు ధర్మములున్నవి
మానవ సంబంధమ్ము లందు
అవి వర్తిల్లుచుండు నెపుడు.

18. సంబంధములు మారుచుండు
మార్పు వృద్ధిని అందుకొనును
శక్తి నుపయోగించి నప్పుడు
శక్తి ప్రయోగము లేని యపుడు
ఉన్నదున్నట్లాగి యుండు.

19. శక్తి ప్రకారము సంబంధములు
మార్పు వృద్ధిని యగుచు నుండు
ఎక్కువ శక్తి నుపయోగించిన
ఎక్కువ మార్పు యగుచు నుండు.

20. సూక్ష్మ మొకటి తెలిసి కొనుము
సంబంధములందు మార్పు
పూర్వ స్మృతుల భారమునకు
విలోమముగ యుండును.

21. ప్రతియొక్క భావముకు
ప్రతిభావము కలుగుచుండు
భావమ్ము ప్రతిభావమ్ము లెపుడు
వెంట వెంటనె ఉద్భవిల్లు.

22. ఈ మూడు ధర్మములు
మానసక్షేత్రమ్ము నందు
ఆ మూడు ధర్మములు
భౌతికక్షేత్రమ్ము నందు.

23. ఆ మూడు ఈ మూడు
ముడిపడి ఉన్నవమ్మ
మన ఇద్దరి ముడివలెనె
చిరప్రభావముతో నుండు.

వ. ***సత్యాదేవి తన ముఖమొక వెలుగు వెలుగ ఆనందముగ నిట్టులనియె.***

24. విడుపులేని ముడి మనది
ఈ రెండు క్షేత్రముల
ముడి యెట్లో చెప్పుమ
చిర మెట్లో చెప్పుమ.

వ. ***ఆనందవతికి పరమానంద స్వరూపు డిట్లనియె.***

25. మానస క్షేత్రమ్ము యొక్క
భౌతిక క్షేత్రమ్ము చూడ
ప్రాకట్యము తెలియు
లోనిది బయట పడుచునుండు.

26. భౌతికక్షేత్రమ్ము నందు
కనిపించు ఫలితములు
మానసక్షేత్రమ్ము నందు
కనిపించని బంధములు.

27. కనిపించు ఫలితములు
కన్నులు చూచుచుండు
కనిపించని బంధములు
మనసే చూచుచుండు.

28. "నేను" "నాదను" ముద్రలు
మానసమున వేయబడును
లోన యుండు ముద్రలు
చేయించు చేతలు.

29. హృదయేశ్వరి! మానసక్షేత్రమ్ము గూర్చి తెలియు
మానసక్షేత్రమున భావములు చరించుచుండు
కలుగుచుండు యుండుచుండు మారుచుండు
ఇష్టానిష్టములు మానసమున నగుచునుండు.

30. శబ్ద స్పర్శ రూప రస గంధములు నైదు
మానసమున అనుభూతి యగును
పంచజ్ఞానేంద్రియముల స్పందనలు
మానసమున నాట్యమ్ము చేయు.

31. మనిషి స్వప్నావస్థ యందు యుండునపుడు
మాన సికాకాశమె ఆధారమగును
మనసు జ్ఞానేంద్రియము లైదు కూడ
మానసమని ప్రియ! తెలియు మిపుడు.

32. అగుపించును భౌతికమున
అనిపించును మానసమున
దేహము నందగుపించును
మనసు నందనిపించును.

33. సృజనాత్మకము మానసము
కళాత్మకము మానసము
కళా కౌశల్య మంత కూడ
మనసులోన పుట్టుచుండు
మనసునే మురిపించుచుండు.

34. అహంకారమున కాలవాలము
మనసే, మానిని! తెలిసికొనుము
మమకారము మమతలన్ని
మానసమున కంటి యుండు.

35. స్వప్నము లవి మానసమ్మ
కలలన్నీ మనసులోన
కలుగుచుండు పెరుగుచుండు
కలవరము పెట్టుచుండు.

36. మంచి కలలు సుఖమునిచ్చు
చెడు కలలు దు:ఖమిచ్చు
పగటి కలలు కష్టమిచ్చు
పగటి కలలు కనవద్దు.

37. కోరికలు మానసము
కోరికలు శుద్ధమైన
మనిషియే శుద్ధియగును
శుభమునే కోరుకొనుము.

38. భావములు మానసము
ఉద్వేగము మానసము
భావశుద్ధి నీవు యుంచి
ఉద్వేగము నాపుము.

***వ. ఉద్వేగము నాపి సత్యారాణి మందమందముగా నిట్లనెను.***

39. ఆగు మాగుము మోహనా!
వేగమును కొంచె మాపుమా
నీదు మాటలు సూక్ష్మము
కాదు సులభగ్రాహ్యము.

40. ఈ జ్ఞానధార వల్ల
భావములు ఉప్పతిల్లె
ఈ అమృతధార వల్ల
ఆనందము విలసిల్లె.

41. మాట యొక్కటి చెప్పుము
భౌతికక్షేత్రమ్ము నందు
త్రిగుణములు ఉండెనా
మూడు వైపులు ముందువెనుకలు యుండెనా.

42. ఈ మానసికక్షేత్ర మందు
త్రిగుణములు యుండుగా
మూడు కొలతలు యుండుగా
మూడు వైపులు యుండుగా
ముందువెనుకలు యుండుగా.

**వ. సత్యాసతి మేధాకాంతికి సత్యాపతి సంతసించి మురిసి ఇట్లనియెను.**

43. ఓహొహో కమలనయనా!
ఎంత లలితమీ వాక్యము
ఉద్వేగ రహితము
సంతృప్తి సహితము.

44. మానసక్షేత్రమ్ము నందు
త్రిగుణములు యున్నవి
మూడు కొలతలు యున్నవి
మూడు వైపులు యున్నవి
ముందు వెనుకలు యున్నవి
ఆ మూడింటితో ఈ మూడు
ముడిపడి యున్నవి.

45. ఆశ నిరాశలు ముందువెనుకలు
ఇష్టానిష్టములు కుడియెడమలు
పొంగు కుంగులు మీదుకిందులు
మూటి మూటి ముడులు యట్లు.

**వ. ఇక మూడు కొలతలు చూడుము.**

46. ఆశయున్న ముందడుగు
నిరాశ తోన వెనుకడుగు
ఇష్టమున్న కుడి వైపు
అనిష్టమున్న ఎడి వైపు
పొంగినపుడు పై మెట్టు
కుంగినపుడు కింది మెట్టు
ముడియుండును ఈవిధముగ
చిరముండును ఈ రీతిగ.

47. మరియొక్క మాట వినుము
స్పర్ధలకు స్నేహమునకు
సుఖదు:ఖ భావనకు
మానసమే ఆధారము.

**వ. పరమపురుషుని ప్రజ్ఞానమునకు పారిజాతముఖి సత్య ప్రమోమంది ఇట్లనియె.**

48. కృష్ణ! మానసికము చెప్పుచు
శక్తి ప్రకారము సంబంధమ్ముల
మార్పు వృద్ధి యగుచుండు నని
చెప్పితివి గాద నీవపుడు.

49. ఆ భౌతిక మందున
సమయము శక్తి యైన
ఈ మానసమందున
శక్తిరూపము చూపుమా.

50. భౌతిక మందున
మూడు కొలతల కన్న మించి
నాల్గవ కొలత యుండెను
త్రిగుణాతీతమ్ము యగుచు.

51. ఆ భౌతిక మందున
నాల్గవ కొలత సమయము
ఈ మానసమున
నాల్గవ కొలత యెట్టుల.

**వ. పద్మముఖి ప్రశ్నకు లాలిత్యమూర్తి యైన ప్రభువు ప్రసన్నముఖుడై ఇట్లనెను.**

52. మూడు కొలతల కన్న మించి
నాల్గవ కొలత కలదు యొకటి
మానసికక్షేత్రమ్ము నందు
త్రిగుణాతీతమ్ము యగుచు.

53. అదియె సర్వోత్తమమ్ము
అదియె చూడ పరమపరము
అదియె ప్రభువు అదియె విభువు
మానసక్షేత్రమ్ము నందు.

54. ప్రేమయే తురీయమ్ము
ప్రేమయే నాల్గవది చూడ
ప్రేమాధీనమై సంభవించు
మానసమున భావములన్ని కూడ.

55. ఆ భౌతికమందున
సమయము శక్తి యైన
ఈ మానసమందున
ప్రేమ శక్తిని చూడుము.

56. మానస ఆకాశమునందు
ప్రేమయే తురీయమ్ము
నాలగవ కొలత చూడ
మూడింటి దాటియుండు.

57. ప్రేమ వైశ్విక భావనమ్ము
ప్రేమ యనగ స్నేహ మదియ
ప్రేమ మనుజుల దరికి చేయు
ప్రేమ ఐక్యము చేయుచుండు.

58. ప్రేమ యున్న కరుణ యుండు
దాక్షిణ్య ముండు దయయు యుండు
సేవయుండు సద్భావ ముండు
ఆర్ద్రత హృదయము నిండి యుండు.

59. ప్రేమ తోడ గాయములు మాను
ప్రేమ తోడ వైరములు మాయు
ప్రేమయే ఔషధమ్ము చూడ
ప్రేమయే అమృతమ్ము చూడ.

60. ఇష్టానిష్టమ్ముల కన్న
ప్రేమ చూడ చాల మిన్న
ప్రేమ యనగ క్షమాగుణము
ప్రేమ యనగ సమర్పణమ్ము.

61. సత్య! సమయమున కన్న
ప్రేమ చూడ ఎంతో మిన్న
ప్రేమ యున్న యప్పుడు
సమయ మిత్తురు అందరు.

62. ప్రేమ యున్న పనులపైననె
నీవు సమయ మిత్తు కాద సత్య!
ఎంత సమయము నాకు నిత్తువు
అనంతమైన ప్రేమ వలన.

వ. ***వీనులవిందుగా వినుచున్న వనితామణి వెంటనే వనజాక్షున కిట్లనియె.***

63. దొరికినావు దొంగ నీవు
నాకు పూర్తి సమయ మివ్వవు
అటునిటు పోవుచుండెదవు
పూర్తి ప్రేమ నాపైన లేదు గాద కృష్ణ! నీకు.

**వ. పట్టుబడిన పరమపురుషుడు ముఖ మెర్రబడి ఇట్టులనియె.**

64. ఎంత జాణవె భామ నీవు
అష్టభార్యల సమయమంత
నీకే అంకితమయ్యె గాద
అత్యంత ప్రేమ నీయందు నాకు గాద.

65. ఎంత సమయమని చూడవలదు
ఎట్లు నిచ్చెనని చూడవలయు
నా సమయమంతా నీదె చూడు
తలచుకొమ్ము వచ్చి చేరెద.

66. ప్రేమ తరంగములు ప్రవహించి నప్పుడు
ప్రేమ బుద్ధిన స్ఫూర్తి యగుచు
సమయాతీతమ్ము యగును
ప్రేమాతీత సామీప్యమగును.

67. సమయ మున్న లేక యున్న
ప్రేమ ప్రకటన లేకున్న యున్న
ప్రేమభావము చిరము నుండి
ప్రేమాతీత స్ఫూర్తి యగును.

68. అదియె సర్వోత్తమమ్ము
అదియె చూడ పరమ పరము
అదియె ప్రభువు అదియె విభువు
మానసక్షేత్రమ్ము నందు.

*వ. ప్రేమప్రవాహ ధాటికి ఉప్పొంగిపోయి నిగ్రహించుకొని ప్రేమమూర్తి సత్య పరమ ప్రేమ స్వరూపుని కిట్టులనియె.*

69. సంతోషము ప్రియసఖా!
ధన్యవాదము మాధవా!
ప్రేమయే అది సర్వము
నీ స్వరూపమె అది చూడను.

70. భావములు చరించును
ప్రేమ ప్రకారము
కలిగి యుండి కలిసి పోయి
మానస జగము నందు.

71. మరి సంబంధము లెట్టుల
అనుబంధము లెట్టుల
ప్రేమ ప్రభావ మెట్టుల
ప్రేమ సాక్షాత్కార మెట్టుల.

72. ప్రేమ వలన మూడు ధర్మములు
పరిణమించు నెట్టుల
భావముల మార్పు లెట్టుల
మార్పు వృద్ధి యెట్టుల

73. కరుణించి తెలుపుమ
ప్రేమతోన చెప్పుమ
నీ మందహాసమె ప్రేమగా
విశ్వమంత వసంతము.

*వ. మహదానందముతో మందస్మితుడై మాధవుడు మాన్యవతికి ప్రేమతోనిట్లనియె.*

74. ప్రేమ యది యొక ఆత్మశక్తి
సంబంధములు మెరుగు చేయు
ప్రేమ ఆశాభావ మిచ్చు
సకారాత్మక పురోగమన మిచ్చు.

75. ప్రేమ వలన చాల సద్భావ వృద్ధి యగును
పూర్వ స్మృతుల నకారాత్మక
భావ భారము తగ్గిపోవు
ప్రేమ ప్రవాహము సద్భావ సరిత చూడు.

76. ప్రేమ భావము పొంగి నపుడు
సమాధానము మెరయు చుండు
ప్రతియొక్క స్పందనకు యెపుడు
ప్రతిస్పందన తోడు యగును.

77. ప్రేమ భాషాతీతమ్ము చూడ
ప్రేమ శుద్ధ భావమదియ
కార్యసిద్ధి మార్గ మదియ
సర్వ సమైక్య రూప మదియ.

78. ప్రేమ యన భయము లేదు
ప్రేమ అనగ పంచుకొనుట
ప్రేమ పాలించు పోషించు కూడ
ప్రేమ జీవ స్వభావమ్ము చూడ.

79. ప్రేమ చూడ నాల్గు తీర్లు
తల్లి ప్రేమ తండ్రి ప్రేమ
గురువు ప్రేమ తాత ప్రేమ
నీవు నాల్గు తీర్ల పంచుకొనుము.

80. తల్లి ప్రేమ యది శుద్ధ ప్రేమ
భయము తీర్చుచుండును
ప్రాణమిచ్చి కాపాడుచుండు
పాలించి పోషించుచుండు.

81. తండ్రి ప్రేమ ధైర్యమిచ్చు
ఆధారమిచ్చు అండ ఇచ్చు
ముందు నడచుటకు ప్రోత్సాహమిచ్చు
జీవితమున ఎగురుట నేర్పుచుండు.

82. గురువు ప్రేమ నేర్పు నిచ్చు
విద్య నిచ్చు వికాసమ్ము నిచ్చు
వినయ మిచ్చు వివేకమ్ము నిచ్చు
విలువలను నేర్పి పైకి తెచ్చు.

83. తాత ప్రేమ నీతి నిచ్చు
జీవితపు మెలకువల నిచ్చు
కథలలోని తీపి నిచ్చు
అవ్యాజమైన ఆశీస్సు లిచ్చు.

84. సత్యా! తల్లి నీవై తండ్రి నీవై
గురువు నీవై మామ్మ నీవై
జనుల నందరి పాలించవమ్మ
మహామనీషివై వెలుగవమ్మ.

85. నాల్గు తీరుల ప్రేమ నిచ్చి
నాల్గు పాత్రల నిర్వహించి
నాల్గు సంతోషమ్ము లిచ్చి
అమృత స్వరూపిణివి నీవు కమ్మ.

**వ. కేశవుని కాంత సత్య కొంచెము ముఖము చిన్న చేసి కాంతునివైపు కొనకంటితో చూచి ఇట్టులనియె.**

86. మాధవ! బాగుగనె చెప్పినావు
కాని విషయమొక్కటి వదలినావు
నీవు చెప్పినది పూర్తి కాదు
ముఖ్యప్రేమను వదలినావు.

87. నాల్గుతీరుల ప్రేమ చెప్పినావు
నాల్గువేళ్ళు చూపినావు
చేతి యందు ఐదు వేళ్ళు
చూడలేద నీవు కృష్ణ!?
అంగుష్టమును మరచినావ?

88. భార్యాభర్తల ప్రేమ కృష్ణ
శివశక్తుల ప్రేమ కాద?
దాని గూర్చి తెలపలేదు
ఎందుకోయీ దాచినావు?

**వ. సుజన హృదయపతి, సౌజన్యముతో నిట్టులనియె.**

*89.* *చాల బాగ* చెప్పినావు
భార్యాభర్తల ప్రేమ చూడ
అత్యుత్తమ ప్రేమ యదియ
అమర ప్రేమ యదియె గూడ.

90. సావిత్రీ సత్యవంతులు
దమయంతీ నలులు గూడ
సీతమ్మ రామన్నలు
అమరప్రేమ నిలుపలేద!

91. భార్యాభర్తలు సత్య
ఒకరి కొకరు జోడు తోడు
నిత్యమైన తోడు జోడు
ఒకరి కొకరు అండదండ

92. భార్యాభర్తలు జగతిన
శివశక్తుల రూపమే
చైతన్య శక్తులు కలసినంత
సృష్టి కలుగు అందముగ
జగము నడచు ఆనందముగ.

93. కలసి మెలసి పిల్లలకై
ప్రేమ సమర్పింతురు
తమ సర్వము నిత్తురు
తన్మయత్వ మందుదురు

94. వారి ప్రేమయందు చూడు
పూర్ణ సమర్పణ యుండును
పూర్ణ స్వీకార ముండును
సమర్పణా స్వీకారము నిజమైన ప్రేమగాద?!

95. ప్రేమ సంపూర్ణ స్వీకార మదియ
నిస్వార్థ సమర్పణమ్ము
యున్నదున్నట్లు స్వీకరించి
సుధారణకు ప్రోత్సహించుట.

96. వారు స్వస్వామినీ స్వాములు
జీవిత భాగస్వాములు
పరస్పరానందారాములు
ప్రేమ పరంధాములు.

వ. ప్రేమధారకు హృదయము ద్రవించి
శ్రద్ధాపూర్ణురాలై సత్య అర్థపూర్ణముగా
చిరునవ్వుతో వెలుగుచు పూర్ణ స్వరూపుని చూచి ఇట్లనియె

97. ఐదు ప్రేమలు అద్భుతము
మరి అతీతప్రేమ ఏమిటి
దివ్య ప్రేమగూడ అది ఏమిటి

భగవంతుని యందు ప్రేమ ఏమిటి

వ. పరిపూర్ణ స్వరూపుడు పూర్ణ సమర్పణా
స్వరూపిణికి మందహాసముతో అభినందనాభావముతో నిట్లనియె

98. బాగుబాగు ప్రేమరూపిణీ
చాల బాగుగ అడిగినావు
నీ ప్రేమ అతీతము
అదియె చూడ చాల దివ్యము

99. భక్తియే అది అతీతము
భక్తియే మరి దివ్యము
భగవంతుని యందు పరమ ప్రేమ
పరాభక్తియని తెలియుము

**100. భక్తునిపై భగవంతుడు**
**సదా ప్రేమవంతుడు**
**భగవంతునిపై భక్తుడు**
**సదా పరానురక్తుడు**

101. విన్నావా ఓ దేవీ!
నీ భక్తి అతీతము
ఈ అతీత స్థితియందు
భక్తి ప్రేమలు అతీతము

**102. భగవంతుడు భక్తుడు**
**పరస్పర భావయుక్తులు**
**సంతోష స్వరూపులు**
**ప్రేమ భక్తి సారూప్యులు**

**103. తల్లి పిల్ల ప్రేమ భక్తి**
**తండ్రి కొడుకు ప్రేమ భక్తి**
**గురు శిష్యుల ప్రేమ భక్తి**
**తాత కూనల ప్రేమ భక్తి**

**104.** **భగవంతుడు భక్తుల**
**ప్రేమభక్తి అంశములు**
**బహసంతోషకరములు**
**దివ్య స్వరూపములు**

105. సమయపాలన చేయుము
ప్రేమసమర్పణ చేయుము
భౌతిక మానస క్షేత్రమ్ములందు
సామ్రాజ్ఞిగ వెలుగొందుము.

**106.** **ప్రేమ యందు సర్వభావములుదయించుచుండు**
**ప్రేమ యందు సర్వభావములు వర్ధిల్లుచుండు**
**ప్రేమ యందు సర్వభావములు ఐక్యమగును**
**అట్లు ప్రేమయే దైవమ్ము బ్రహ్మమ్ము గూడ.**

107. సమయశక్తి చేతబట్టి
ప్రేమశక్తి హృదిని నిలిపి
భౌతిక సామ్రాజ్ఞివై
మానస మహారాజ్ఞివై
సత్య! నీవు ప్రభవిల్లు.

108. భౌతికమును దాటివేసి
మానసమును దాటివేసి
తామసమును దాటివేసి
రాజసమును దాటివేసి
శివశక్తివి నీవు యగుచు
బ్రహ్మణివి నీవు యగుచు
ఆనంద మందుచుండు
ఆనంద రూపమందు.

ఇట్లు ద్వితీయ తలము.
మానసిక క్షేత్రము సంపన్నము.

III

# తృతీయ తలము

# బౌద్ధికక్షేత్రము

వ. **సమయజ్ఞాన ప్రేమానుభవశక్తుల నందిన సత్య సత్య స్వరూపుడైన స్వామికి యిట్లనియె.**

1. అద్భుతము ప్రియతమా!
చాల నచ్చెను నీదు బోధ
సమయబోధ ప్రేమబోధ
బౌద్ధికము నిక చెప్పుమా!

వ. **మహాబుద్ధిమంతుడు సుమతి సత్యవతికిట్లనియె.**

2. సత్యా! మెచ్చితి నీదు బుద్ధి
నీ తలపు మెరపు వెలిగెను
బౌద్ధికము గూర్చి చెప్పెద
బుద్ధి పెట్టి వినెదవా?

3. భౌతిక క్షేత్రమ్ము కన్న
మానసికము మిన్న
మానస క్షేత్రమ్ము కన్న
బౌద్ధికము చాల మిన్న.

4. భౌతికక్షేత్రమ్ము యొక్క
మానసికము ప్రభువు
మానసికక్షేత్రమ్ము యొక్క
బౌద్ధికము విభువు.

5. భౌతిక మానసికములందు
వేగముండు ఉద్వేగముండు
బౌద్ధిక క్షేత్రమ్మునందు
విచార దృష్టి యుండు చూపు యుండు.

6. బౌద్ధిక క్షేత్రమ్ము చూడ
భౌతిక మానసముల కొరకు
విచార విధానముల యొక్క
చిత్రఫలకము తెలిసి చూడ.

7. విచారముల వల్లనే
అభిప్రాయములు కలుగును.
అభిప్రాయముల వల్లనే
భావములు కలుగును
భావముల వల్లన
చర్యలు యగుచుండును.

8. బౌద్ధికక్షేత్ర ప్రభావము
మానసము పైన యుండు
బౌద్ధికక్షేత్రమును గురించి
మానసము భావించుచుండు.

9. భౌతికక్షేత్రమ్ము తెలియ
మానసక్షేత్రమ్ములోని
అనిపించు భావము యొక్క
అగుపించు దృశ్యము.

10. మానసక్షేత్రమ్ము చూడ
బౌద్ధికక్షేత్రమ్ము లోని
ఆలోచించు తలపు యొక్క
అనిపించు భావము.

11. ఇనుపముక్క భౌతికము
అయస్కాంతము మానసము
అకర్షణక్షేత్రము బౌద్ధికము
ఆకర్షణతో అయస్కాంతము
ఇనుపముక్కను లాగివేయు
ఒకటి కొకటి ఆధారమగును.

12. నీట బాన బౌద్ధికమ్ము
నీరు చూడ మానసము
తరంగములు భౌతికము
ఒకటి కొకటి ఆధారము.

13. తప్పొప్పులు ప్రయోగములు
భౌతిక క్షేత్రమ్ము నందు
స్వప్నములు ప్రయోగములు
మానసక్షేత్రమ్ము నందు.

14. విచారధారలు ప్రయోగములు
బౌద్ధికక్షేత్రమునందు
భవిష్యత్తు చిత్రములు
కల్గించు విచారధారలు.

15. భౌతిక ప్రయోగములు
ఫలితములను మెరుగుచేయు
మానసిక ప్రయోగములు
సంబంధములు మెరుగుచేయు.

16. బౌద్ధిక ప్రయోగములు
యోచనలను మెరుగుచేయు
భవిష్యత్తు చిత్రములు
ఇంక మెరుగు యగుచునుండు.

17. నిశ్చయములు యగుచు నుండు
బౌద్ధికక్షేత్రమ్మునందు
బుద్ధిలోన నిలచినంత
ఒప్పుకొనుట యగుచు నుండు.

18. భౌతికము మానసికము
బౌద్ధికాకాశమ్ము యొక్క
బాహ్యరూపము అరసి తెలియ
ఆ రెంటి లోపల బౌద్ధికమ్మే యుండు.

19. కదలిక శక్తి మరియు వేగవృద్ధి
చర్య మరి ప్రతిచర్య గూడ
భౌతిక క్షేత్ర లక్షణములు
పదార్థముల కగుచు నుండు.

20. స్పందన, శక్తియు, ఒత్తిడి
ఉద్వేగము, ఉద్వేగవృద్ధి
స్పందన మరి ప్రతిస్పందన
మానససిక క్షేత్ర లక్షణములు
భావముల కగుచు నుండు.

21. దృష్టి శక్తి చింతభారము
ఆలోచన ఆలోచనావృద్ధి
యోచన మరి ప్రతియోచన
బౌద్ధిక క్షేత్ర లక్షణములు
విచారముల కగుచునుండు.

22. విచారముల వల్లన
భావములగు చుండును
భావముల వల్లన
చర్యలు యగుచుండును.

23. ప్రతివిచారము వల్లన
ప్రతిభావ మగుచు నుండు
ప్రతిభావము వల్లన
ప్రతిచర్యలు యగుచు నుండు.

24. బౌద్ధికము నందలి
చింత బరువు వల్లనే
మానసికము నందలి
ఒత్తిడి కలుగుచుండును.

25. మానసికము నందలి
కలుగు ఒత్తిడి వల్లనే
భౌతికము నందలి
చర్యలశక్తి పెరుగును.

26. బౌద్ధికము నందలి
విచార భారము వల్లనే
మానసికము నందలి
భావభారము పెరుగును.

27. మానసికము నందలి
భావభారము వల్లనే
భౌతికము నందలి
చర్యభారము పెరుగును.

28. భౌతిక మానసముల యందు
ఫలితములు సంబంధములు
బౌద్ధికక్షేత్రమ్ము నందు
యధార్థములు ముఖ్యము.

29. యదార్థముల యొక్క
మార్పు వృద్ధి వల్లనే
విచారములు యోచనల
వేగవృద్ధి మారును.

## బౌద్ధికక్షేత్రము

*వ.* ***వాసుదేవుని విచారధారకు వికసించి వివేకవతి ఇట్లనియెను.***

30. అద్భుతమీ యధార్థము
భౌతిక మానస బౌద్ధిక
క్షేత్రముల యొక్క
సంబంధ ఫలితము.

31. కృష్ణా! నీ బుద్ధి అద్భుతము
ఆశ్చర్యము నందితిని
ఆనందము నందితిని
ధన్యవాదము లివి నీకు.

32. మరి యీ బౌద్ధికమునందునా
త్రిగుణములు ఏమిటి
మూడు వైపులు ఏమిటి
ముందు వెనుకలు ఏమిటి.

33. భౌతికము మానసములందు
మూడు మూడు యుండెనా
ఆ మూడు మూడులకు
ఈ మూటికి ముడి యేమో తెలుపుమా!

*వ.* ***వివేకవతికి విజ్ఞానధను డిట్లనియె.***

34. నిజమేనే సత్యవతీ!
బౌద్ధిక క్షేత్రమందు గూడ
త్రిగుణములు యున్నవి
మూడు వైపులు యున్నవి

35. ముందు వెనుకలు యున్నవి
మూడు కొలతలు యున్నవి
ఆ మూడూ మూడులకు
ఈ మూటితోన ముడి గూడయున్నది.

36. అంచనాలు ముందువెనుకలు
రాబడులు కుడియెడమలు
నిర్ణయములు క్రిందిమీదులు
మూడు వైపులు కొలతలు.

37. అంచనాలు సకార నకారముండు
రాబడులు ఎక్కువ తక్కువలు
నిర్ణయములు కూడ రెండు తీర్లు
స్వీకరణ మరి నిరాకరణ.

38. సకారమైన అంచనాతో
ఆశాభావమ్ము కలుగు
నకారమైన అంచనాతో
నిరాశాభావమ్ము కలుగు.

39. ఆశాభావమ్ము యైన
ముందడుగు వేయబడును
నిరాశాభావముతో
వెనుకడుగు వేయబడును.

40. రాబడి యెక్కువైన
ఇష్టము కలుగుచుండు
రాబడి తక్కువైన
అనిష్టము కలుగుచుండు.

41. ఇష్టము కలిగినప్పుడు
కుడిమలుపు యగుచునుండు
అనిష్టము కలిగినప్పుడు
ఎడమ మలుపు యుగుచునుండు.

42. నిర్ణయము స్వీకరణమైన
మనిషి పొంగిపోవును
నిర్ణయము నిరాకరణమైన
మనిషి కృంగిపోవును.

43. మనిషి పొంగిపోయిన
మీది మెట్టు యగుచుండు
మనిషి క్రుంగిపోయిన
క్రింది మెట్టు యగుచుండు.

44. భౌతికమునందలి మూడు కొలతలు
మానసము నందలి మూడు కొలతలు
బౌద్ధికము నందలి మూడు కొలతలు
ఈ విధముగ ముడిబడి యున్నవి.

వ. ***ఇష్టసఖుని బోధకు ఇష్టము కలిగి స్వీకరించి పొంగిపోయి సత్యాదేవి లలితభావముతో పద్మమువలె వికసించి ఇట్లనియె.***

45. మురిసితిని మురళీధర!
చాల బాగుగ చెప్పినావు
ఇక బౌద్ధికము యొక్క
మూడు ధర్మము లెట్టుల?

46. చాల ఆనందమందితిని
నీ బుద్ధి అమోఘము
నీ మాటలు మధురము
ఇంక చెప్పుము విందును.

*వ.* ***నిజానంద స్వరూపుడు నిజసఖి కిట్లనియె.***

47. బాగు బాగు శోభనాంగీ!
ఈ బౌద్ధికము నందున
మూడు ధర్మము లున్నవి
చాల ముఖ్యము తెలియుమా!

48. భౌతికము నందు పదార్థములు యుండును
మానసము నందు సంబంధము లుండును
బౌద్ధికము నందు విచారధోరణు లుండును
విచారణ దృష్టిననుసరించి బుద్ధి నడుచు చుండును.

49. విచార ధోరణి మారుచుండు
మార్పు వృద్ధిని అందుకొనును
శక్తి నుపయోగించి నపుడు
శక్తి ప్రయోగము లేనియపుడు
ఉన్నదున్నాట్లాగి యుండును.

50. శక్తి ప్రకారము విచారధోరణి
మార్పు వృద్ధి యగుచు నుండు
ఎక్కువ శక్తి యుపయోగించి నపుడు
ఎక్కువ మార్పు యగుచు నుండును.

51. సూక్ష్మమింకొకటి తెలిసికొనుము
విచారణ ధోరణి యందు మార్పు
పూర్వ అభిప్రాయ భారముకు
విలోమముగ యుండును.

52. ప్రతియొక్క యోచనకు
ప్రతి యోచన కలుగును
యోచన ప్రతియోచన లెప్పుడు
వెంట వెంటనె ఉద్భవిల్లు.

53. ఈ మూడు ధర్మములు
బౌద్ధిక క్షేత్రమ్ము నందు
ఆ మూడూ మూడు
భౌతిక మానసములందు.

**వ. మహాపురుషుని మాటలను మానిని మన్నించి మందహాసముతో నిట్టులనెను.**

54. ప్రాణేశ! భౌతిక క్షేత్రమ్ము నందు
సమయ మది శక్తియైన
మానస క్షేత్రమ్మునందు
ప్రేమ యది శక్తియైన

55. ఈ బౌద్ధికక్షేత్రమ్ము నందు
శక్తి రూపమెట్టుల
నాలుగవ కొలత యెట్టుల
దాని గూర్చి చెప్పుమ!

56. అంచనాల కన్న మించి
రాబడులకన్న మించి
నిర్ణయముల కన్న మించి
అది యేదో చెప్పుమ!

57. సకార నకారముల కన్న
ఎక్కువ తక్కువల కన్న
స్వీకరణ నిరాకరణల కన్న
మించిన దేది తెలుపుమ!

58. ఈ బౌద్ధికమందున
త్రిగుణములు దాటి వేయు
గుణాతీత మెట్టులో
ఇపుడు నాకు చెప్పుమ!

**వ. మానిని మాటలకు మాధవు డిట్లనియె.**

59. సత్యా! సత్యము పలికినావు
నిజమును చేరినావు
నాలుగవది చెప్పెద
శక్తి యేదో చెప్పెద.

60. భౌతికక్షేత్రమ్ము నందు
అగునది శక్తినిచ్చు
మానసక్షేత్రమ్ము నందు
అనిపించు నది శక్తినిచ్చు.

61. బౌద్ధికక్షేత్రమ్ము నందు
ఆలోచించునది శక్తినిచ్చు
ఆలోచించు నీవిపుడు
ఆలోచించి తెలియునేమి?

62. చర్యలు భౌతికము నందు
భావములు మానసము నందు
విచారములు బౌద్ధికము నందు
విచారించ తెలియునేది?

63. వేగము భౌతికము నందు
ఉద్వేగము మానసము నందు
దర్శనము బౌద్ధికము నందు
దర్శించిన కనిపించునేది?

64. ఆలోచించిన తెలియునది
విచారించిన స్ఫురించునది
దర్శించిన కనిపించునది
బౌద్ధికశక్తి యగును సత్య!

65. సత్య! సత్యమే ఆ శక్తి కనగ,
సత్యమే నాల్గవది తెలియ
సత్యమే గుణాతీతము
సత్యమే శక్తి బౌద్ధికమ్మున.

66. సత్య! ఎంత సంతోషము
సత్యము కలదు నీ పేరునందే
సత్య నీవే సత్యశక్తి
సత్యముగ నీవే శక్తి చూడు.

***వ. సత్యదర్శనము స్వదర్శనముగ తెలిసి సత్యవతి సద్భావ శోభనంది సంతోషముతో సత్య స్వరూపున కిట్లనియె.***

67. సత్యముగ ఎంత విచిత్రము
సత్యమిప్పుడు తెలిసెను
పూజ్యులు నా తల్లిదండ్రులు
సత్య యని పేరిచ్చినారు.

68. సత్యమును గూర్చి సత్య స్వరూప
సునిశ్చితముగ చెప్పవయ్యా
నీమాటలే మరి సత్యము
జగము యంత వెలిగెను

***వ. భగవంతు డిట్లనియె.***

69. ముందుండినది సత్యము
ఇపుడున్నది సత్యము
ఉండబోవునది సత్యము
నిత్యముండునది సత్యము

70. అగుపించు దాని వెనుక
అనుపించు దాని కావల
ఆలోచించు దాని మీద
ఆశ్చర్యము! సత్యముండు.

71. భౌతి కాకాశమ్మునందు
కదలికలన్నిటిని గూడ
సమన్వయము చేయు శక్తి
సమయమే కాద సత్య!

72. మానసి కాకాశమ్మునందు
భావములన్నిటిని
సమన్వయము చేయు శక్తి
ప్రేమయే కాద సత్య!

73. బౌద్ధి కాకాశమ్మునందు
విచారదృష్టు లన్నింటిని
సమన్వయము చేయు శక్తి
సత్యమే కాద సత్య!

74. సరియైన దంతయు సత్య మదియ
సరిమాటలు చేతలన్ని గూడ
సరిభావము విచారము గూడ
సత్యమని సత్య! తెలియ వలయు.

75. సత్యమే సర్వోత్తమమ్ము
అదియె చూడ పరమ పరము
అదియె ప్రభువు అదియె విభువు
బౌద్ధికక్షేత్రమ్ము నందు.

76. సత్యమే తురీయమ్ము
సత్యాధీనమై కలుగుచుండు
బౌద్ధికక్షేత్రమ్ము నందు
విచారములన్ని తలచి చూడ.

77. సత్య! సమయము కన్న
ప్రేమ చూడ యెంతో మిన్న
మరి నిజముగ ప్రేమ కన్న
సత్య మది చాల మిన్న.

78. సత్యము దెలిసినంత
సద్వస్తులందు ప్రేమ కలుగు
ప్రేమ కలిగ నప్పుడు
సమయ మిత్తు రందరు.

79. సద్వ్యక్తులకే నీవు సత్య
ప్రేమ ఇచ్చి సమయ మిచ్చి
దరికి తీసి మాన్య మిచ్చి
గౌరవింతువు గాద సత్య!

వ. ***కన్నుల పండువుగా కమలాక్షుని కనుచున్న కనకాంగి సత్య కమ్మగా నిట్లనియె.***

**80. సద్వ్యక్తు లెవ్వరు నీవు గాక!**
**సత్యముగ నిన్ను తెలిసినాను**
**నా ప్రేమ యంత సమయ మంత**
**నీకె అంకిత మిచ్చినాను**

**నీ దరికె చేరి మాన్యమిచ్చి**
**పూజించుదు నిన్ను కృష్ణ!**

**81. ఆనందము శ్రీధరా!**
**సత్యమే అది సర్వము**
**నీ స్వరూపమే అది చూడను**
**నేను నీవను సత్యము!**

82. యోచనలు కలుగును
సత్యము ననుసరించి
కలిగి యుండి కలిసిపోయి
బౌద్ధిక జగము నందు.

83. మరి విచారణ ధోరణి యెట్టుల
అభిప్రాయము లెట్టుల
సత్య ప్రభావ మెట్టుల
సత్య సాక్షాత్కార మెట్టుల.

84. సత్యమ్ము వలన మూడు ధర్మములు
పరిణమించు నెట్టుల
విచారధోరణి మార్పు యెట్టుల
మార్పు వృద్ధి యెట్టుల

85. దయ యుంచి తెలుపుమా
సత్య ప్రేమతో చెప్పుమా
నీ దరహాసమే సత్యము
విశ్వ మంత వెలుగును.

**వ. సత్యకు సత్యానందుడిట్లనియె.**

86. సత్య మది యొక ఆత్మశక్తి
విచార ధోరణి మెరుగు చేయు

సత్యము సరి దోవ చూపు
సరి దోవపై ప్రేమ నిచ్చు
సకారాత్మక పురోగమన మిచ్చు.

87. సత్యమ్ము వలన స్పష్టతయు వచ్చు
పూర్వాభిప్రాయ నకారాత్మక
భారమది తగ్గిపోవు
సకారాత్మక పురోగమన మిచ్చు.

88. సత్య ప్రకాశము వెలిగి నప్పుడు
ఏకీకరణ మగుచు నుండు
ప్రతియొక్క యోచనకు
సహయోచన కలుగు చుండు.

89. సత్యమ్ము భాషాతీత భావాతీత
'భా' యదియ శుద్ధప్రకాశ మగును
బుద్ధి సిద్ధి మార్గ మదియ
సర్వ వైచారిక సమైక్య మదియ.

90. సత్య మనగ సంశయము లేదు
సత్యమున నిజదర్శనమ్ము
సత్యము సర్వత్రము రక్షించుచుండు
సత్యము సుజన స్వభావ మదియ.

91. సత్యము విచారము లన్నింటి కెపుడు
దోవ చూపించు స్పష్టత కలుగుచుండు
స్పష్టత కలిగినప్పుడు శాంతి కలుగు
శాంతి కలిగినప్పుడు ఆనంద మగును.

92. అన్ని విచారములకు సత్యమ్ము లక్ష్యము
అన్ని ఆలోచనలకు సత్యము గమ్యము

అన్ని యోచనలకు సత్యమ్ము ఫలము
అన్ని ధ్యానములకు సత్యము దైవము.

93. సత్యమే జయించు నన్నృతమ్ము కాదు
సత్యమే వెలుగును చీకటి తొలగించి వేసి
సత్యమే ప్రభవిల్లు ప్రేమను కల్గించు చుండి
సత్యమే విభవిల్లు సమయము పాలించు చుండి.

94. అన్ని పదార్థములు సమయమున మాసిపోవు
అన్ని భావములు ప్రేమయందున కరిగిపోవు
అన్ని విచారములు సత్యమున కలిసిపోవు
అన్ని క్షేత్రములు సత్యమున వెలిగిపోవు.

95. సత్యము కనిపించు నపుడు
అంతయు వెలుగు చుండు
సత్యము ప్రకాశించు నపుడు
దైవము ఆశీస్సు లిచ్చు.

96. సత్యా! నీవు ఎవరో తెలుసుకో
నీవు ఎవరు కాదో తెలుసుకో
సామాన్య వ్యక్తివి నీవు కాదు
మాన్య దైవము నీవు నిజము.

97. పరమ సత్యము తెలుసుకో!
ప్రతి జీవము దైవము తెలుసుకో!
ఇదియే నిత్యము తథ్యము
ఇదియే పరమ సత్యము.

98. సత్యము ప్రకాశించినంత
ప్రేమ ప్రభవిల్లును

ప్రేమ ప్రభవిల్లిన
సమయ సాఫల్య మగును.

99. సమయ పాలన చేయుము
ప్రేమ సమర్పణ చేయుము
సత్య స్వరూపమందుము
సర్వ శక్తి సామర్థ్యమందుము.

100. భౌతికక్షేత్రమందు సమయవై
మానసక్షేత్రమందు ప్రేమవై
బౌద్ధికక్షేత్రమందు సత్యవై
మూడు క్షేత్రముల మూలపుటమ్మ కమ్మ,

**101.** **ఓమ్ తత్ సద్ యని మీ మూడు పేర్ల**
**నిర్దేశించి బ్రహ్మము తలపబడెను**
**యద్దాని నుండియె వేదబ్రాహ్మణులు**
**సద్యజ్ఞములు నిర్మింపబడెను.**

**102.** **ఓం యనుచు ఉదాహృత్యంబు చేసి**
**తద్యజ్ఞ దాన తప క్రియలన్ని కూడ**
**నయము సద్విధిగ ప్రవర్తించు చుండి**
**సత్య! బ్రహ్మవాదులు చేతు రెపుడు.**

**103.** **తద్ యె ఫలమని మన మందు చేరి**
**తద్బ్రహ్మ పొందు ముముక్షువులు గోరి**
**సద్దాన యజ్ఞతప క్రియలన్ని గూడ**
**విధములన్ని తాము చేయుచుంద్రు.**

**104.** **సద్ యనెడు శబ్దంబు మొదలు ముందు**
**సద్భావమందు మరి సాధు భావ మందు**

**సద్ యనెడు బ్రహ్మమ్ము వెలుగు చుండు**
**సత్కర్మయందు సత్య! సత్కార్య మందు.**

**105.** **సద్ యని యది కూడ తెలియబడును**
**ఏది యజ్ఞతపదానము లందు స్థితము**
**తదర్థీయమైన కర్మలన్నియు గూడ**
**సద్యని సరిగ విదులచే తెలియబడును.**

**106.** **సత్యమందు సర్వవిచారము లుదయించు చుండు**
**సత్యమందు సర్వవిచారములు వర్ధిల్లు చుండు**
**సత్యమందు సర్వవిచారములు ఐక్య మగును**
**సత్యమే అట్లు దైవమ్ము బ్రహ్మమ్ము గూడ.**

107. సమయశక్తి చేతబట్టి
ప్రేమశక్తి హృదిని నింపి
సత్యశక్తి ముఖము నుంచి
భౌతిక సామ్రాజ్ఞివై
మానస మహరాజ్ఞివై
బౌద్ధిక సద్రాజ్ఞివై
సత్య! నీవు ప్రభవిల్లు.

108. భౌతికమును దాటివేసి
మానసమును దాటివేసి
బౌద్ధికమును దాటివేసి
తామసము దాటివేసి
రాజసము దాటివేసి
సాత్త్వికము దాటివేసి

శివశక్తివి నీవగుచు
బ్రహ్మాణివి నీవగుచు
శ్రీలక్ష్మివి నీవగుచు
ఆనంద మందుము
ఆనందరాజ్ఞి వగుము.

ఇది తృతీయ తలము
బౌద్ధిక క్షేత్రము సంపన్నము

IV

# తురీయ స్థితి

## ఆత్మచైతన్యము

***వ. సమయప్రేమసత్యానందముతో నిండి వెలుగుచున్న సత్య సమయ ప్రేమ సత్యాతీతానంద స్వరూపునకు కిట్లనియె.***

1. ప్రణామము ప్రభూ గిరిధర!
ప్రణామము పరాత్పర!
ప్రణామము ఓ పావన!
ప్రేమార్పణము చేయుదు.

2. భౌతికము గూర్చి
మానసము గూర్చి
బౌద్ధికము గూర్చి
పూర్తిగాను తెలిపినావు.

3. ఈ మూడింటిపైన
మరి ఏమైన యుండెనా
ప్రతిసారి మూడనుచు
నాల్గవది చెప్పినావు.

4. ఈ క్షేత్రాకాశమ్ము లందు
నాల్గవది ఏమిటి?
అతీతము ఏమిటి?
చెప్పవోయి గురువరా!

***వ. సాత్రాజితికి సానందముగా ఆనందస్వరూపుడిట్లనియె.***

5. తురీయ స్థితిని గూర్చి
తెలిపెదను ఇప్పుడు
తురీయాకాశాము
విశ్వాకాశము

6. విశ్వాకాశమే
ఆత్మాకాశము
తురీయస్థితియే
ఈ రెండు కూడను

7. భౌతికాకాశమ్ము కన్న
మానసికాకాశమ్ము మిన్న
బౌద్ధికాకాశమ్ము కన్న
విశ్వాకాశమ్ము వేరు.

8. విశ్వాకాశమ్ము చూడ
ఆ మూడింటిపైన లేదు
ఆ మూడింటి క్రింద లేదు
ఆ మూడింటి యందు ఉండు.

9. అన్నిటిని ఆవరించి
అన్నింటిలోన యుండి
అన్నింటిని నిలువబెట్టి
అన్నింటికి ఆధార మగును.

10. ఈ విశ్వాకాశమ్ము వలన
భౌతిక మానస క్షేత్రములు
బౌద్ధికక్షేత్రమ్ము కూడ
కలిగి ఉండి కలిసిపోవు.

11. అన్ని ఆకాశములకు
ఆత్మాకాశమ్ము చూడ
ప్రేరణ ఇచ్చుచుండు
అతీతాకాశమ్ము యగుచు.

12. ఆత్మ జీవమ్ము జీవి యందు
లోని చైతన్యము తెలిసిచూడ
దేహము మనసు మరియు బుద్ధి
ఆత్మ వలన వెలుగుచుండు.

13. వేగము ముఖ్యము భౌతికమ్ము నందు
ఉద్వేగము ముఖ్యము మానసమ్ము నందు
దర్శనము ముఖ్యము బౌద్ధికమ్ము నందు
ప్రేరణ మూలము వైశ్వికమ్ము నందు.

14. ప్రేరణయే కారణము
ప్రేరణయే మూలము
ఆత్మికాకాశ మందు
వైశ్వికాకాశ మందు.

15. మన యందు వెలిగెడి
అంత: ప్రేరణ యది
ఆత్మికాకాశమ్ము యొక్క
లక్షణమ్ము చూడ.

16. దేహశక్తి పొట్టలోన ఇమిడియుండు
మనోశక్తి హృదయమందు నిండియుండు
బుద్ధిశక్తి మస్తిష్కమందు వెలుగుచుండు
ఆత్మశక్తి సహస్రారమ్మునుండి
దేహమంత ప్రసరించుచుండు.

17. భౌతికము నందలి చర్యలు
మానసికము నందలి భావములు
బౌద్ధికము నందలి యోచనలు
ఆత్మికాకాశమ్ము వలన చూడ
ప్రేరితములగు చుండును.

18. ప్రేరణాయుత కార్యములన్ని
ఆత్మికాకాశమ్ము వలన
ప్రారంభమగును చేయబడును
సమాప్తము యగుచునుండు

19. ఆత్మికాకాశమ్ము యొక్క శక్తి
ఉత్సాహరూప మందు చుండి
శుభము చేయించుచుండు
ముందడుగు వేయించుచుండు.

20. భౌతికము పైన మానస మట్లు
మానసము పైన బౌద్ధికమట్లు
బౌద్ధికము పైన ఆత్మికము లేదు
క్రిందు మీది మాట లేదు.

21. భౌతికము మానసికముల
బౌద్ధికాకాశమ్ము యొక్క
జీవమే ఆత్మికమ్ము
కారణమే ఆత్మికమ్ము.

22. మూడు క్షేత్రాకాశములు
మన స్వగృహమందలి
మూడు తలములైన యపుడు
ఆత్మికమ్ము దానిలోని వెలుగు యగుచుండు.

***వ. అతీతజ్ఞాన ప్రవాహమున తడబడి తట్టుకొని తన్వంగి తన నాథునితో నిట్టులనియె.***

23. ఆగుమోయీ అధ్యాత్మజ్యోతి!
అపుడు విశ్వాకాశ మంటివి
ఇపుడు ఆత్మాకాశ మంటివి
అవి రెండు వేరు వేరు కాద!

24. నా దృష్టికి అగుపించుచున్నది
ఆత్మాకాశమ్ము లోనయుండును
వైశ్వాకాశము బయటనుండి
అంతటినావరించుచుండు
రెంటి ఒకటిగ చెప్పుచుంటివి.

25. రెండు రీతుల చెప్పినప్పుడు
మనము బుద్ధులు చెదరుచుండు
ఒకటె మాట చెప్పలేవా!
రెంటి భేదము చూపలేవా?

**వ. చిరునవ్వు నవ్వి చెలి చుబుకము నిమిరి చిదానందు డిట్లనియె.**

26. పొరపాటు జరిగినదే!
మొదలె చెప్పవలసి యుండె
జ్ఞాపకము చేసినావు
ఒక క్షణములో తెలిపెద.

27. మన ఇద్దరి సంభాషణము
ఆనంద పోషణము
సత్యా! నీవె నా భూషణము
నేను నీ కాభరణము.

28. ఆత్మాకాశము గూర్చి చూడ
విశ్వాకాశము గూర్చి గూడ
స్పష్టముగ తెలిపెదను
అద్వైతము చూపెదను.

29. నీవె చెప్పినట్టు చూడ
ఆత్మాకాశము లోన యుండు
విశ్వాకాశము బయటయుండు
లోన బయట అట్లు యుండు.

30. మన ఈ గృహము చూడు
ఇంటి లోన వెలుగు కలదు
ఇంటి బయట వెలుగు కలదు
రెండు తీర్ల అనిపించును.

31. లోని వెలుగు బయట వెలుగు
వేరు వేరు అగును యెట్లు
లోన యున్న బయట యున్న
వెలుగు వెలుగె వేరు వేరు కాదు.

32. మరి వేరు అనిపించు నెట్లు
అని నీవు అరసి చూడు
గోడల వలన అనిపించు వేరు
గోడల వలన లోన బయట.

33. గోడలు కూల్చి వేసినప్పుడు
లోన బయట ఎగిరిపోవు
వెలుగు ఒకటె మెరయుచుండు
ఒకటె సత్యము తెలియుచుండు.

34. అటులనే తెలియు సత్య!
లోని గాలి బయటి గాలి
వేరనిపించు గృహము వలన
గాలి ఒకటి గృహము లేక.

35. దేహ మొక గృహము చూడ
ఇంద్రియములే గోడలగును
ఆత్మాకాశము లోన యగుచు
విశ్వాకాశము బయట యగుచు.

36. మోహమందు చంద్రు జనులు
దేహము వలన లోన బయట
దేహము దాటివేసి నపుడు
ఆత్మ విశ్వమొకటి యగును

37. కావుననే ఓ దేవీ
ఆత్మాకాశమ్ము ఇపుడు
విశ్వాకాశమ్ము అపుడు
ఒకటిగనె చెప్పినాను.

38. ఈ మాట తెలిసినదా!
అద్వైతము చూసితివా
నా పొరపాటు నోర్చుకొని
జ్ఞానము నందితివా?

**వ. విద్యానిధికి విధేయురా లిట్లనియె.**

39. ధన్యనైతి ప్రాణేశ్వర!
అజ్ఞానము వల్లనంటి
నీవేమో విశ్వసాక్షి
నేనేమో రాజపుత్రి.

**వ. *విధేయురాలికి విశ్వసాక్షి ఇట్టులనియె.***

40. నీవు అడిగినందు వల్ల
మరింత స్పష్టమాయె
నీవు రాజపుత్రివే కాక
విశ్వసాక్షి స్వామినివి.

41. విశ్వమును నడుపు శక్తియె
దేహమును నడుపుశక్తి
ఒకటె యని తెలిసినపుడు
వేరు భావము మాసిపోవు.

42. విశ్వశక్తి ఆత్మశక్తి యగుచు
దేహమనోబుద్ధులకు
జీవము కల్పింప చేసి
వీనిని నడిపించుచుండు.

43. ఆత్మశక్తి విశ్వశక్తి యగుచు
ప్రపంచ ప్రకృతి ప్రకాశము
ప్రసరింపచేయు చుండి
దానిని నడిపించు చుండు.

44. ఆత్మికమున ప్రేరణలు
బౌద్ధికమున యోచనలు
మానసమున భావములు
భౌతికమున చర్యలు

45. విద్యుత్తు ఆత్మికము
ఆకర్షణ క్షేత్రము బౌద్ధికము
అయస్కాంతము మానసము
ఇనుపముక్క భౌతికము.

46. మంథన శక్తి ఆత్మికము
నీటి భాన బౌద్ధికము
నీరు చూడ మానసము
తరంగములు బౌద్ధికము.

**వ. అద్భుతాశ్చర్య మంది అతివ ఆత్మప్రకాశ స్వరూపున కిట్లనియె.**

47. విశ్వాకాశమ్ము కూర్చి
తెలిసెనోయి విశ్వభావ!
మరి విశ్వాకాశమ్ము నందు
మూడు కొలతలు ఎట్టుల?

48. మూడు కొలతల గూర్చి తెలిసిన
పూర్తిగాను స్పష్టమగును
విశ్వాకాశమ్ము గూర్చి
ఆత్మాకాశమ్ము గూర్చి

**వ. అమృతస్వరూపుం డిట్లనియె.**

49. సద్రాజ్ఞీ! ఒక మాట వినుము
నీ విచార ధోరణి యున్నది
మూడు క్షేత్రముల రీతిలో
మూడు తలముల తలపులో.

50. మూడు తలములు సాకార మవియ
నిర్వచనీయ నిర్దేశ్య మవియ
దృష్టి కందుచు మనసు కందుచు బుద్ధి కందుచు
చేతలు భావములు విచారములకందుచు

51. ఆత్మాకాశము యట్లు కాదు
అనిర్వచనీయము అనిర్దేశ్యము
దృష్టి కందక మనసు కందక బుద్ధి కందక
చేతలు భావములు వివేకముల మించి

52. ఆత్మిక వైశ్వికాకాశమ్ము లందు
మూడు కొలతలు లేనెలేవు
మూడు గుణములు కూడ లేవు
మూడు దిశలను మించి యుండు

53. ఆత్మికాకాశమ్ము నరసి చూడ
కారణాకాశమ్ము మూలమ్ము గూడ
మూడు ఆకాశములను కలుపుచుండు
వీటికి ప్రాణము పోయుచుండు.

54. ఈ ఆత్మికాకాశమ్ము నందు
కొలతలేవీ లేవు సత్య!
కొలతలు మానములేవి లేవు
కేవలము అస్తిత్వ ముండు

55. అస్తిత్వ మొక్కటి వెలసియుండి
అన్ని క్షేత్రముల రూప మగుచు
అన్ని కొలతలను కల్పించు చుండు
అన్ని మానములకు మాన్య మిచ్చు.

వ. ***సంభ్రమాశ్చర్యములలో మునిగి తేలి సత్యాదేవి సద్గురువు కిట్లు లనియె.***

56. కొలతలేవీ లేని యప్పుడు
ఏమియుండును బాంధవా!
ఏమిలేక అన్ని యెట్లు అన్ని
ఉన్నవోయి మాధవా?

57. ఇప్పుడు వాస్తవమును దాటి
వాస్తవాతీతము నందు యుండి
కొత్తదేదో అనుభూతియగుచు నాకు
తెలియలేని తెలుపు తెలిసెన
తెలుపుమోయీ తేటగా.

వ. ***సత్యా సామ్రాజ్ఞి అనుభూతిని అభినందించుచు అతీత రూపుండిట్లనియె.***

58. అద్భుతము ఆత్మేశ్వరీ!
ఆశ్చర్యమును తెలిసినావు
ఆనందమును చేరినావు
ఆత్మాతీతము నందినావు.

59. ఆత్మాకాశమ్ము నందు
సూత్రమొకటి వెలసియుండు
అన్ని క్షేత్రములను గూర్చు
మణిగణముల సూత్రమ్మువోలె.

60. చైతన్యమే ఆ సూత్రమ్ము చూడ
చైతన్యమే వైశ్విక శక్తినిచ్చు
చైతన్యమే జీవశక్తినిచ్చు
చైతన్య శక్తివలన జీవులును కలుగు.

61. శక్తియుండిన వస్తువు జీవంత మగును
శక్తిలేని వస్తువు జడము యగును
బొంగరము తిరిగిన జీవంత మగును
బొంగర మాగిన జడము నగును.

62. శక్తియున్న మనిషిలో వెలుగుయుండు
వైశ్వికశక్తివలన జగములు వెలుగొందు
చైతన్యమే క్షేత్రము అగుచునుండి
చైతన్యమే శక్తులగుచునుండు

63. మనలో లోని చైతన్యము వెలిగి నపుడు
మనయందలి శక్తి జాగృతమ్ము యగును
చైతన్యము వలన వెలుగు క్షేత్రమ్ములన్ని
చైతన్యము వలన వెలుగు శక్తులన్ని.

64. చైతన్యము భౌతికమున జాగృతి రూపమగుచుండు
చైతన్యము మానసికమున చురుకు రూపమగుచుండు
చైతన్యము బౌద్ధికమున ఎరుక రూపమగుచుండు
చైతన్యము ఆత్మికమున స్ఫూర్తి యగుచునుండు.

65. భౌతికమున జాగృతి యనగ సాక్షి యగుచునుండి
చర్యలు, ప్రతిచర్యలు, వేగము, వేగవృద్ధి
సమయశక్తి మరియు కార్యములను గమనించుచు
పాల్గొనుచు, పాల్గొనక సహయోగము నుండుట.

66. మానసమున చురుకు యనగ చూపు పెట్టుచుండి
మార్పులు, భావములు, ప్రతిభావములు, స్వప్నము
ఉద్వేగము, ఉద్వేగవృద్ధి, సంబంధము, ప్రేమశక్తి
గమనించుచు పాల్గొనుచు పాల్గొనక సమన్వయము నుండుట

67. బౌద్ధికమున ఎరుక యనగ దృష్టి ప్రసరించుచుండి
యోచనలు, విచారములు, ధ్యానములు, మంతనములు
మూల్యాంకన, స్వీకరణ, నిర్ణయములు సత్యశక్తి
గమనించుచు పాల్గొనుచు, పాల్గొనక సమాధానము నుండుట.

68. విశ్వాత్మికమున స్ఫూర్తియనగ అనుభూతి యగుచునుండి
అంతశ్శక్తిని స్పర్శించుచు జాగృతి చురుకు ఎరుకతోడ
సరిగ సమన్వయమ్ము తోడ సమర్పణ చేయుచుండి
ధ్యానమ్ము తోడ శాంతినుండి చర్యలు భావములు విచారమ్ములన్ని
పాల్గొనకనె ఆమోదమిచ్చి ఆనందము నుండుట.

69. ఆత్మికమున చైతన్య మనగ
బౌద్ధికమున సత్యమ్ముతోడ
మానసమున ప్రేమతోడ
బౌద్ధికమున సమయమ్ముతోడ
వర్తిల్లుచు వర్ధిల్లుట.

**వ.** ***చైతన్యానుభూతితో చిదానందమందుచున్న దేవి దివ్యాత్మున కిట్లనియె.***

70. ఎంత ముద్దు ఎంత ముద్దు
సమయ ప్రేమ సత్యములు
చైతన్యము తురీయమ్ము
అద్భుత మద్భుతమీ జ్ఞానము.

71. తెలిసినను తెలియకున్న
నేనొకమాట చెప్పెదను
సమయ ప్రేమ సత్యములు
చైతన్యము లనుకొందును.

72. పరమపురుష తెలుపుమోయీ
నీవే అంతరాత్మ విశ్వాత్మ
నీవే పూర్ణ చైతన్యము
నీవే ఆ పరమాత్మ!

**వ.** ***పరమాత్మ తన యాత్మ కిట్లనియె.***

73. అవునవును మేలు మేలు
దేవీ! మరి చాల మేలు
నీవే అంతశ్శక్తి విశ్వశక్తి
నీవే సంపూర్ణశక్తి
నీవే ఆ పరమేశ్వరి
నీవన్నది యధార్థము
సమయ ప్రేమ సత్యములు
శక్తి చైతన్య రూపములు.

74. ఇంక ఇప్పుడు చూడుము
చైతన్యమది ఏ రీతిగ
మూడు క్షేత్రము లందు
సమీకరణము చేయును.

75. భౌతికమున ముందు వెనుకలు
కుడియెడమలు మీదుకిందులు
మానసమున ఆశనిరాశలు
ఇష్టానిష్టములు పొంగుకుంగులు
బౌద్ధికమున సకారనకారములు
ఎక్కువ తక్కువలు మీదు కిందులు
ఆత్మయైన చైతన్యము వలన
అల్లబడి సమీకరణ మగును.

76. ఆ మూడు మూళ్ళ కొలతలన్ని
చైతన్యము వల్లనే
కలుపబడి కూర్చబడి
సమీకరణ మగుచు నుండు.

77. ఆ సమీకరణ వల్లనే
జాగృతి, చురుకు, ఎరుక
చైతన్యముగ కూర్పు యగుచు
సహయోగము అగుచునుండు.

78. చింతనయె కీలకమ్ము చూడ
నిరంతర చింతన వల్లన
అన్ని ద్వారములు తెరియును
అన్ని మార్గములు తెలియును.

79. కార్యములను సేవగా
భావములను భక్తిగా
యోచనలను చింతనగా
ప్రేరణలను ఆనందముగా

పరిణామము చేసుకొనుము
పరాత్పరుని చేరుము
పరమ చైతన్యము నందుము
పరమానందము నందుము.

**వ. *కళ్ళు వెలిగి ముఖము మెరిసి ఆనందము ఉప్పొంగుచుండ దేవి దైవమున కిట్లనియె.***

80. చైతన్యము చైతన్యము
చైతన్యమని చెప్పితివి
చైతన్య మనగ ఎట్టులుండు
చేతికి అది వచ్చునెట్లు

81. ప్రభూ! ఈ జగతి యందు
చైతన్య రూపమెట్లు
చైతన్యతత్త్వ మెట్లు
చైతన్యమును చూచు టెట్లు
అందు టెట్లు పొందు టెట్లు.
చైతన్య సాక్షాత్కారమెట్లు

**వ. *ప్రభకు ప్రభు విట్లనియె.***

**82. దేవదేవి కనుమిపుడు**
**చైతన్య రూపమును**
**చైతన్య భావమును**
**చైతన్య తత్త్వమును**
**బాధ్యతయే చైతన్యము**
**బాధ్యతయే భగవంతుడు**

83. రణరంగమున చెప్పినాను
రాజగుహ్యమును తెలుపుచు
నేనె తల్లి నేనె తండ్రి
నేనె గురువు నేనె తాత.

84. తల్లి తండ్రి గురువు తాత
అనగ నేమొ చూడుమ
బాధ్యతయె తల్లి బాధ్యతయె తండ్రి
బాధ్యతయె గురువు బాధ్యతయె తాత

85. దేవి ఇపుడు చూడుము
నా ఆత్మ స్వరూపము
భర్త యనగ బాధ్యత
భర్తగ నేనెపుడు బాధ్యతాయుతుడను.

**86. సమయమె బాధ్యత**
**ప్రేమ యన్న బాధ్యత**
**సత్య మది బాధ్యత**
**చైతన్యమది బాధ్యత**

87. సమయమున్న లేకయున్న
ప్రేమయున్న లేకయున్న
సత్యమైన అసత్యమైన
బాధ్యతయున్న అన్ని వచ్చు.

88. అహింస అది బాధ్యత
అభయమది బాధ్యత
బాధ్యత సంతోషమిచ్చు
బాధ్యత ఆనందమిచ్చు

89. హింస యగు సమయము
హింస తోడి ప్రేమయు
హింస చేయు సత్యము
బాధ్యతా రహితము.

90. అహింస తోడి సమయము

అహింస తోడి ప్రేమయు
అహింస తోడి సత్యము
పరమ చైతన్యము బాధ్యత

91. బాధ్యత మరియు విశ్వాసము
చైతన్యము రెండు వైపులు
బాధ్యత మరి విశ్వాసము
నా రూపములే చూడుము.

92. బాధ్యతాయుత మనుజుడు
విశ్వాసపాత్రు డగుచుండును
విశ్వసించబడిన మనుజుడు
బాధ్యతాయుతు డగుచుండును.

93. బాధ్యతయున్న యుండు జాగృతి
బాధ్యతయున్న కలుగు చురుకు
బాధ్యతయున్న యగును ఎరుక
బాధ్యత వెల్గిన వెలుగు స్ఫూర్తి.

94. బాధ్యత విశ్వాసములున్నచోట్ల
సత్యము ప్రకాశించును
ప్రేమ ప్రభవిల్లును
సమయసార్థకమ్ము యగును.

95. బాధ్యత నిర్వహింపుము
సత్యస్వరూపమందుము
ప్రేమసమర్పణ నిచ్చుచు
సమయపాలన చేయుము.

96. ఆత్మికమున చైతన్యమూర్తివై
బౌద్ధికమున సత్యవై
మానసమున ప్రేమవై
భౌతికమున సమయవై
భగవతీ! నీవు వర్ధిల్లుము.

97. చైతన్యమందు సర్వవిచారములు పవిత్రమగును.
చైతన్యమందు సర్వభావనలు శుద్ధమగును.
చైతన్యమున సర్వకార్యములు సేవ యగును.
చైతన్యమున సర్వకార్యములు బాధ్యతాయుతమగును.

98. అన్ని ప్రేరణలు చైతన్యమున ఉదయించుచుండు
అన్ని ప్రేరణలు చైతన్యమున వర్ధిల్లుచుండు
అన్ని ప్రేరణలు చైతన్యమున ఐక్యమగును.
చైతన్యమే అట్లు దైవమ్ము బ్రహ్మమ్ము చూడ.

99. చైతన్య ప్రభా! ఓ దేవీ!
చూసితివా నీ విపుడు
చైతన్యరూపమెట్లు
చైతన్యతత్త్వమిట్లు
చైతన్య సాక్షాత్కారమిట్లు
చైతన్యమును చూచిటిట్లు
చైతన్యమును పొందుటిల్లు
చైతన్యశక్తి నీవు యగుచు
సత్యశక్తి ముఖము నుంచి
ప్రేమశక్తి హృదిని నింపి
సమయశక్తి చేతబట్టి
ఆత్మిక పరారాజ్ఞివై
బౌద్ధిక సమ్రాజ్ఞివై

మానస మహారాజ్ఞివై
భౌతిక సమ్రాజ్ఞివై
ఈశ్వరి నీవు ప్రభవిల్లు.

100. భౌతికమును దాటివేసి
మానసము దాటివేసి
బౌద్ధికము దాటివేసి
తామసము దాటివేసి
రాజసము దాటివేసి
సాత్వికము దాటివేసి
శివశక్తివి నీవగుచు
బ్రహ్మాణివి నీవగుచు
శ్రీలక్ష్మివి నీవగుచు
పరమేశ్వరి నీవగుచు
చిదానంద మందుము
చిచ్ఛక్తివి నీవగుము.

తురీయస్థితి
ఆత్మచైతన్యము సంపన్నము

# క్ష

# ఐక్యానందము

***వ. తన్మయత్వమంది పరమానందముతో నున్న పరమదేవి కొంతవరకు మౌన ధ్యానమున నుండి ఆనందాశ్రు వులుతో అత్యంత సుందరమైన కన్నులతో పరమ గురువును చూచి ఆరాధనాభావముతో ఇట్టులనియె.***

1. చాల ధన్యురాలను గురువరా!
నా కోసమె దేవకీ వసుదేవులు
నిన్ను కనినారనుకొందును
నన్ను చేబట్టి కరుణించినావు.

2. నీ బోధ అమృత బోధగా
తురీయము చేరినాను
కాని నీ కన్నుల వెలుగున్నది
రహస్యమేమైన ఉన్నదా?

3. ఇంక యేదో ఉన్నది
అదియేదో తెలుపుము
నీ శరణందుచుంటిని
స్వీకరించు నా ప్రార్థన.

4. ప్రణామములు గురువర!
ప్రణిధాయ కాయముతో
ప్రణుతింతు నిన్ను నేను
ప్రభు! దరికి తీసి తెలుపవా!

***వ. పరమగురువు పరిణీత కిట్లనియె.***

5. బాగు బాగు పరమేశ్వరి!
నీవెంత జ్ఞానివోయి!
చెప్పనిదె కనిపెట్టినావు
రహస్యము నిపుడు తెలిపెద.

6. సమయముందు మూడు రీతుల
భౌతిక క్షేత్రమ్ము నందు
భూతభవ్య భవిష్యత్తులు
జరిగి జరుగు జరుగబోవు
గతులే మూడు రీతులు.

7. ఈ క్షణమందే ప్రస్తుతము
భౌతికమున బాధ్యతతో
సమయపాలన సరిగ చేసి
సమయోచితముగ గూడ నుండి
భూతకాలము గూర్చి నేర్చుచు
గుర్తుకూడా పెట్టుకొనుచు
వర్తమానమందు నీవు
సరికార్యములు చక్కచేసి
యోగదానములు చేయుచుండి
భవిష్యత్తుకు నేర్పాట్లు చేసి
సాధనకు సమకూర్పు చేసి
సమయమందు సరి అన్ని పనుల
నిన్న నేడు మరునాడు గూర్చి
భూత భవ్యభవిష్యత్తు గూర్చి
సహయోగము సరిచేసి
భౌతికమున సిద్ధి నందుము.

8. ఈ క్షణము నందె దేవి చూడు!
ముక్కాలములు నిండిపోయె
త్రికాలదర్శివి నీవు యగుచు
సమయసాక్షాత్కార మందుము

9. ఈ క్షణమె ముఖ్యము
ప్రస్తుతమే నిజము
నిన్న నేడు మరునాడులు
భూత భవ్య భవిష్యత్తులు
ప్రస్తుతమే కనిపించు.

**వ. *సమయ సాక్షాత్కారమునకు సంతసించి భగవతి ఇట్టులనియె.***

10. చాల చాల బాగు బాగు
ప్రస్తుతములో మూడింటిని
చూపినావు యోగీశ్వర!
అరచేతిలో సమయము
ఐక్యమాయె మాధవా!

11. అయిన నొక్క విషయము
మరి ప్రేమ మాట ఏమిటి?
సత్యమ్ము మాట ఏమిటి?
నిన్న నేడు మరునాడులు వర్తిల్లుచుండుగా!
భూత భవ్య భవిష్యత్తులు వర్తిల్లుచుండుగా

**వ. *దేవి స్ఫూర్తికి పరమానందమంది దేవకీ సుతు డిట్లనియె.***

12. అబ్బ! ఎంత జ్ఞానివీ
నీయంతట తెలిసితీ
నిజము నిజము నీదు మాట
ప్రేమ సత్యముల యందు గూడ
నిన్న నేడు మరునాడులుండు
భూత భవ్యభవిష్యత్తులుండు

13. ప్రేమ యందు మూడు రీతులు
మానస క్షేత్రమ్మునందు

భూత భవ్య భవిష్యత్తులు
జరిగి జరుగు జరుగబోవు
భావములే ఆ మూడు రీతులు.

14. ఈ క్షణమందే ప్రస్తుతము
మానసమున బాధ్యతతో
ప్రేమ సరిగ ప్రసరించును
భూతకాలము గూర్చి క్షమతో
మంచి వన్ని జ్ఞప్తి పెట్టి
మంచి కానివి మరచిపోయి
వర్తమానమందు నీవు
సద్భావము సమర్పించి
సద్భావము స్వీకరించి
భవిష్యత్తుకై శుభాకాంక్ష
సత్సంకల్పము లన్ని యిచ్చి
ప్రేమ తోన సర్వజనుల
నిన్న నేడు మరునాడు గూర్చి
భూత భవ్య భవిష్యత్తు గూర్చి
సమన్వయము సరిజేసి
మానసమున సిద్ధినందు.

15. ఈ క్షణమందే దేవి! వినుము
ముక్కాలములు నిండిపోయి
త్రికాలదర్శి నీవు యగుచు
ప్రేమ సాక్షాత్కార మందుము.

16. ఈ క్షణమే ముఖ్యము
ప్రస్తుతమే నిజము
నిన్న నేడు మరునాడులు
భూత భవ్య భవిష్యత్తులు

ప్రస్తుతమే అనిపించు.

17. సత్యమందు మూడు రీతులు
బౌద్ధిక క్షేత్రమ్మునందు
భూత భవ్య భవిష్యత్తులు
జరిగి జరుగు జరుగబోవు
యోచనలే ఆ మూడు రీతులు.

18. ఈ క్షణమందే ప్రస్తుతము
బౌద్ధికమున బాధ్యతతో
సత్యము సరిగ పాటించుచుండి
భూతకాలము గూర్చి తలచి
మూల్యాంకన పరామర్శ చేసి
తులామానము చేయుచుండి
వర్తమానము గూర్చి నీవు
విచారించి సృజన చేసి
సుధారణ సరిగ చూసి
భవిష్యత్తుకై పథకములు
ముందు చూసి దర్శించి
సత్యములో వాస్తవముల
నిన్న నేడు మరునాడు గూర్చి
భూత భవ్య భవిష్యత్తు గూర్చి
సమాధానము సరిచేసి
బౌద్ధికమున సిద్ధి పొందు.

19. ఈ క్షణమందె ఓ దేవి! కనుము
ముక్కాలములు నిండిపోయి
త్రికాలదర్శి నీవగుచు
సత్య సాక్షాత్కార మందుము.

20. ఈ క్షణమే ముఖ్యము
ప్రస్తుతమే నిజము
నిన్న నేడు మరునాడులు
భూత భవ్య భవిష్యత్తులు
ప్రస్తుతమే తలచి చూడు.

21. ఈ విధముగ ఓ దేవి!
ఈ క్షణమందే బాధ్యతతో
మూడు గుణములు దాటుచు
భౌతికము మానసము
బౌద్ధికము కూడను
సమయము ప్రేమయు
సత్యము కూడను
భూత భవిష్యత్తులు
సర్వము చూసినావు

22. మూడు క్షేత్రముల కూడిక
మూడు కాలముల కలయిక
మూడు శక్తుల చేరిక
అనుభూతి అయ్యెన?

వ. ***అతీతానురాగముతో అతీతశక్తి అతీతచైతన్యమూర్తి కిట్లనియె.***

23. మూడు క్షేత్రములు ఐక్యము
మూడు కాలముల ఐక్యము
మూడు శక్తుల ఐక్యము
బాధ్యతలోన ఐక్యము.

24. ఈ క్షణమే ప్రస్తుతము
దశ దిశల ఐక్యమాయె
దివ్యము పరమైక్యము

ఇదియె ఐక్యానందము.

25. పరమానందము గురువరా!
జ్ఞానసూర్యు డుదయించె
విద్యుత్తు ప్రసరించె
ధన్య ధన్య ధన్యము.

26. ఈ అతీత మహాబోధ
పూర్తి అర్థమగుటకు
సమయము పట్టునేమో
ఇంకొకమారు చెప్పుము.

*వ. పరమాత్మ పరమేశ్వరిని చూచి మెచ్చి మందమందముగా నిట్టులనియె.*

27. మేలు మేలు శివశక్తి!
మేలు మేలు బ్రహ్మాణి!
మేలు మేలు శ్రీలక్ష్మి!
ఈ ముగ్గురు నీయందె

28. ఈ దేవీత్రయము
నీ యందె ఐక్యము
నీతోడ యుండుటె
ఐక్యానందము.

29. మరల చెప్పెదను వినుము
పరమైక్యము గూర్చియే
ఇంకొక విధముగాను
శ్రీదేవీ! వినుము నీవు.

**30. ఈ క్షణమే ప్రస్తుతమ్ము
బాధ్యత నిర్వర్తించుచుండి**

భూతకాలము గూర్చినీవు
భౌతికమును గూర్చి కూడ
సమయోచితమందుచుండి
అనుభవము గూర్చి నేర్చి
గుర్తుకూడా పెట్టుకొనుచు
మానసమును గూర్చి ఇపుడు
ప్రేమ సరిగ ప్రసరించుచు
మంచివన్ని జ్ఞప్తి పెట్టి
మంచి కానివి మరచిపోయి
బౌద్ధికమును గూర్చి దేవీ!
సత్యము పాటించుచుండి
జరిగినవి తలచి చూచి
మూల్యాంకన పరామర్శ చేసి
తులామానము చేయుచుండి
భూతకాలము నరచేత బట్టి
సమయ శక్తి నీవు యగుచు
వర్తమాన మందు నీవు
భౌతికమును గూర్చి యిపుడు
సమయోచితముగ నుండుచుండి
సరికార్యములు చక్క చేసి
యోగదానము చేయుచుండి
మానసమును గూర్చి యిపుడు
ప్రేమ ప్రసరించుచుండి
సద్భావము సమర్పించి
సద్భావము స్వీకరించి
బౌద్ధికము గూర్చి యిపుడు
సత్యము పాటించుచుండి
విచారించి సృజన చేసి

సుధారణ సరిగ చూసి
వర్తమానము నరచేత బట్టి
ప్రేమశక్తివి నీవు యగుచు
భవిష్యత్తు కొరకు నీవు
భౌతికమును గూర్చి యిపుడు
సమయోచితముగ నుండుచుండి
ఇపుడె తగు ఏర్పాటు చేసి
సాధనముల సరికూర్పు చేసి
మానసమును గూర్చి యిపుడు
ప్రేమ సరిగ ప్రసరించుచుండి
శుభాకాంక్షలెన్నో యిచ్చి
సద్సంకల్పముల నన్ని చెప్పి
బౌద్ధికమును గూర్చి యిపుడు
సత్యమును పాటించుచుండి
ముందు చూచి దర్శనము చేసి
భవిష్యత్తు నరచేత బట్టి
సత్యశక్తివి నీవు యగుచు
బాధ్యతతో చైతన్య మగుచు
ఈ క్షణమే ప్రస్తుతము
నిన్న నేడు మరునాడుల
భూత భవ్య భవిష్యత్తుల
ఒకేసారి దర్శించుచు
సమయదేయ సత్యముల
సాక్షాత్కారమందుచు
భౌతిక సామ్రాజ్ఞివై
మానస మహారాజ్ఞివై
బౌద్ధిక సద్రాజ్ఞివై
ఆత్మిక అతీతరాజ్ఞివై

సమయశక్తి నీవై
ప్రేమ శక్తి నీవై
సత్యశక్తి నీవై
బాధ్యతాశక్తి నీవై
భూతకాలసిద్ధి వగుచు
వర్తమాన సిద్ధి వగుచు
భవిష్యత్తు సిద్ధి వగుచు
నిత్య చైతన్య సిద్ధి వగుచు
సర్వము నీ యందు వెలిగి
తామసమును దాటివేసి
రాజసమును దాటివేసి
సాత్త్వికమును దాటివేసి
గుణాతీత స్థితియందు
ఈ క్షణమే ప్రస్తుతము
ఆత్మ నిర్వహణ తోడను
ఐక్యానంద మందుము.

వ. ఐక్యానందానుభూతి నంది దేవి తన్మయత్వములో నున్న ఆ క్షణమే దివ్యాత్మ స్వరూపుడు కొంత సమయము వేచి మరల నిట్లనియె.

**31.** తురీయ స్థితి ఇదియె
అతీత శక్తి స్థితియు
గుణాతీత స్థితియు నిదియె
క్షేత్రజ్ఞ స్థితి నిదియె.

**32.** గుణాతీతుడు వర్తిల్లు నిట్లు
తన్ను తానె యతడు గమనించు నిట్లు
స్వయం నిర్వాహకుడు అతడు యగు నిట్లు
అన్ని క్షేత్రముల నతడు వెలుగు నిట్లు.

**33. భౌతికమను బురదదాటి**
**మానసమను నీటిపైన**
**తేలుచుండెడు పరమహంస**
**సమయ ప్రేమలను రెక్కలతో**
**బౌద్ధికమను ఆకసంబున**
**సత్యమను సూర్యుని దర్శించుచుండి**
**బాధ్యత అనెడు ఎత్తుకెగిరి**
**చైతన్యారానందమందుచుండి**
**వైశ్వికాత్మికమున విహరించు నిట్లు.**

*వ. ఆనంద హంస పరమహంసతో నిట్లనియె.*

34. నేనెనోయి ఆ పరమహంస
నీవేనోయి ఆ పరాత్పరపరమహంస
నీవె నేను నేనె నీవు ఓ పరమాత్మ హంస
ఐక్యానందమోయీ మన ఐక్యాత్మ హంస.

*వ. పరాత్పరుండిట్లనియె.*

35. అడిగితివి గాద నీవు దివ్యహంస
క్షేత్రమును గూర్చి క్షేత్రజ్ఞుని గూడ గూర్చి
గుణాతీతుడు తన యందున
పరబ్రహ్మమును చేరు రీతి.

36. అది గూడ నీకిపుడు తెలిసిపోయె
గుణాతీతుడు క్షేత్రజ్ఞుడని తెలుసు నీకు
అయిన గూడ సర్వజనుల కొరకు
పరమ రహస్యము తెలిపెదను నీకు
జనుల కొరకు వినుము నీవు దేవి
నీవు వినుచున్న నా చైతన్యము పొంగుచుండు.

**37.** **దేహమే క్షేత్రము తెలిసి చూడు**
**విశ్వమే క్షేత్రము అరసి చూడు**
**ఆత్మ క్షేత్రజ్ఞుడు దేహమందు**
**పరమాత్మ క్షేత్రజ్ఞుడు విశ్వమందు**

38. అధ్యాత్మ మన నేమి తెలియు మిపుడు
పరమాధ్యాత్మ మన నేమి తెలియు మిపుడు
ఆత్మ పరమాత్మల పరమ నిజము
సంపూర్ణము దేవి వినుము నిపుడు.

39. దేహము మనసు మరియు బుద్ధి
లోన యుండు ఆత్మ గూడ
అధ్యాత్మ మని తెలియు నీవు
ఆత్మ చైతన్య మందు వెలుగుచుండు

40. ప్రపంచము ప్రకృతి ప్రకాశమ్ము తోడ
పైన యుండు ప్రభువు పరమాత్మ గూడ
పరమాధ్యాత్మ మని తెలియు నీవు
పరమాత్మ చైతన్య మందు వెలుగుచుండు.

41. దేహము ప్రపంచము ఒకటి చూడ
భౌతిక క్షేత్రమలు ఆ రెండు చూడ
ఐదు ఐదింటి కూడిక అవి రెండు కూడ
పంచభూతములై పంచేంద్రియములై వెల్గుచుండు.

42. మనసు ప్రకృతి ఒకటి చూడ
మానస క్షేత్రము లా రెండు చూడ
భావములు ఆ రెంటిని కలుపు కూడ
మన మనసే మన ప్రకృతిగ వెల్గుచుండు.

43. బుద్ధి ప్రకాశములు ఒకటి చూడ
బౌద్ధిక క్షేత్రములు ఆరెండు గూడ
జ్ఞానమ్ము వెలుగు రెంటిని కలుపు గూడ
బుద్ధి ప్రకాశమై మనలోన వెలుగుచుండు.

44. ఆత్మ పరమాత్మ ఒకటి చూడ
ఆత్మిక వైశ్విక క్షేత్రములా రెండు చూడ
చైతన్యము ఆ రెంటిని కలుపుచుండు
పరమాత్మ యే ఆత్మమై వెలుగుచుండు.

45. దేహము ప్రపంచము ప్రపంచము దేహము
మనసే ప్రకృతి ప్రకృతి మనసు
బుద్ధి ప్రకాశము వెలుగే బుద్ధి
ఆత్మ దైవము దైవమె ఆత్మ.

46. దేహము ప్రపంచము
మనసు ప్రకృతి
బుద్ధి ప్రకాశము
ఆత్మ దైవము
ప్రతిబింబ బింబములు.

47. ప్రపంచము నుండి దేహముకు
ప్రకృతి నుండి మనసుకు
ప్రకాశము నుండి బుద్ధికి
ప్రభువు నుండి ఆత్మకు
ప్రతిక్షణము సంబంధము.

**48. ఆత్మ ప్రభువు కెపుడు**
**పంపుచుండు ప్రేరణ సంబోధనలు**
**బుద్ధి ప్రకాశము కెపుడు**
**పంపుచుండు యోచన సంబోధనలు**

**మనసు ప్రకృతికి నెపుడు**
**పంపుచుండు భావ సంబోధనలు**
**దేహము ప్రపంచము కెపుడు**
**పంపుచుండు కార్య సంబోధనలు.**
**ప్రభువు ఆత్మకెపుడు**
**పంపుచుండు ప్రేరణ స్పందనలు**
**ప్రకాశము బుద్ధికెపుడు**
**పంపుచుండు యోచనస్పందనలు**
**ప్రకృతి మనసుకెపుడు**
**పంపుచుండు భావనస్పందనలు**
**ప్రపంచము దేహముకెపుడు**
**పంపుచుండు కార్యస్పందనలు**

49. ఆత్మ బుద్ధి మనసు దేహము
స్పందనల స్వీకరించినంత
సిద్ధమగును ప్రేరణలు
యోచనలు భావములు కార్యములు.

50. ప్రేరణ వలన యోచనలు
యోచన వలన భావములు
భావముల వల్లన కార్యములు
సరిగ యగుచు నుండును.

51. ఆత్మ బుద్ధి మనసు దేహము
స్పందనల స్వీకరించు కొరకు
తమ ద్వారములు తెరువవలయు
ద్వారములు తెరచిన స్పందనలు యగును.

**52. దేహము సాధనమ్ము వల్లన**
**మనసు సంకల్పము వల్లన**

**బుద్ధి జ్ఞానము వల్లన**
**ఆత్మ నిరహంకారమ్మువలన**
**ద్వారములు తెరచును.**

53. ద్వారములు తెరచినంత
దేహములు మనస్సు బుద్ధి ఆత్మ
ప్రేరణకు యోచనకు భావముకు కార్యముకు
పూర్తి సిద్ధ మగుచు నుండు.

54. ప్రేరణ కలుగు ఆత్మికము నందు
యోచన కలుగు బౌద్ధికము నందు
భావము కలుగు మానసికము నందు
కార్యము లగును భౌతికము నందు

55. బాధ్యత వలన ప్రేరణలు
సత్యము వలన యోచనలు
ప్రేమ వలన భావములు
సమయము వలన కార్యములు
ముందు నడచివేసి వెలిగి
సఫలము యగుచుండును.

56. ప్రతి క్షణము దేహమనోబుద్ధుల ఆత్మల
సంధాన మగుచుండు సంయోగ మగుచునుండు
దేహమనోబుద్ధి ఆత్మల సంయోగమే
యోగ మదియ ధ్యాన మదియ

**57. సమయ యోగమ్ము వలన కార్యధ్యాన మగుచునుండు**
**ప్రేమ యోగమ్ము వలన భావధ్యాన మగుచునుండు**
**సత్య యోగమ్ము వలన యోచనా ధ్యాన మగుచునుండు**
**బాధ్యతా యోగమ్ము వలన ప్రేరణా ధ్యాన మగుచునుండు**

58. ప్రతి క్షణము ఈ క్షణము చేసి
శ్వాస పీల్చు నట్టి విధము
జాగృతి చురుకు ఎరుక స్ఫూర్తులున్న
నిరంతర ధ్యానము ప్రవహించుచుండు

59. దేహమందు జాగృతి
మనమునందు చురుకు
బుద్ధినందు ఎరుక
ప్రపంచమందు జాగృతి
ప్రకృతియందు చురుకు
ప్రకాశమందు ఎరుక
ప్రభువునందు స్ఫూర్తి
దేహప్రపంచయోగము జాగృతి
మనోప్రకృతియోగము చురుకు
బుద్ధి ప్రకాశయోగము ఎరుక
ఆత్మపరమాత్మ యోగము చైతన్యస్ఫూర్తి
జాగృతివలన కార్యములు
చురుకువలన భావములు
ఎరుకవలన యోచనలు
స్ఫూర్తి వలన ప్రేరణలు
ఆధ్యాత్మ పరమాధ్యాత్మముల సంయోగమ్ము

60. కార్యధ్యానమ్ము వలన ఫలితములు
భావధ్యానమ్ము వలన సంబంధములు
యోచనా ధ్యానమ్ము వలన వాస్తవ్యములు
ప్రేరణా ధ్యానమ్ము వలన అనుభూతులు
అగుచునుండి పూర్ణధ్యాన సిద్ధి కలుగుచుండు

61. భౌతికమున ఫలితములు
మానసమున సంబంధములు

బౌద్ధికమున వాస్తవ్యములు
ఆత్మికమున అనుభూతులు
సఫలము యగుచుండును.

62. ఈ విధమున పరమ దేవి
ప్రపంచము దేహముతో
ప్రకృతి మనస్సుతో
ప్రకాశము బుద్ధితో
ప్రభువు ఆత్మతో
సాయుజ్య మగుచుండును.

63. దేహము సమయముతో
మనస్సు ప్రేమతో
బుద్ధి సత్యముతో
ఆత్మ బాధ్యతతో
లీన మగుచుండును.

**64. సమయము ప్రేమతో
ప్రేమ సత్యముతో
సత్యము బాధ్యతతో
అన్నియు చైతన్యముతో
ఐక్య మగుచుండును.**

65. సమయము ప్రేమతో
ప్రేమ చైతన్యముతో
సత్యము బాధ్యతతో
ఐక్య మగుచుండును.

66. ఈ ఐక్యమె కైవల్యము
చైతన్య మొకటె యుండు

అహము లేదు వేరు లేదు
బంధములు కూడ లేవు.

67. సర్వము చైతన్యమగును
ఇదియె సిద్ధి ఇదియె ముక్తి
ఈ కైవల్యమోక్షమున
ఆత్మానంద ముండు

**68. క్షేత్రముల నీ విధముగ
సంపూర్ణముగ తెలిసి
క్షేత్రజ్ఞవై వెలుగుచు
ఆత్మ నిర్వహణ చేయుము
విశ్వ నిర్వహణ చేయుము
సర్వ క్షేత్ర నిర్వహణ చేయుము.**

**69. గుణాతీతుడు ఈ రీతిన
తన యాత్మ యందున
విశ్వాత్మను చూచును
సర్వమును యందును.**

**70. విశ్వాత్మయె పరమాత్మ
పరమాత్మయె పరబ్రహ్మ
ఈ విధముగ ఓ దేవీ!
గుణాతీతుడు తన యందున
పరబ్రహ్మమును చెందును.**

71. ఈ స్థితియె కైవల్యము
కైవల్యమే ఐక్యము
చైతన్య మొకటె యుండు
అహము లేదు వేరు లేదు

బంధము కూడ లేదు
ఇదియె సిద్ధి ఇదియె ముక్తి
ఈ  కైవల్య మోక్షమున
ఐక్యానంద ముండు.

72. ఇట్టి ఐక్యానందమైన యపుడు
బ్రహ్మానందము అనుభూతి యగుచు
ప్రాపంచిక ప్రాకృతిక ప్రాకాశముల గూర్చి గూడ
పూర్ణ వైరాగ్య మగుచు నుండు.

73. శబ్ద స్పర్శ రూప రస గంధములు దాటి
యోచనలు భావములు చేతలన్ని గూడ
రసహీనమై చైతన్యమె మిగిలి యుండు
కేవల చైతన్యమె మిగిలి యుండు.

**74. సమయము ప్రేమ సత్యములన్ని గూడ**
**కేవలము నామమాత్రము అగుచు నుండి**
**బాధ్యతా చైతన్యమె మిగిలియుండు**
**సర్వవిశ్వము తనలోన కరగిపోయి**
**కైవల్యానందము అగుచునుండు.**

*వ. కైవల్యానందానుభూతి నందిన ఆనంద స్వరూపిణి పరమాత్మ కిట్లనియె.*

**75. అద్భుతమీ జ్ఞానబోధ**
**అద్భుతమీ విజ్ఞానబోధ**
**ప్రణామమ్ము పరమాత్మ!**
**ప్రణామమ్ము పరమరూప!**
**సమర్పింతు నన్ను నీకు**
**స్వీకరించు నీవు యిపుడు.**

*వ. పరమరూపు డిట్లనియె.*

76. స్వీకారము స్వీకారము
నీ సమర్పణ అద్భుతము
సమర్పణ స్వీకారము
ఐక్యమునకు మార్గములు

77. నీ సమర్పణ ఆనందము
నా స్వీకారము ఆనందము
నేను నీవు నీవు నేను
ఎవరమో తెలియుము.

78. దేహ మనో బుద్ధి ఆత్మల
కలయికయే నీవోయి
అదియ పరమ ప్రకృతి
అదియె జీవి అదియె సత్తు.

79. ప్రపంచ ప్రకృతి ప్రకాశ ప్రభువుల
కలయికయే నేనోయి
ఇదియె పరమ పురుషుడు
ఇదియె పరము ఇదియె చిత్తు.

80. నీవు నేను కలయగా
ప్రకృతి పురుషుండు కలియు
అది ఇది ఒకటి యగును
సత్తు కలియు చిత్తు నందు.

81. సత్తు చిత్తు కలియగానె
ఆనందము వెలుగుచుండు
ఆనందమె వెలిగినపుడు
సచ్చిదానందమ్ము కలిగి
ఐక్యానందము మిగులు.

వ. ప్రకృతి పురుష స్వరూపులు ఐక్యానందానుభూతిలో అద్వైతస్థితి నందిరి.
ఐక్యానందము సంపన్నము.
శ్రీ ఆత్మనిర్వహణ గీత సర్వము సంపన్నము.

## శ్రీ ఆత్మనిర్వహణగీతా మహిమ.

**1. సత్య ఆత్మనిర్వహణ జ్ఞానమంది**
**తన పతికి కృష్ణునకు ప్రణామమ్ము చేసి**
**తన లోన సర్వమ్ము అనుభూతి చెంది**
**పతితోడ కలిసి వెలుగుచుండి.**

**2. రుక్మిణీ గృహమునకు వెళ్ళి చేరి**
**వందనములు చేసి మర్యాద చేసి**
**చాల అభివాదములు కూడ చెప్పి**
**ద్రౌపదీ అర్జునులను గూడ పిలువనంపె.**

3. తన నాథుడు తనకు చెప్పిన యోగమ్ము నపుడు
వారి కందరికి వివరించి చెప్పి
ఆత్మనిర్వహణ రహస్యమ్ములన్ని
విశదీకరించి తెలిపె.

4. భౌతికక్షేత్రమ్ము సమయమ్ముగూర్చి
మానసక్షేత్రమ్ము ప్రేమగూర్చి
బౌద్ధికక్షేత్రమ్ము సత్యమ్ముగూర్చి
ఆత్మికక్షేత్రమ్ము బాధ్యతనుగూర్చి

5. ముందువెనుకలు కుడిఎడమలు మీదుక్రిందులు
ఆశనిరాశలు ఇష్టానిష్టములు పొంగుక్రుంగులు
సకారనకారములు ఎక్కువతక్కువలు స్వీకరణనిరాకరణలు
మూడు మూడు కొలతలనుగూడగూర్చి

6. చైతన్యమే బాధ్యతయన్న రహస్యమ్ము గూర్చి
చైతన్యము సత్యము ప్రేమ సమయముల కూర్పు గూర్చి
చైతన్యమె స్ఫూర్తి ఎరుక చురుకు జాగృతి యగు రీతి గూర్చి
ఒకటికొకటికి మూటిమూటికి గల ముడుల గూర్చి

7. ప్రభువు–ఆత్మ ప్రకాశము–బుద్ధి ప్రకృతి–మనసు గూర్చి
మరియు ప్రపంచము–దేహము గూర్చి వాటి పరస్పరత గూర్చి
పరమా ధ్యాస్మమము–ఆధ్యాత్మముల అద్వైతమ్ము గూర్చి
వార లందరికి సద్భావముతో చెప్పి ఆనందమందె

8. రుక్మిణి కృష్ణుని భక్తితో చూసి
పాదముల నంటి నమస్కరించె
భక్తి తోడ తన అశ్రువుల తోడ
పతిపాదముల ఆర్ద్రమ్ము చేసె.

9. ద్రౌపది చాల మైత్రి తోడ
తన అన్నను చూచి చాల మెచ్చి
అభివాదములు చెప్పె
ధన్యవాదములు చెప్పె.

10. అర్జునుండు చాల సంతసించి
శ్రీనిర్వహణ గీత మరియు గూడ
శ్రీ ఆత్మనిర్వహణ గీత కలసి
పరమ యోగమని ఆనందమందె.

11. రుక్మిణీ దేవి సత్య చేయిబట్టి
ప్రేమ తోడ తన దరికి తీసి
ద్రౌపది అర్జునుల గూడ చూసి
మధురముగ సత్య కిట్టులనియె.

12. చాలా బాగు చాల చాల బాగు
సత్యా! నీకు యగును మేలు మేలు
నీ వల్లనె సరిగ సరిగ స్వామి
పరమ పరమ రహస్యంబు తెలిపె.

13. ఆత్మ నిర్వహణ యోగమ్ము తెలిసి
జగమంత జ్ఞానమ్ము నంది
చైతన్యము ననుభవించి
ఆత్మానందము నందగలరు
ధన్య ధన్య ధన్య నీవు సత్యా!

*వ. రుక్మిణీదేవి సద్వచనములకు సాత్రాజితి సుజనవిధేయ పద్మనయన సత్య సంతసించి తన నాథుని వైపు చూచి రుక్మిణీ, ద్రౌపదీ, అర్జునులు తనతోడ నుండ లలిత గానముతో ఇట్లని స్తుతియించె.*

**14. ఆనందరూపమ అద్భుతరూపమ అతీతరూపమ అఖండరూపమ పద్మధరం**
**భౌతికక్షేత్రమ మానసక్షేత్రమ బౌద్ధికక్షేత్రమ ఆత్మికక్షేత్రమ క్షేత్రధరం**
**సత్యానందమ లలితానందమ సదానందమ చిదానందమ నందకరం**
**భజ ఆత్మరూపమ, విశ్వరూపమ, ఐక్యరూపమ, పరమరూపమ పరాత్పరం.**

**15. తామస గుణమ, రాజస గుణమ, సాత్వికగుణమ, గుణాతీతమ సుగుణధరం**
**క్రియారూపమ, భావరూపమ, యోచనరూపమ, స్ఫూర్తిరూపమ దివ్యధరం**
**సత్యానందమ, శాంతానందమ, జగదానందమ, వేదానందమ వేదధరం**
**భజ ఆత్మరూపమ, విశ్వరూపమ, ఐక్యరూపమ, పరమరూపమ పరాత్పరం.**

**16. పరమ హంసమ, గుణాతీతమ, క్షేత్రజ్ఞరూపమ, కైవల్యరూపమ హంసవరం**
**బ్రహ్మరూపమ, విష్ణురూపమ, శివస్వరూపమ, పరబ్రహ్మమ బ్రహ్మపరం**
**సత్యానందమ, నిత్యానందమ, సుజనానందమ, పరానందమ ముక్తికరం**
**భజ ఆత్మరూపమ, విశ్వరూపమ, ఐక్యరూపమ, పరమరూపమ పరాత్పరం.**

17. మత్స్యరూపమ, కూర్మరూపమ, వరహరూపమ, నృసింహరూపమ రూపధరం
వామనరూపమ, రామరూపమ, కృష్ణరూపమ, బుద్ధరూపమ సిద్ధివరం
గీతానందమ, బోధానందమ, జ్ఞానానందమ, సర్వానందమ సర్వధరం
శ్రీ నారాయణరూపమ, ఐక్యానంద రూపమ, పరమరూపమ పరాత్పరం.

18. ఆ విధముగ స్తుతియించి సత్య యపుడు
రుక్మిణి ద్రౌపది అర్జునుడు కూడ
తన్ను అభినందించుచుండ
తన్మయత్వమున ప్రభువులో లీనమాయె.

ఇది గీతామహిమ.

## శ్రీ ఆత్మ నిర్వహణ గీతా మహాత్మ్యము

వ. *ధర ధరణీధరున కిట్లనియె.*

1. భగవంత! పరమేశ్వరుండ!
మరి ఆత్మనిర్వహణ మెట్లు
ఆత్మనిర్వహణ నీవు చేతువెట్లు
విశ్వ నిర్వహణ గూడ నెట్లు.

2. ఆత్మ విశ్వముల కూర్పు యెట్లు
ప్రకృతి పురుషుల చేర్పు యెట్లు
సంశయముల తీర్పు యెట్లు
ఆత్మసిద్ధి యొక్క నేర్పు యెట్లు?

వ. *శ్రీవిష్ణువు వసుంధర కిట్లనియె.*

3. ధరణి ఈ విశ్వము క్షేత్రమయము
నాల్గు క్షేత్రములు కలవు చూడు
అధ్యాత్మ మది నాల్గు తీర్లు
పరమాధ్యాత్మ మది నాల్గు తీర్లు.

4. భౌతికము మానస బౌద్ధికమ్ము
అధ్యాత్మికము కూడి నాల్గు తీర్లు
నా చైతన్యము నాల్గు తీర్లు చేసి
ఈ క్షేత్రముల నడిపింతు నేను.

5. ప్రపంచము ప్రకృతి ప్రకాశమ్ము
మరియు ప్రభువు గూడ
పరమాధ్యాత్మము నాల్గుతీర్లు
నా చైతన్యము యొక్క నాల్గుతీర్ల
ఆ క్షేత్రములు కూడ నడిపింతు నేను.

**6. ఓ ధరణి! రహస్యము వినుము నీవు**
**పృథివిగా నీవే భౌతికమ్ము**
**సుధాకరుడు మానసమ్ము**
**ప్రభాకరుడు బౌద్ధికమ్ము**
**బ్రహ్మాండమే వైశ్వికాత్మికమ్ము**
**సర్వ బ్రహ్మాండములు నాల్గు కళల**
**రచియించినాను నేను దేవి!**
**భౌతికమున సమయమ్ము తోడ**
**మానసికమున ప్రేమ తోడ**
**బౌద్ధికమున ప్రకాశమ్ము తోడ**
**ఆత్మికమున చైతన్యమ్ముతోడ**

**7. ప్రేరణా స్పందనలు కల్గించుచుండి**
**సంబోధనలన్ని స్వీకరించి**
**కార్యభావయోచన లన్నింటికిని గూడ**
**కారణము మూలము యగుచు నుండి**
**ఈ విశ్వము నిర్వహింతు నేను.**

8. దేహము తోడ సాధనమ్ము వలన కర్మయోగమగుచు
మనసు తోడ సంకల్పము వలన భక్తియోగమగుచు
బుద్ధి తోడ జ్ఞానమ్ము వలన జ్ఞానయోగమగుచు
ఆత్మ తోడ అహంకార రహితమ్ము వలన ధ్యానయోగమగుచు

9. జనులు నన్ను సంబోధించుచుండ
వారికి శక్తి భక్తి యుక్తి ముక్తులను
ప్రసాదించుచుండి మరియు స్పందించుచుండి
కార్యభావ యోచన బాధ్యతలన్ని గూడ
సాఫల్యము చేయించుచుందు

10. ప్రపంచ దేహములు కార్యసమయ శక్తివలన
ప్రకృతి మనస్సులు భావప్రేమ శక్తివలన
ప్రకాశము బుద్ధులు యోచనా శక్తివలన
ప్రభువు ఆత్మలు బాధ్యతా చైతన్య శక్తివలన

11. సహయోగమ్ము మరియు సమన్వయమ్ము
సమాధానమ్ము మరియు సంయోగమ్ము
యగుచునుండి సమృద్ధి శాంతులగుచునుండి
నీయందు జను లానందమందుచుంద్రు.

12. దేహము ప్రపంచము ఒకటి యగుచు
మనస్సు ప్రకృతి ఒకటి యగుచు
బుద్ధి ప్రకాశము ఒకటి యగుచు
ఆత్మ పరమాత్మ ఒకటి యగుచు.

**13. ఆత్మ విశ్వముల కూర్పు యగును**
**ఆత్మ పరమాత్మల కూర్పు యగును**
**సమయము ప్రేమ సత్యము బాధ్యతల వల్ల**
**ఆత్మనిర్వహణ విశ్వనిర్వహణ గూడ యగును.**

**14.** **సర్వప్రపంచము సరిగ నిర్వహితమ్ము ఇట్లు**
**సర్వవ్యాప్త బ్రహ్మము నిర్వహించునిట్లు**
**సర్వోచ్ఛ నిర్వహణ మర్మమ్ము నిదియ**
**సర్వోచ్ఛ నిర్వహణాది ధర్మమ్ము నిదియ.**

**15.** **సమయమున సహయోగమ్ము యగుచు**
**ప్రేమయందు సమన్వయమ్ము యగును**
**సత్యమందు సమాధాన మగుచు**
**బాధ్యత యందు సంయోగ మగుచు**
**ప్రకృతి పురుషుల చేర్పు యట్లు.**

**16.** **ధరణి! నేను పురుషుండ పరమాత్మ నేను**
**నీవే ప్రకృతి మరియు పరమశక్తి**
**నా చైతన్యమున క్షమతో కలసియుండ**
**సర్వజీవులు క్షేమముగ నుండగలరు.**

17. సమయమున పంటలు పండించుచు
ప్రేమతోడ ప్రజలను భరించుచు
సత్యముతో ప్రజలను వెలుగచేసి
బాధ్యతతో అందరిని కాపాడుచు
పరమమాతవై నీవు వెలుగుచుండు.

వ. *ధరణి ధరణీధరున కిట్లనియె.*

**18.** **సంతోషము పరాత్పరా! నీవు నేను నేను నీవు**
**కలసి మెలసి జగముల పాలింతము పోషింతము.**
**నీ తేజము అనంతము నీ శక్తి అనంతము**
**నీ ప్రేమ అనంతము నతులు నతులు నతులు నీకు.**

**ఇట్లు శ్రీ ఆత్మనిర్వహణగీతా మహాత్మ్యము.**
**సర్వము సంపూర్ణము**
**ఓమ్ తత్సత్.**

# పంచవింశతి ఆత్మ నిర్వహణ మండల విధాన యోగములు

# పంచవింశతి ఆత్మ నిర్వహణ మండల విధాన యోగములు

## 1. సమగ్ర సర్వక్షేత్ర ఆత్మ నిర్వహణ యోగము

| ఈ క్షణమే | భూతముకై | భవ్యముకై | భవిష్యత్తుకై | చైతన్యముతో |
|---|---|---|---|---|
| భౌతికమున సమయ స్ఫూర్తితో | నేర్చుకొని గుర్తుపెట్టి | చక్కగాను పనిచేసి | సిద్ధపడి ఏర్పాటుచేసి | సఫలత్వమ్ము తోడ |
| మానసమున ప్రేమ స్ఫూర్తితో | క్షమియించి మరచిపోయి | సమర్పించి స్వీకరించి | సంకల్పించి ఆశ్వాసమిచ్చి | సమన్వయమ్ము తోడ |
| బౌద్ధికమున సత్య స్ఫూర్తితో | సమీక్షించి పరీక్షించి | విచారించి సృజన చేసి | ముందు చూసి పథకమ్ము వేసి | సమాధానమ్ము తోడ |
| ఆత్మికమున చైతన్య స్ఫూర్తితో | బాధ్యతతో | | | సంతోషమ్ము తోడ |
| ప్రతిక్షణము | ఆత్మనిర్వహణ చేయుము | | | ఐక్యానంద మందుము |
| సర్వసమయ సర్వక్షేత్ర ఐక్యానంద మందుము | | | | |

## 2. సమగ్ర సర్వసమయ త్రికాల దర్శన ఆత్మ నిర్వహణ యోగము

| ఈ క్షణమే | భౌతికమున సమయ స్ఫూర్తితో | మానసమున ప్రేమ స్ఫూర్తితో | బౌద్ధికమున సత్య స్ఫూర్తితో | ఆత్మికమున చైతన్య స్ఫూర్తితో | ప్రతిక్షణము |
|---|---|---|---|---|---|
| భూతముకై | నేర్చుకొని గుర్తు పెట్టి | క్షమియించి మరచిపోయి | సమీక్షించి పరీక్షించి | | ఆత్మ |
| భవ్యముకై | చక్కగాను పనిచేసి | సమర్పించి స్వీకరించి | విచారించి సృజన చేసి | బాధ్యతతో | నిర్వహణ |
| భవిష్యత్తుకై | సిద్ధపడి ఏర్పాటు చేసి | సంకల్పించి ఆశ్వాస మిచ్చి | ముందు చూసి పథకమ్ము వేసి | | |
| చైతన్యముతో | సఫలత్వమ్ము తోడ | సమన్వయమ్ము తోడ | సమాధానమ్ము తోడ | సంతోషమ్ము తోడ | చేయుము |
| సర్వక్షేత్ర సర్వసమయ త్రికాల ఐక్యానంద మందుము | | | | | |

| 3. త్రికాల భౌతిక క్షేత్ర ఆత్మ నిర్వహణ యోగము | 4. త్రికాల మానస క్షేత్ర ఆత్మ నిర్వహణ యోగము |
| --- | --- |
| ఈ క్షణమే బాధ్యతతో<br>భౌతికమున సమయ స్ఫూర్తితో<br>నేర్చుకొని గుర్తుపెట్టి భూతముకై<br>చక్కగాను పనిచేసి భవ్యముకై<br>సిద్ధపడి ఏర్పాటుచేసి భవిష్యత్తుకై<br>సఫలత్వముతోడ చైతన్యముతో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>భౌతికక్షేత్ర ఐక్యానంద మందుము. | ఈ క్షణమే బాధ్యతతో<br>మానసమున సమయస్ఫూర్తితో<br>క్షమియించి మరచిపోయి భూతముకై<br>సమర్పించి స్వీకరించి భవ్యముకై<br>సంకల్పించి ఆశ్వాసమిచ్చి భవిష్యత్తుకై<br>సమన్వయమ్ము తోడ చైతన్యముతో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>మానసక్షేత్ర ఐక్యానంద మందుము. |
| **5. త్రికాల బౌద్ధిక క్షేత్ర ఆత్మ నిర్వహణ యోగము** | **6. త్రికాల ఆత్మిక స్థితి ఆత్మ నిర్వహణ యోగము** |
| ఈ క్షణమే బాధ్యతతో<br>బౌద్ధికమున సత్యస్ఫూర్తితో<br>సమీక్షించి పరీక్షించి భూతముకై<br>విచారించి సృజన చేసి భవ్యముకై<br>ముందుచూసి పథకమ్ము వేసి భవిష్యత్తుకై<br>సమాధానమ్ముతోడ చైతన్యముతో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>బౌద్ధికక్షేత్ర ఐక్యానంద మందుము. | ఈ క్షణమే బాధ్యతతో<br>ఆత్మికమున చైతన్యముతో<br>భూతముకై భవ్యముకై భవిష్యత్తుకై<br>బాధ్యతతో<br>సంతోషముతో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>ఆత్మిక స్థితి ఐక్యానంద మందుము |

| 7. భూతకాల సర్వక్షేత్ర ఆత్మనిర్వహణ యోగము | 8. భవ్యకాల సర్వక్షేత్ర ఆత్మనిర్వహణ యోగము |
|---|---|
| ఈ క్షణమే బాధ్యతతో<br>భూతముకై<br>భౌతికమున సమయ స్ఫూర్తితో<br>నేర్చుకొని గుర్తుపెట్టి<br>మానసమున ప్రేమస్ఫూర్తితో<br>క్షమియించి మరచిపోయి<br>బౌద్ధికమున సత్యస్ఫూర్తితో<br>సమీక్షించి పరీక్షించి<br>ఆత్మికమున చైతన్యస్ఫూర్తితో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>భూతకాల ఐక్యానంద మందుము | ఈ క్షణమే బాధ్యతతో<br>భవ్యముకై<br>భౌతికమున సమయ స్ఫూర్తితో<br>చక్కగాను పనిచేసి<br>మానసమున ప్రేమస్ఫూర్తితో<br>సమర్పించి స్వీకరించి<br>బౌద్ధికమున సత్యస్ఫూర్తితో<br>విచారించి సృజన చేసి<br>ఆత్మికమున చైతన్య స్ఫూర్తితో<br>ప్రతిక్షణము ఆత్మనిర్వహణ చేయుము<br>భవ్యకాల ఐక్యానంద మందుము |
| **9. భవిష్యత్కాల సర్వక్షేత్ర ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>భవిష్యత్తుకై<br>భౌతికమున సమయస్ఫూర్తితో<br>సిద్ధపడి, ఏర్పాటు చేసి<br>మానసమున ప్రేమస్ఫూర్తితో<br>సంకల్పించి విశ్వాసమిచ్చి<br>బౌద్ధికమున సత్యస్ఫూర్తితో<br>ముందుచూసి పథకమ్ము వేసి<br>ఆత్మికమున చైతన్యస్ఫూర్తితో<br>ప్రతిక్షణము<br>భవిష్యత్కాల ఐక్యానంద మందుము. | **10. భౌతిక ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>భౌతికమున సమయస్ఫూర్తితో<br>నేర్చుకొని గుర్తుపెట్టి<br>చక్కగాను పనిచేసి<br>సిద్ధపడి, ఏర్పాటు చేసి<br>సఫలత్వమ్ముతోడ<br>ప్రతిక్షణము<br>భౌతిక ఐక్యానంద మందుము. |

**11. మానస ఆత్మనిర్వహణ యోగము**

ఈ క్షణమున బాధ్యతతో
మానసమున ప్రేమ స్ఫూర్తితో
క్షమియించి మరచిపోయి
సమర్పించి స్వీకరించి
సంకల్పించి ఆశ్వాసమిచ్చి
సమన్వయమ్ము తోడ
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
మానస ఐక్యానంద మందుము

**12. బౌద్ధిక ఆత్మనిర్వహణ యోగము**

ఈ క్షణమున బాధ్యతతో
బౌద్ధికమున సత్యస్ఫూర్తితో
సమీక్షించి పరీక్షించి
విచారించి సృజన చేసి
ముందుచూసి పథకమ్ము వేసి
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
బౌద్ధిక ఐక్యానంద మందుము.

**13. ఆత్మిక ఆత్మనిర్వహణ యోగము**

ఈ క్షణమున బాధ్యతతో
ఆత్మికమున చైతన్యస్ఫూర్తితో
సంతోషమ్ము తోడ
ఆత్మనిర్వహణ చేయుము
ఆత్మిక ఐక్యానంద మందుము

**14. భూతకాల ఆత్మనిర్వహణ యోగము**

ఈ క్షణమున బాధ్యతతో
నేర్చుకుని గుర్తుపెట్టి
క్షమియించి మరచిపోయి
సమీక్షించి పరీక్షించి
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
భూతకాల ఐక్యానంద మందుము.

### 15. భవ్యకాల ఆత్మనిర్వహణ యోగము

ఈ క్షణమున బాధ్యతతో
చక్కగాను పనిచేసి
సమర్పించి స్వీకరించి
విచారించి సృజనచేసి
ముందుచూసి పథకమ్ము వేసి
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
భవ్యకాల ఐక్యానంద మందుము.

### 16. భవిష్యత్కాల ఆత్మనిర్వహణ యోగము

ఈ క్షణమున బాధ్యతతో
సిద్ధపడి ఏర్పాటుచేసి
సంకల్పించి ఆశ్వాసమిచ్చి
ముందుచూసి పథకమ్ము వేసి
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
భవిష్యత్కాల ఐక్యానంద మందుము.

### 17. సర్వకాల ఫల ఆత్మనిర్వహణ యోగము

ఈ క్షణమున బాధ్యతతో
భౌతికమున సమయస్ఫూర్తితో
సఫలత్వమ్ము తోడ
మానసమున ప్రేమస్ఫూర్తితో
సమన్వయమ్ము తోడ
బౌద్ధికమున సత్యస్ఫూర్తితో
సమాధానమ్ము తోడ
ఆత్మికమున చైతన్యముతో
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
సర్వఫల ఐక్యానంద మందుము.

### 18. క్షేత్ర ఆత్మనిర్వహణ యోగము

ఈ క్షణమే బాధ్యతతో
భౌతికమున
మానసమున
బౌద్ధికమున
ఆత్మికమున
ప్రతిక్షణము
ఆత్మనిర్వహణ చేయుము
క్షేత్ర ఐక్యానంద మందుము.

| | |
|---|---|
| **19. త్రికాల ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>భూతముకై<br>భవ్యముకై<br>భవిష్యత్తుకై<br>చైతన్యముతో<br>ఆత్మనిర్వహణ చేయుము<br>త్రికాల ఐక్యానంద మందుము. | **20. ఫల ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>సఫలత్వమ్ము తోడ<br>సమన్వయమ్ము తోడ<br>సమాధానమ్ము తోడ<br>సంతోషమ్ము తోడ<br>చైతన్యముతో<br>ఆత్మనిర్వహణ చేయుము<br>ఫల ఐక్యానంద మందుము. |
| **21. చైతన్య ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>చైతన్య స్ఫూర్తితో<br>ప్రతిక్షణము<br>ఆత్మనిర్వహణ చేయుము<br>చైతన్య ఐక్యానంద మందుము. | **22. ప్రతిక్షణ సంతోష ఆత్మనిర్వహణ యోగము**<br>ఈ క్షణమే బాధ్యతతో<br>సంతోషమ్ము తోడ<br>ప్రతిక్షణము<br>ఆత్మనిర్వహణ చేయుము<br>సంతోష ఐక్యానంద మందుము. |

| 23. బాధ్యతా ఆత్మనిర్వహణ యోగము | 24. ప్రతిక్షణ ఆత్మనిర్వహణ యోగము |
|---|---|
| ఈ క్షణమే ప్రతిక్షణము<br>బాధ్యతతో<br>ఆత్మనిర్వహణ చేయుము<br>బాధ్యతా ఐక్యానంద మందుము. | ప్రతిక్షణము<br>ఆత్మనిర్వహణ చేయుము |

**25. ఆత్మనిర్వహణ యోగము**

ఆత్మనిర్వహణ చేయుము

# విశ్వాత్మ

బరోడా

విజయదశమి

**28-09-2009**

బరోడా - ముంబయి - లక్నో - విమానస్థితి

## క్షేత్రములు

దేహ క్షేత్రము

విశ్వ క్షేత్రము

## క్షేత్రజ్ఞులు


ఆత్మ

పరమాత్మ

ఆత్మ దేహ క్షేత్రజ్ఞుడు


పరమాత్మ విశ్వ క్షేత్రజ్ఞుడు

# ఆధ్యాత్మము




దేహ క్షేత్రము

# పరమాధ్యాత్మము





విశ్వక్షేత్రము

# పరమాధ్యాత్మము - అధ్యాత్మము

| | పరమాధ్యాత్మము | | ఆధ్యాత్మము | |
|---|---|---|---|---|
| ప్రభుత్వ స్థితి | ప్రభువు | = | ఆత్మ | వైశ్వికాత్మిక స్థితి |
| ప్రాకాశిక క్షేత్రము | ప్రకాశము | = | బుద్ధి | బౌద్ధిక క్షేత్రము |
| ప్రాకృతిక క్షేత్రము | ప్రకృతి | = | మనస్సు | మానస క్షేత్రము |
| ప్రాపంచిక క్షేత్రము | ప్రపంచము | = | దేహము | భౌతిక క్షేత్రము |

బ్రహ్మము = జీవము

# పరమాత్మ - ఆత్మ



ప్రభుత్వ స్థితి
ప్రభువు
చైతన్యము
ఆత్మ
వైశ్వికాత్మిక స్థితి
ప్రాకాశిక క్షేత్రము
ప్రకాశము
యోచనలు
బుద్ధి
బౌద్ధిక క్షేత్రము
ప్రాకృతిక క్షేత్రము
ప్రకృతి
భావములు
మనస్సు
మానస క్షేత్రము
ప్రాపంచిక క్షేత్రము
ప్రపంచము
కార్యములు
దేహము
భౌతిక క్షేత్రము




బ్రహ్మము
జీవము

# ఇదియె నదియ


ఆత్మయె ప్రభువు

బుద్ధియె ప్రభువు

మనస్సే ప్రకృతి

దేహమె ప్రపంచము

# బింబప్రతిబింబములు



# బింబప్రతిబింబములు

ప్రభువు ఆత్మ
పరస్పర బింబ ప్రతిబింబములు

ప్రకాశము బుద్ధి
పరస్పర బింబ ప్రతిబింబములు

ప్రకృతి మనస్సు
పరస్పర బింబ ప్రతిబింబములు

ప్రపంచము దేహము
పరస్పర బింబ ప్రతిబింబములు

# అదియె నిదియ

ప్రభువే ఆత్మ
ప్రకాశమే బుద్ధి
ప్రకృతియే మనస్సు
ప్రపంచమే దేహము

ప్రభుత్వ స్థితి = ఆత్మిక స్థితి
ప్రాకాశిక క్షేత్రము = బౌద్ధిక క్షేత్రము
ప్రాకృతిక క్షేత్రము = మానసిక క్షేత్రము
ప్రాపంచిక క్షేత్రము = భౌతిక క్షేత్రము

ఆత్మ, బుద్ధి, మనస్సు, దేహము
కలసి
అధ్యాత్మ మగును


ప్రభువు, ప్రకాశము, ప్రకృతి, ప్రపంచము
కలిసి
పరమాధ్యాత్మము అగును

అధ్యాత్మము = పరమాధ్యాత్మము


ప్రభువు = పరమాత్మ

ప్రపంచము నుండి దేహముకు
ప్రకృతి నుండి మనస్సుకు
ప్రకాశము నుండి బుద్ధికి
ప్రభువు నుండి ఆత్మకు

ప్రతిక్షణము
సంబంధములు
యుండును



విశ్వాత్మ
బింబ-ప్రతిబింబ
సంబోధనలు
స్పందనలు
ప్రభువు
ప్రకాశము
ప్రకృతి
ప్రపంచము
సంబోధనలు
సంబోధనలు
సంబోధనలు
సంబోధనలు
స్పందనలు
స్పందనలు
స్పందనలు
స్పందనలు
దేహము
మనస్సు
బుద్ధి
ఆత్మ

## సర్వక్షేత్ర దర్శనము



## విశ్వాత్మ

### సర్వక్షేత్ర పరమాత్మిక-ఆత్మిక నిర్వహణ



ప్రపంచము దేహములో

ప్రకృతి మనస్సులో

ప్రకాశము బుద్ధిలో

ప్రభువు ఆత్మలో

సాయుజ్యమగును.

దేహము సమయములో


మనస్సు ప్రేమలో

బుద్ధి సత్యములో

ఆత్మ ప్రభువులో

వుండును

క్షేత్రములు-శక్తులు



దేహము సమయములో


మనస్సు ప్రేమలో

బుద్ధి సత్యములో

ఆత్మ చైతన్యములో

లీనమగును


క్షేత్రముల లీనము
శక్తి ప్రకాశము



సమయము ప్రేమలో


ఐక్యమగును

## విశ్వాత్మ




ప్రేమ సత్యములో

ఐక్యమగును


విశ్వాత్మ
ప్రేమ లీనము
సత్య ప్రకాశము
చైతన్యము
సత్యము

## సత్యము చైతన్యములో

## ఐక్యమగును


సత్య లీనము
చైతన్య ప్రకాశము
చైతన్యము

**ఆనందస్థితి**

ఐక్యము

చైతన్యము

కైవల్యము

వైరాగ్యము

మోక్షము


ముక్తి

సిద్ధి

ఆనందము

## ఐక్యము - ఆనందము




ఐక్యానందము


ఇదియె నదియ


ఈ

## ఐక్యానందమె

ఆ

## సచ్చిదానందము


పరమాధ్యాత్మికము
(చిత్తు)
ఆనందము
ఆధ్యాత్మికము
(సత్తు)


చిత్తు
ఆనందము
సత్తు

# సచ్చిదానందము

ఇదియె నదియ

ఈ

పరమజ్ఞానమే

ఆ

పరమాత్మ

## అనుబంధము

## పరానుబంధము

# శ్రీ పరమాత్మ నిర్వహణ గీత

మంత్రపురి
5-4-2010
పరానుభూతి దినము

# అనుబంధము

## పరానుబంధము

సమయానుబంధము

ప్రేమానుబంధము

సత్యానుబంధము

బాధ్యతానుబంధము

ఐక్యానుబంధము

పరానుబంధము

పరమాత్మానుబంధము

## అనుబంధము

## పరానుబంధము

| | | | |
|---|---|---|---|
| 7. | పరమాత్మ నిర్వహణ | - | పరమాత్మానుబంధము |
| 6. | మహిమ / మహాత్మ్యము | - | పరానుబంధము |
| 5. | ఐక్యానందము | - | ఐక్యానుబంధము |
| 4. | ఆత్మ చైతన్యము | - | బాధ్యతానుబంధము |
| 3. | బౌద్ధిక క్షేత్రము | - | సత్యానుబంధము |
| 2. | మానసిక క్షేత్రము | - | ప్రేమానుబంధము |
| 1. | భౌతిక క్షేత్రము | - | సమయానుబంధము |

## పరమ ప్రశ్న

**వ. స్వస్వామితో తన్మయత్వమున లీనమై ఐక్యానందముననుభూతినందిన సత్య సమాయాతీతానందమునంది చాల తడవు పరానందమంది తేరుకొని ప్రస్తుతమునకు జాగృతినంది పరానందస్వరూపున కిట్లనియె**

1. అనిర్వచనీయమ్మునైన
ఆత్మదర్శనమ్మునిపుడు
పరమాత్మ దర్శనమ్ము నిపుడు
పరాత్పర చేయించినావు
పరమధన్యను నేనైతి
పరమభాగ్యము నాదాయె

2. ఈ పరానందానుభూతినందు
యోచనయొకటి ఉదయించె
దానినిపుడు అడుగుదును
కరుణతోన నిర్వచించి
దయతోన వివరించుమ

**3. ఆత్మికాకాశమున విహరించుచుండు
పరమాత్మరూప పరమహంస
మరల భూమికి దిగివచ్చునెట్లు
లోకమున చరించునెట్లు**

**4. పూర్ణానంద స్వరూప !
పూర్ణ జ్ఞాన స్వరూప !
పూర్ణ ప్రేమ స్వరూప !
పరమాత్మ హంసరూప !
తెలుపుమోయి నాకిపుడు**

**ఇది పరమ ప్రశ్న**

# II

## పరాబోధ

వ. పరానందస్వరూపుడు సమయ ప్రేమ జ్ఞాన ఆనంద
సంయోగమైన చిరునవ్వుతో పూర్ణాద్వైత
స్వరూపిణియైన పరాదేవితోనిట్లనెను.

**1.** **అద్భుతము పరాదేవి!**
**పరానుభూతినందినావు**
**పరమరహస్యము తెలిసినావు**
**పరమాత్మవిధము నడిగినావు**

2. ఆరోహణ అవరోహణ
స్వాభావికము ఈ జగమునందు
అధిరోహణ అవతరణ
మహాత్ముల స్వభావమదియ

3. ఆత్మ అధిరోహణ చేయుచుండి
పరమాత్మ యగుచునుండు
పరమాత్మ అవతరించుచుండి
ప్రతియాత్మను స్పర్శించుచుండు

4. పైకి యెగురుట
దిగి వచ్చుట
పరమహంసల
పరతత్త్వము

5. ఇంక ఇపుడు తెలియుము
పరమాత్మ విధములు
ఈ లోకమునందు
పరాత్పరుని రీతులు

6. చైతన్యాకాశమ్మునందు
విహరించుచుండెడి
పరానందహంస తాను
ఈ లోకము కొరకు
దిగి వచ్చురీతులు
చరించుచుండురీతులు

7. పరమాత్మ రూప పరమహంస
ఆత్మికాకాశమున విహరించుచుండి
ఐక్యానుభూతినంది
ప్రతియుగమునందు
యోగ్యసమయమ్ములందు
బాధ్యతాస్వరూపమై అవతరించి
బౌద్ధికాకాశమునకు దిగుచునుండి
సత్య సూర్యునివలె వెలుగుచుండి
జ్ఞాన ప్రకాశమును ప్రసరించుచుండి
ప్రేమ సమయమను రెక్కలతో
మానస సరమునందు వ్రాలి
సంతోషసలిలమ్ములందు
సద్భావతరంగముల తోడ
మనోహరముగ ఈదుకొనుచు
భౌతికమను గట్టు చేరి
సేవాభూమినందు తాను

సర్వలోక శాంతి కొరకు
సర్వలోకానందమ్ము కొరకు
సర్వలోక విద్య కొరకు
సర్వలోక సమన్వయమ్ము కొరకు
సర్వలోక సుఖము కొరకు
యోగ దానము చేయుచుండి
స్వయం ప్రేరణలను
యోచనలను భావములను
కార్యములన్ని గూడ
అదర్శముగ నిర్వహించి
సమయ ప్రేమ సత్యముల
బాధ్యతలను శ్రేష్ఠతతో పాలించుచు
ఆత్మిక బౌద్ధిక క్షేత్రములను
మానస భౌతిక క్షేత్రములను
స్ఫూర్తితోడ ఎరుక తోడ
చురుకుతోడ జాగృతి తోడ గూడ
చైతన్యముగావించుచు
బాధ్యతా సంబోధనలను
యోచనా సంబోధనలను
భావనా సంబోధనలను
కార్య సంబోధనలను
లోకమునుండి స్వీకరించి
బాధ్యతా ప్రేరణలను
యోచనా ప్రేరణలను
భావనా ప్రేరణలను
కార్య ప్రేరణలను

లోకమున ప్రసరించుచు
ధర్మమును నిలుపుచుండి
అధర్మమును లేకుండ చేసి
శిష్టతను కాపాడుచుండి
దుష్టతను నిగ్రహించి
స్వానందమును పంచుచుండి
సర్వానందమును ప్రభవిల్ల చేయుచు
పరమానందహంసయై
పరానంద హంసయై
ఆత్మానంద హంసయై
పరమాత్మానంద హంసయై
సేవా సద్భావము ప్రసరించుచు
కృపాళువుయై సంచరించు.

ఇది పరాబోధ.
శ్రీ పరమాత్మ నిర్వహణగీత సర్వము సంపన్నము.

ఓమ్ తత్సత్

మంత్రపురి 5/6-04-2010

## సమగ్ర సర్వక్షేత్ర ఆత్మ నిర్వహణ యోగము

| | | | | |
|---|---|---|---|---|
| ఈ క్షణమే | భూతముకై | భవ్యముకై | భవిష్యత్తుకై | చైతన్యముతో |
| భౌతికమున సమయ స్ఫూర్తితో | నేర్చుకొని గుర్తుపెట్టి | చక్కగాను పనిచేసి | సిద్ధపడి ఏర్పాటుచేసి | సఫలత్వమ్ము తోడ |
| మానసమున ప్రేమ స్ఫూర్తితో | క్షమియించి మరచిపోయి | సమర్పించి స్వీకరించి | సంకల్పించి ఆశ్వాసమిచ్చి | సమన్వయమ్ము తోడ |
| బౌద్ధికమున సత్య స్ఫూర్తితో | సమీక్షించి పరీక్షించి | విచారించి సృజన చేసి | ముందు చూసి పథకమ్ము వేసి | సమాధానమ్ము తోడ |
| ఆత్మికమున చైతన్య స్ఫూర్తితో | బాధ్యతతో | | | సంతోషమ్ము తోడ |
| ప్రతిక్షణము | ఆత్మనిర్వహణ చేయుము | | | ఐక్యానంద మందుము |
| సర్వసమయ సర్వక్షేత్ర ఐక్యానంద మందుము | | | | |

# శ్రీ పరమాత్మ నిర్వహణ పథము

సర్వలోక శాంతి, ఆనందము, సమానత్వము, సుఖము కొరకు

పరమాత్మ రూప పరమహంస సర్వసమయ, సర్వక్షేత్ర, ఐక్యానందమందుండును


| ప్రతి క్షణము | పరమాత్మ నిర్వహణము చేయును | | | ఐక్యానందమందును |
|---|---|---|---|---|
| ఆత్మికమున చైతన్యస్ఫూర్తితో | బాధ్యతతో | | | సంతోషము కల్గించి |
| బౌద్ధికమున సత్య స్ఫూర్తితో | సమీక్షియై పరీక్షియై | సాక్షియై వీక్షియై | దృష్టయై దర్శియై | సమాధానము కల్గించి |
| మానసమున ప్రేమ స్ఫూర్తితో | క్షమియై శమియై | కృపాళువుయై స్వీకారియై | సంకల్పియై ఆశ్వాసియై | సమన్వయము కల్గించి |
| భౌతికమున సమయ స్ఫూర్తితో | గురువై జ్ఞప్తయై | కరయితయై ప్రేరకుడుయై | ప్రణాళియై సిద్ధిదాయియై | సఫలత్వము కల్గించి |
| యోగేశ్వర రూపమున | భూతముకై | భవ్యముకై | భవిష్యత్తుకై | అవతరించి అనుగ్రహించు |
| యుగయుగమున సరిసమయమున | ధర్మము నిలుపుచుండి, అధర్మము లేకుండ చేసి శిష్టతను కాపాడి, దుష్టతను నిగ్రహించి | | | |

క్షణ క్షణము సంబోధనలు స్వీకరించి ప్రేరణలను ప్రసరించి పాలించుచుండు

స్వానందము పంచును సర్వానందము ప్రభవిల్ల చేయును

# ధన్యవాదములు

తల్లిదండ్రులు శ్రీమతి గట్టు సీతమ్మ శ్రీ గట్టు రామన్న గార్లకు, గురువులు శ్రీ విద్యా ప్రకాశానందగిరిస్వామి మరియు శ్రీ అద్వయానందస్వామి గార్లకు మరియు జీవితభాగస్వామిని శ్రీమతి సుజనాదేవి గారికి, ప్రియకుమారుడు ప్రదీప్‌కు, ప్రియ కుమార్తెలు సువర్ణ శైలజ, సుప్రియశర్మలకు, అపూర్వ కుమార్తెలు శ్రీమతి పద్మ, లలిత, రాధిక గార్లకు, శ్రీమతి విజయలక్ష్మి శ్రీ గోపీనాథ్ గార్లకు, శ్రీ పారనంది విమలారాం గార్లకు, శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీ వి.యస్.ఆర్. మూర్తి గార్లకు, శ్రీ సీతారామ సేవాసదన్ అధ్యక్షులు శ్రీ సువర్ణ లక్ష్మణరావు గారికి మరియు కార్యవర్గసభ్యులందరకు, శ్రీ సత్యనారాయణ ప్రింటింగ్ ప్రెస్ అధినేత శ్రీ జక్కని ప్రభాకర్, చిప్ప శివ ప్రసాద్, శ్రీ ఎ. లక్ష్మిపతి మరియు కార్యయోగులందరకీ హృదయపూర్వక ధన్యవాదములు.



కొలతలు
క్షేత్రము
1 పొడవు 2
3 అడ్డము 4
5 నిలువు 6
ప్రస్తుతమే
భూతముకై
భవ్యముకై
భవిష్యత్తుకై
సమర్పణ భావముతో
తురీయము
భౌతిక క్షేత్రము
వెనుక
ముందు
ఎడమ
కుడి
కింద
మీదు
నేర్చుకొని గుర్తుపెట్టి
చక్కగాను పనిచేసి
సిద్ధపడి ఏర్పాటు చేసి
భౌతికముగ సమయస్ఫూర్తితో సఫలత్వమొందుదుము
సమయము
మానసిక క్షేత్రము
నిరాశ
ఆశ
అనిష్టము
ఇష్టము
కుంగు
పొంగు
క్షమియించి మరచిపోయి
సమర్పించి స్వీకరించి
సంకల్పించి ఆశ్వాసమిచ్చి
మానసముగ ప్రేమ స్ఫూర్తితో సమన్వయమొందుదుము
ప్రేమ
బౌద్ధిక క్షేత్రము
నకరాత్మక అంచనా
సకరాత్మక అంచనా
తక్కువ
ఎక్కువ
నిరాకరణ
స్వీకరణ
సమీక్షించి పరీక్షించి
విచారించి సృజనచేసి
ముందు చూసి పథకమ్ము వేసి
బౌద్ధికముగ సత్యస్ఫూర్తితో సమాధానమొందుదుము
సత్యము
ఆత్మిక క్షేత్రము
వైశ్విక క్షేత్రము
జాగృతి
చురుకు
ఎరుక
చైతన్యము
బాధ్యతతో
చైతన్యస్ఫూర్తితో
చైతన్యము
బాధ్యత

